# సులభశైలిలో దివ్యఖుర్ఆన్

## ఇరవై మూడవ కాండము

[ తెలుగు ]

## ترجمة معاني القرآن الكريم - الجزء 23

[اللغة التلغو ]


రబువ జాలియాత్

الجاليات بالربوة

అనువాదం : - ఇఖ్బాల్ అహ్మద్

ترجمة: - إقبال أحمد

పునర్విమర్శ : మౌలానా అబ్దుస్సలామ్ ఉమ్రీ

مراجعة: مولانا عبد السلام أمري



రబువ జాలియాత్ - రియాద్

المكتب التعاوني للدعوة وتوعية الجاليات بالربوة بمدينة الرياض

2009 –1430

islamhouse.com

23

قَالَ رَسُوْلُ اللهِ: خَيْرُكُمْ مَنْ تَعَلَّمَ الْقُرْآنَ وَعَلَّمَهُ (بخاری)

ఖాల రసూలుల్లాహ్ : ఖైరుకుమ్ మన తఅల్లమల్ ఖుర్ఆన వ అల్లమాహూ
దైవప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వ సల్లం సెలవిచ్చారు:
"ఖుర్ఆన్‌ను అభ్యసించి ఇతరులకు నేర్పినవాడే మీలో అందరికన్నా ఉత్తముడు." (బుఖారీ)

Reg. No. 2164

# సులభశైలిలో ఖుర్ఆన్ వ్యాఖ్యానం
# ఇరవై మూడవ భాగం - వమా లియ

ఇందులో ఖుర్ఆన్‌తోపాటు దాని అనువాదం, వ్యాఖ్యానం కూడా ఉన్నాయి. దీని శైలి సరళతరం. ఈ వ్యాఖ్యానం వివిధ ప్రఖ్యాత వ్యాఖ్యానాలను ముందుంచుకుని వ్రాయబడింది. ఇందులో ప్రత్యేకించి తఫ్సీర్ ఇబ్నె కసీర్, తఫ్సీర్ సనాయి, మౌలానా సనావుల్లా అమృత్‌సరీ తర్జుమానుల్ ఖుర్ఆన్ మౌలానా అబుల్ కలామ్ ఆజాద్, తైసీరుల్ ఖుర్ఆన్ హాఫిజ్ అతీఖుర్రహ్మాన్ కీలానీ, తఫ్సీర్ అహ్సనుల్ బయాన్ హాఫిజ్ సలాహుద్దీన్ యూసుఫ్ మరియు మౌలానా సఫీఉర్రహ్మాన్ ముబారక్‌పూరీ, తఫ్సీరుల్ ఖుర్ఆన్ కరీమ్ మౌలానా జూనాగడీ మక్కా ముకర్రమహ్ సాదీ అరబ్‌లు చేర్చబడి ఉన్నాయి.

సంకలనం : మౌలానా అబ్దుస్సలామ్ ఉమ్రి

అనువాదం: మౌలానా ముహమ్మద్ జాకిర్ ఉమ్రి
Ph : 9866752878

ప్రకాశకులు:

## ఇదార ఫిక్రె ఆఖిరత్

అధ్యక్షులు : ముహమ్మద్ హారూన్ అన్సారీగారు


Contact Address:

MOULANA ABDUL SALAM UMRI
Masjid-e-Farooqiyah, Hakeempet, Toli Chowki, Hyderabad - 500 008, A.P.
Phone : 94407 24403

23

قَالَ رَسُوْلُ اللهِ: خَيْرُكُمْ مَنْ تَعَلَّمَ الْقُرْآنَ وَعَلَّمَهُ (بخاری)

ఖాల రసూలుల్లాహ్ : ఖైరుకుమ్ మన తఅల్లమల్ ఖుర్ఆన వ అల్లమాహూ

దైవప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వ సల్లం సెలవిచ్చారు:

"ఖుర్ఆన్‌ను అభ్యసించి ఇతరులకు నేర్పినవాడే మీలో అందరికన్నా ఉత్తముడు." (బుఖారీ)

Reg. No. 2164

# సులభశైలిలో ఖుర్ఆన్ వ్యాఖ్యానం

# ఇరవై మూడవ భాగం - వమా లియ

ఇందులో ఖుర్ఆన్‌తోపాటు దాని అనువాదం, వ్యాఖ్యానం కూడా ఉన్నాయి. దీని శైలి సరళతరం. ఈ వ్యాఖ్యానం వివిధ ప్రఖ్యాత వ్యాఖ్యానాలను ముందుంచుకుని వ్రాయబడింది. ఇందులో ప్రత్యేకించి తఫ్సీర్ ఇబ్నె కసీర్, తఫ్సీర్ సనాయి, మౌలానా సనావుల్లా అమృత్‌సరీ తర్జుమానుల్ ఖుర్ఆన్ మౌలానా అబుల్ కలామ్ ఆజాద్, తైసీరుల్ ఖుర్ఆన్ హాఫిజ్ అతీఖుర్రహ్మాన్ కీలానీ, తఫ్సీర్ అహ్సనుల్ బయాన్ హాఫిజ్ సలాహుద్దీన్ యూసుఫ్ మరియు మౌలానా సఫీఉర్రహ్మాన్ ముబారక్‌పూరీ, తఫ్సీరుల్ ఖుర్ఆన్ కరీమ్ మౌలానా జూనాగడీ మక్కా ముకర్రమహ్ సాదీ అరబ్‌లు చేర్చబడి ఉన్నాయి.


సంకలనం : మౌలానా అబ్దుస్సలామ్ ఉమ్రి

అనువాదం: మౌలానా ముహమ్మద్ జాకిర్ ఉమ్రి
Ph : 9866752878



ప్రకాశకులు:

## ఇదార ఫిక్రె ఆఖిరత్

అధ్యక్షులు : ముహమ్మద్ హారూన్ అన్సారీగారు



Contact Address:

MOULANA ABDUL SALAM UMRI
Masjid-e-Farooqiyah, Hakeempet, Toli Chowki, Hyderabad - 500 008, A.P.
Phone : 94407 24403

## 22-33 వాక్యాల అనువాదం:

وَمَا لِيَ لَا أَعْبُدُ الَّذِي فَطَرَنِي وَإِلَيْهِ تُرْجَعُونَ ﴿٢٢﴾
ءَأَتَّخِذُ مِن دُونِهِ آلِهَةً إِن يُرِدْنِ الرَّحْمَٰنُ بِضُرٍّ لَّا
تُغْنِ عَنِّي شَفَاعَتُهُمْ شَيْئًا وَلَا يُنقِذُونِ ﴿٢٣﴾ إِنِّي إِذًا
لَّفِي ضَلَالٍ مُّبِينٍ ﴿٢٤﴾ إِنِّي آمَنتُ بِرَبِّكُمْ فَاسْمَعُونِ ﴿٢٥﴾
قِيلَ ادْخُلِ الْجَنَّةَ قَالَ يَا لَيْتَ قَوْمِي يَعْلَمُونَ ﴿٢٦﴾ بِمَا
غَفَرَ لِي رَبِّي وَجَعَلَنِي مِنَ الْمُكْرَمِينَ ﴿٢٧﴾ وَمَا أَنزَلْنَا
عَلَىٰ قَوْمِهِ مِن بَعْدِهِ مِن جُندٍ مِّنَ السَّمَاءِ وَمَا كُنَّا
مُنزِلِينَ ﴿٢٨﴾ إِن كَانَتْ إِلَّا صَيْحَةً وَاحِدَةً فَإِذَا هُمْ
خَامِدُونَ ﴿٢٩﴾ يَا حَسْرَةً عَلَى الْعِبَادِ مَا يَأْتِيهِم مِّن
رَّسُولٍ إِلَّا كَانُوا بِهِ يَسْتَهْزِئُونَ ﴿٣٠﴾ أَلَمْ يَرَوْا كَمْ أَهْلَكْنَا
قَبْلَهُم مِّنَ الْقُرُونِ أَنَّهُمْ إِلَيْهِمْ لَا يَرْجِعُونَ ﴿٣١﴾ وَإِن
كُلٌّ لَّمَّا جَمِيعٌ لَّدَيْنَا مُحْضَرُونَ ﴿٣٢﴾ وَآيَةٌ لَّهُمُ الْأَرْضُ
الْمَيْتَةُ أَحْيَيْنَاهَا وَأَخْرَجْنَا مِنْهَا حَبًّا فَمِنْهُ

22 నన్ను ఎవరు సృష్టించారో, మీరంతా ఎవరి వైపునకు మరలి పోనున్నారో, ఆయననే నేనెందుకు ఆరాధించ కూడదు? 23 ఆయనను వదలి నేను ఇతరులను ఆరాధ్యులుగా చేసుకోవాలా? వాస్తవానికి ఒకవేళ ఆ కరుణామయుడు నాకేదైనా నష్టం కలిగించదలిస్తే నాకు వారి సిఫారసు ఏ విధంగానూ ఉపయోగపడదు, వారు నన్ను విడిపించనూ లేరు. 24 ఒకవేళ నేను అలా చేస్తే, స్పష్టమైన మార్గభ్రష్టతకు గురవుతాను. 25 నేను మీ ప్రభువును విశ్వసించాను. కనుక మీరు కూడా నా మాటలను వినండి." 26 చివరకు వారు అతన్ని చంపి వేశారు. ఆ వ్యక్తితో, "స్వర్గంలో ప్రవేశించు" అని పలుక బడింది. 27 అతను ఇలా అన్నాడు: "నా ప్రభువు ఏ విషయం పట్ల నన్ను క్షమించి, గౌరవ నీయులలోకి చేర్చాడో, నా జాతి వారికి తెలిస్తే ఎంత బాగుండేది!" 28 అతని తరువాత అతని జాతి మీదకు మేము ఆకాశం నుండి ఏ సైన్యాన్నీ దించలేదు. సైన్యాన్ని పంపే అవసరం కూడా మాకు లేదు. 29 కేవలం ఒక ప్రేలుడు మాత్రమే సంభవించింది. అంతే వారంతా ఒకేసారి ఆరిపోయారు. 30 దాసుల స్థితి చాలా శోచనీయంగా ఉంది. వారి వద్దకు ఏ దైవప్రవక్త వచ్చినా, వారు అతన్ని ఎగతాళి చేశారు. 31 మేము వారికి పూర్వం ఎన్నో జాతులను నాశనం చేసిన విషయాన్ని వారు చూడలేదా? తరువాత అవి మళ్ళీ ఎన్నడూ వారి వద్దకు తిరిగి రాని విషయాన్ని కూడా వారు గమనించలేదా? 32 వారందరూ ఒక రోజు మా ముందు హాజరు కావలసి ఉన్నది.

---

## వాక్యాల సంబంధం:

ఆ ఊరి వారు ప్రవక్తలను తిరస్కరించారు. ఇంకా వారి పట్ల అసభ్యంగా ప్రవర్తించారు. అప్పుడు అల్లాహ్ (త) పిడుగువంటి శబ్దాల ద్వారా వారిని నాశనం చేశాడు అని వెనుకటి వాక్యాల్లో పేర్కొనటం జరిగింది.

ఈ వాక్యాల్లో ఏకత్వం గురించి, పరలోకం గురించి ప్రస్తావించడం జరిగింది. అంటే అల్లాహ్‌యే భూమ్యాకాశాలను సృష్టించాడు. అల్లాహ్‌యే ప్రజల కొరకు ఉపాధి సౌకర్యాన్ని కల్పించాడు. అల్లాహ్‌యే నీటిని సృష్టించాడు. అల్లాహ్‌యే సూర్యచంద్రాదులను ఏర్పాటు చేశాడు. అల్లాహ్‌యే రాత్రీపగలును నియమించాడు. అంటే ఇదంతా అల్లాహ్ చేతుల్లోనే ఉంది. అందువల్ల ఆయన్నే ఆరాధించాలి. ఇంకా సహాయం కొరకు ఆయన్నే అర్థించాలి. విగ్రహాలకుగానీ, పుణ్యాత్ములకుగానీ, దైవభక్తులకుగానీ ఈ విశ్వంలో ఎటువంటి అధికారాలు లేవు. దైవత్వానికి సంబంధించినటువంటి శక్తి కూడా వారి వద్ద లేదు. అందువల్ల అల్లాహ్‌ను వదలి ఇతరులెవ్వరినీ ఆరాధించరాదు. మొరపెట్టుకోరాదు, ప్రార్థించరాదు, విన్నవించుకోరాదు. అదే విధంగా పరలోకం గురించి అంటే ఒక మృతిచెందిన బంజరు భూమి వర్షం పడిన వెంటనే సజీవంగా తయారవుతుంది. అందులో పచ్చనిచెట్లు,

మొక్కలు పెరిగి అంతా పచ్చగా కలకలలాడుతుంది. అదే విధంగా తీర్పు దినం నాడు శంఖం ఊదగానే మృతులందరూ సజీవులై లేచినిలబడి తమ విచారణ నిమిత్తం అల్లాహ్ (త) తీర్పు మైదానంలో హాజరౌతారు.

## 22 -33 వాక్యాల వ్యాఖ్యానం:

22. తన ఏకదైవారాధన పద్ధతిని విశదపర్చాడు. తన జాతి శ్రేయస్సు కోరి వారికి సరైన మార్గం చూపాడు. కాని అతని జాతి వారు ఆయన్ను తిరస్కరించారు. పైగా నీవూ ఈ మార్గాన్ని అవలంభించావా? అని ఎత్తిపొడిచేవారు. వ్యాఖ్యాన కర్తల ప్రకారం ఈ వ్యక్తి పేరు 'హబీబ్ నజ్జార్'. (అహ్సనుల్ బయాన్)

23. ఇదంతా ఆ విగ్రహాల ఆసక్తత. ఆ జాతి వారు ఈ విగ్రహాలను పూజించేవారు. ఈ విధంగా వారు అల్లాహ్‌కు సాటి కల్పించేవారు. ఈ మార్గభ్రష్టత నుండి వారిని రక్షించడానికే వారివైపు ప్రవక్తలను పంపడం జరిగింది. అంటే అల్లాహ్ (త) ఒకవేళ నన్ను నష్టం కలుగజేయాలనుకుంటే వీరెవరూ నన్ను దాన్నుండి కాపాడలేరు. (అహ్సనుల్ బయాన్)

27. వ్యాఖ్యానకర్తల ప్రకారం అతడు ఈ మాట అనగానే అందరూ కలసి అతనిపై ఒకేసారి దాడి చేశారు. ఇంకా అతన్ని చంపివేశారు. కొందరు వ్యాఖ్యానకర్తల ప్రకారం అతన్ని కందకంలో సజీవంగా పాతిపెట్టారు. మరి కొందరు అతన్ని అల్లాహ్ (త) పైకి ఎత్తుకున్నాడని, అతన్ని స్వర్గంలోనికి పంపివేశాడని అతడు స్వర్గంలోనికి వెళ్ళి అక్కడి వరప్రసాదాలను చూసి నా జాతి ప్రజలు ఏకదైవారాధనను స్వీకరించి, విశ్వసించి ఉంటే ఎంతబాగుండు అని విచారించాడు. ఇబ్నె అబ్బాస్(ర) ఉల్లేఖన ప్రకారం: ఆ వ్యక్తి తన జాతి పట్ల ఎంతో ప్రేమగా, నమ్మకంగా, శ్రేయోభిలాషిగా వ్యవహరించాడు, వారికి ప్రవక్తలను విశ్వసించమని నచ్చజెప్పాడు. అంతేకాక మరణించిన తరువాత కూడా వారు ముస్లిములైతే ఎంత బాగుండు అని కోరుకున్నాడు. (తైసీరుర్రహ్మాన్)

30. మక్కా అవిశ్వాసులు, ఇంకా ఇతర అవిశ్వాసుల స్థితిపై ఆశ్చర్యాన్ని వ్యక్తం చేయబడింది. ఎందుకంటే వారి కంటే ముందు గతించిన అవిశ్వాస జాతులను వారి అవిశ్వాసానికి సాటి కల్పించటానికి బదులుగా అల్లాహ్ (త) వారిని సర్వనాశనం చేసి వేశాడు. వారిలో ఒక్కరు కూడా మిగలలేదు. ఈ వాస్తవాలు వారు గుణపాఠం నేర్చుకోవటానికి చాలవా? ఇంకా మక్కా అవిశ్వాసులు దీన్నుండి గుణపాఠం నేర్చుకోరా? (తైసీరుర్రహ్మాన్)

32. అంటే మేము బంజరు భూమిని సారవంతమైన భూమిగా మార్చి అందులో కేవలం పప్పు ధాన్యాలే పండించం. వాటితోపాటు కూరగాయలు, పళ్ళుఫలహారాలు, ఇంకా అనేక రకాల పంటలను పండించి మానవులకు లాభం చేకూరుస్తాము. ఇక్కడ కేవలం రెండు రకాల ఫలాల గురించే పేర్కొనడం జరిగింది. ఎందుకంటే వీటిలో అనేక లాభాలు ఉన్నాయి. అంతేకాక ఇవి అరబ్బులకు ఎంతో ప్రీతికరమైనవి. ఇవి అరబ్ ప్రాంతంలోనే పండుతాయి. ఆ తరువాత ఆహార ధాన్యాలను పేర్కొనడం జరిగింది. ఇవి మానవులందరికీ ఆహారంగా ఉపయోగపడుతున్నాయి. ఒక విధంగా చెప్పాలంటే మానవుడు పళ్ళు, ఫలహారాలు ఎన్ని తిన్నా, రొట్టె, అన్నం తినే వరకు మానవునికి తృప్తి కలుగదు. శక్తి లభించదు. (అహ్సనుల్ బయాన్)

## 33 -58 వాక్యాల అనువాదం:

33 మృతభూమి వారికి ఒక సూచన. దానికి మేము ప్రాణం పోశాము. దానినుండి మీరు భుజించే ధాన్యం ఉత్పత్తి చేశాము. 34 మేము దానిలో ఖర్జూరం, ద్రాక్ష తోటలను పెంచాము. ఊటలు దానిలోనుండి చిమ్మేలా చేశాము, 35 వారు దాని ఫలాలను తినాలని. ఇదంతా

يَأْكُلُوْنَ ۝ وَجَعَلْنَا فِيْهَا جَنّٰتٍ مِّنْ نَّخِيْلٍ وَّ اَعْنَابٍ
وَّ فَجَّرْنَا فِيْهَا مِنَ الْعُيُوْنِ ۝ لِيَاْكُلُوْا مِنْ ثَمَرِهٖ
وَمَا عَمِلَتْهُ اَيْدِيْهِمْ ؕ اَفَلَا يَشْكُرُوْنَ ۝ سُبْحٰنَ الَّذِيْ
خَلَقَ الْاَزْوَاجَ كُلَّهَا مِمَّا تُنْۢبِتُ الْاَرْضُ وَمِنْ اَنْفُسِهِمْ

వారి చేతులు సృష్టించింది కాదు కదా! అలాంటప్పుడు వారెందుకు కృతజ్ఞతలు చూపరు? 36 అన్ని రకాల జంటలను సృష్టించిన ఆయన పరిశుద్ధుడు. అవి భూమిలో నుండి పుట్టే వృక్షరాసులలోనివైనా సరే లేదా స్వయంగా వారి జాతిలో నుండి అయినాసరే లేదా వారు ఎరుగని వస్తువులలో నుండి అయినాసరే. 37 రాత్రి వారి కొరకు మరొక సూచన. మేము దానిపై నుండి పగలును తొలగించినప్పుడు చీకటి వారిని ఆవరిస్తుంది. 38 మరి సూర్యుడు - అతడు తన నిర్దిష్టస్థానంలో పరిభ్రమిస్తు న్నాడు. ఇది మహా శక్తివంతుడూ, సర్వజ్ఞానీ అయిన దైవం నిర్దేశించిన నియమావళి. 39 ఇక చంద్రుడు, అతడి కొరకు మేము దశలను నిర్దేశించాము. వాటిని దాటు కుంటూ వెళ్ళి, చివరకు అతడు మళ్ళీ ఎండిన ఖర్జూరపు కొమ్మ మాదిరిగా మారిపోతాడు. 40 చంద్రుణ్ణి పట్టు కోవటం సూర్యుడి తరం కాదు. అదే విధంగా రాత్రి, పగలును దాటి పోజాలదు. అవన్నీ వివిధ కక్ష్యలతో తేలియాడుతూ ఉన్నాయి. 41 వారికొరకు ఇది కూడా ఒక సూచనే. మేము వారి సంతతిని నిండు నావలోకి ఎక్కించాము, 42 తరువాత అటువంటి నావలనే వారి కొరకు ఎన్నో సృష్టించాము. వాటిలో వారు ప్రయాణం చేస్తున్నారు. 43 మేము తలచుకుంటే వారిని ముంచి వేయగలము. అప్పుడు వారి మొరలు ఆలకించే వాడెవ్వడూ ఉండడు. ఏ విధంగానూ వారు రక్షింపబడ లేరు. 44 కేవలం మా అనుగ్రహమే వారిని గట్టెక్కించి జీవితాన్ని ఒక ప్రత్యేక గడువు వరకు అనుభవించే అవకాశాన్ని కలిగిస్తుంది. 45 మీకు ముందు రాబోతున్న పరిణామం నుండి, మీకు పూర్వం జరిగిన పరిణామం నుండి మిమ్మల్ని మీరు కాపాడుకోండి. 46 ఫలితంగా మీపై దయచూపటం జరుగుతుంది అని వారితో అన్నప్పుడు . వారి ముందుకు వారి ప్రభువు సూచనలోని ఏ సూచన వచ్చినా దానిపట్ల వారు ఏమాత్రం శ్రద్ధ చూపరు. 47 ఇంకా, అల్లాహ్, మీకు ప్రసాదించిన ఉపాధినుండి కొంత అల్లాహ్ మార్గంలో కూడా ఖర్చు పెట్టండి అని వారితో చెప్పినప్పుడు, తిరస్కరించేవారు విశ్వసించేవారితో, ''అల్లాహ్ తలచుకుంటే తానే స్వయంగా ఆహారమివ్వగల వారికి మేము ఆహార మివ్వాలా? మీరు పూర్తిగా మార్గం తప్పి ఉన్నారు'' అని

وَمِمَّا لَا يَعْلَمُونَ ﴿٣٦﴾ وَآيَةٌ لَّهُمُ اللَّيْلُ نَسْلَخُ مِنْهُ النَّهَارَ
فَإِذَا هُم مُّظْلِمُونَ ﴿٣٧﴾ وَالشَّمْسُ تَجْرِي لِمُسْتَقَرٍّ لَّهَا ۚ
ذَٰلِكَ تَقْدِيرُ الْعَزِيزِ الْعَلِيمِ ﴿٣٨﴾ وَالْقَمَرَ قَدَّرْنَاهُ مَنَازِلَ
حَتَّىٰ عَادَ كَالْعُرْجُونِ الْقَدِيمِ ﴿٣٩﴾ لَا الشَّمْسُ يَنبَغِي لَهَا
أَن تُدْرِكَ الْقَمَرَ وَلَا اللَّيْلُ سَابِقُ النَّهَارِ ۚ وَكُلٌّ
فِي فَلَكٍ يَسْبَحُونَ ﴿٤٠﴾ وَآيَةٌ لَّهُمْ أَنَّا حَمَلْنَا ذُرِّيَّتَهُمْ
فِي الْفُلْكِ الْمَشْحُونِ ﴿٤١﴾ وَخَلَقْنَا لَهُم مِّن مِّثْلِهِ مَا
يَرْكَبُونَ ﴿٤٢﴾ وَإِن نَّشَأْ نُغْرِقْهُمْ فَلَا صَرِيخَ لَهُمْ وَلَا
هُمْ يُنقَذُونَ ﴿٤٣﴾ إِلَّا رَحْمَةً مِّنَّا وَمَتَاعًا إِلَىٰ حِينٍ ﴿٤٤﴾

وَإِذَا قِيلَ لَهُمُ اتَّقُوا مَا بَيْنَ أَيْدِيكُمْ وَمَا خَلْفَكُمْ
لَعَلَّكُمْ تُرْحَمُونَ ﴿٤٥﴾ وَمَا تَأْتِيهِم مِّنْ آيَةٍ مِّنْ آيَاتِ
رَبِّهِمْ إِلَّا كَانُوا عَنْهَا مُعْرِضِينَ ﴿٤٦﴾ وَإِذَا قِيلَ لَهُمْ
أَنفِقُوا مِمَّا رَزَقَكُمُ اللَّهُ قَالَ الَّذِينَ كَفَرُوا لِلَّذِينَ آمَنُوا
أَنُطْعِمُ مَن لَّوْ يَشَاءُ اللَّهُ أَطْعَمَهُ إِنْ أَنتُمْ إِلَّا فِي
ضَلَالٍ مُّبِينٍ ﴿٤٧﴾ وَيَقُولُونَ مَتَىٰ هَٰذَا الْوَعْدُ إِن
كُنتُمْ صَادِقِينَ ﴿٤٨﴾ مَا يَنظُرُونَ إِلَّا صَيْحَةً وَاحِدَةً
تَأْخُذُهُمْ وَهُمْ يَخِصِّمُونَ ﴿٤٩﴾ فَلَا يَسْتَطِيعُونَ تَوْصِيَةً
وَلَا إِلَىٰ أَهْلِهِمْ يَرْجِعُونَ ﴿٥٠﴾ وَنُفِخَ فِي الصُّورِ فَإِذَا
هُم مِّنَ الْأَجْدَاثِ إِلَىٰ رَبِّهِمْ يَنسِلُونَ ﴿٥١﴾ قَالُوا
يَا وَيْلَنَا مَن بَعَثَنَا مِن مَّرْقَدِنَا ۜ هَٰذَا مَا وَعَدَ
الرَّحْمَٰنُ وَصَدَقَ الْمُرْسَلُونَ ﴿٥٢﴾ إِن كَانَتْ إِلَّا
صَيْحَةً وَاحِدَةً فَإِذَا هُمْ جَمِيعٌ لَّدَيْنَا مُحْضَرُونَ ﴿٥٣﴾

فَالْيَوْمَ لَا تُظْلَمُ نَفْسٌ شَيْـًٔا وَّلَا تُجْزَوْنَ اِلَّا مَا
كُنْتُمْ تَعْمَلُوْنَ ۝ اِنَّ اَصْحٰبَ الْجَنَّةِ الْيَوْمَ فِيْ
شُغُلٍ فٰكِهُوْنَ ۝ هُمْ وَاَزْوَاجُهُمْ فِيْ ظِلٰلٍ عَلَى
الْاَرَآئِكِ مُتَّكِئُوْنَ ۝ لَهُمْ فِيْهَا فَاكِهَةٌ وَّلَهُمْ
مَّا يَدَّعُوْنَ ۝ سَلٰمٌ قَوْلًا مِّنْ رَّبٍّ رَّحِيْمٍ ۝ وَامْتَازُوا

అంటారు. 48 వారు "ప్రళయం గురించిన ఈ బెదిరింపు అసలు ఎప్పుడు నెరవేరుతుంది? నీవు సత్యవంతుడవయితే చెప్పు?" అని అడుగుతారు. 49 వాస్తవానికి వారు దేన్నిగురించి నిరీక్షిస్తున్నారో, అది కేవలం ఒక ప్రేలుడు మాత్రమే. అది వారిని అకస్మాత్తుగా పట్టుకుంటుంది; అప్పుడు వారు వివాదపడుతూ ఉంటారు. 50 ఆ సమయంలో వారు మరణ శాసనం సయితమూ రాయలేరు. తమ ఇళ్ళకు తిరిగి వెళ్ళనూ లేరు. 51 ఆ తరువాత ఒక శంఖం ఊదబడుతుంది. అప్పుడు వారు హఠాత్తుగా తమ ప్రభువు ముందు హాజ రయ్యేందుకు తమ సమాధుల నుండి బయటికి వస్తారు. 52 భయాందోళనలతో వారు 'అరే, మనల్ని మనపడకల నుండి లేపి ఎవరు నిలబెట్టారు?" అని అంటారు. "ఇది దయామయుడైన దేవుని వాగ్దానం. దైవప్రవక్తల మాట పూర్తిగా నిజమే" 53 అది భయంకర మైన ఒక ధ్వని మాత్రమే. దానితో అందరూ మా ముందు హాజరు పరచబడతారు. 54 ఈనాడు ఎవరికీ రవ్వంత అన్యాయం జరగదు. మీరుచేస్తూ ఉండిన కర్మల ఫలితమే మీకు ప్రతిఫలంగా ఇవ్వబడుతుంది. 55 ఈనాడు స్వర్గవాసులు సుఖాలు అనుభవించటంలో నిమగ్నులై ఉన్నారు. 56 వారూ, వారి సతీమణులూ చల్లని నీడలలో, మెత్తని పీఠాలపై విశ్రాంతి తీసుకుంటూ ఉంటారు. 57 వారు తినటానికి, త్రాగటానికి రుచికరమైన సకల పదార్థాలు అక్కడ ఉంటాయి. వారు కోరేదల్లా వారి కొరకు సిద్ధంగా ఉంటుంది. 58 కారుణ్య ప్రభువు తరపునుండి వారికి సలామ్ చెప్పబడుతుంది.

## 33-58. వాక్యాల వ్యాఖ్యానం:

33-35. పరలోకాన్ని గురించి పైన పేర్కొనడం జరిగింది. దానికిసరైన ఉదాహరణ, సాక్ష్యం ఏమిటంటే వర్షాలు పడకపోవటం వల్ల భూమి బంజరు భూమిగా మారిపోతుంది. అందులో ఒక్క మొక్క కూడా మొలవదు. చనిపోయిన భూమిని అల్లాహ్ (త) వర్షం ద్వారా బ్రతికిస్తాడు. అందులో పంటలు పండిస్తాడు. ప్రజలు వాటి నుండి లాభం పొందుతారు. అల్లాహ్ (త) రకరకాల పంటలు, ఫలాలు, పండిస్తాడు. అల్లాహ్ (త) తన శక్తియుక్తుల ద్వారా భూమిపై పడిన నీటిని కాలువల రూపంలో ప్రవహింపజేస్తాడు. మానవుడు వీటన్నిటి నుండి లాభాలు పొందుతున్నాడు. ఆహార ధాన్యాలు, పప్పుధాన్యాలు, ఫలాలు అనేక రకాలుగా లాభం పొందుతున్నాడు. వీటన్నిటినీ పొంది మానవుడు తన ప్రభువుకు కృతజ్ఞుడుగా మెలగాలి. ఈ అనుగ్రహాలన్ని అల్లాహ్ (త) మానవులందర్నీ తిరిగి లేపగలడని నిరూపిస్తున్నాయి. (తైసీరుర్రహ్మాన్)

36. ఈ వాక్యంలో పై విషయాన్ని సమర్థిస్తూ అల్లాహ్ (త) మానవులను మరల సజీవులుగా చేయగలడని గుచ్చిచెప్పబడింది. ఎందుకంటే అల్లాహ్ (త) సర్వశక్తిమంతుడు. ఇంకా అనేక వస్తువులను కూడా జతలుగా సృష్టించాడు. ఇటువంటి విషయాలు ఎన్నో ఇంకా ఈ మానవునికి తెలియదు. (తైసీరుర్రహ్మాన్)

37. రాత్రీ పగలలో కూడా అల్లాహ్ (త) శక్తిసామర్థ్యాలు కానవస్తాయి. రాత్రిచీకటినీ, పగలు వెలుగును తీసుకు వస్తుంది. నిరంతరం ఒక దాని వెనుక ఒకటి వస్తూనే ఉంటాయి.

"పగలు పోయి రాత్రి వస్తే సూర్యాస్తమయం అయితే ఉపవాసకులు ఉపవాసాలను విరమించాలి" అని ఒక హదీసులో ఉంది. (తఫ్సీర్ ఇబ్నెకసీర్)

38. సూర్యుడు అల్లాహ్ (త) నిర్దేశించిన కక్ష్యలో తిరుగుతూ ఉంటాడు. ఒక్క రవ్వ కూడా అటూఇటూ అవదు. అదే జరిగితే విశ్వవ్యవస్థ అంతా చిన్నాభిన్నం అయిపోయేది. రెండవ అర్థం ఏమిటంటే సూర్యుడు తన ఒకే స్థానంలో నిలకడగా ఉంటాడు. సూర్యుని స్థానం అల్లాహ్ సింహాసనం క్రింద ఉంది. ఒక హదీసులో ఇలా

ఉంది: "ప్రతి రోజూ సూర్యుడు సూర్యాస్తమయం తరువాత అల్లాహ్ సింహాసనం క్రిందకి పోయి సజ్దా చేస్తాడు. ఉదయించటానికి అనుమతి కోరుతూ ఉంటాడు." (సహీహ్‌బుఖారీ) (అహ్‌సనుల్ బయాన్)

40. ఈ వాక్యంలో అల్లాహ్ (త) తన శక్తిసామర్థ్యాలను విశదపరిచాడు. సూర్యుడు, చంద్రుడు తమ తమ బాధ్యతలు నిర్వర్తిస్తూ ఉంటారు. అంతే కాదు ఒకరి విషయంలో మరొకరు ఎంతమాత్రం కలుగజేసుకోరు. ఇది అసంభవం. రాత్రీపగలు తమతమ నిర్దిష్ట సమయాల్లో ఏర్పడుతాయి. సూర్యుడు చంద్రుడు, నక్షత్రాలు, గ్రహాలు తమ తమ నిర్దిష్ట కక్ష్యల్లో పరిభ్రమిస్తూ ఉంటాయి. అవి పరస్పరం కలుసుకోవడంగాని, ఢీ కొనడంగానీ ఎన్నడూ జరుగదు. ఇదంతా అల్లాహ్ మహిమే. (తైసీరుర్రహ్మాన్)

41. అల్లాహ్ (త) వీటిని మానవుల ఉపయోగం కోసం నియమించాడు. మానవులు సముద్రంపై ప్రయాణం చేస్తున్నారు. తమ సరుకులను ఒక పట్టణం నుండి మరో పట్టణానికి, ఒక దేశం నుండి మరో దేశానికి కొనిపోతున్నారు. మానవుల కొరకు సముద్రంలో ఎన్నో లాభాలు ఉన్నాయి. అన్నిటికంటే మొట్టమొదటి పడవను నూహ్(అ) తయారుచేశారు. దీని ద్వారా అల్లాహ్ (త) విశ్వాసులను రక్షించుకున్నాడు. మిగిలిన వారందరూ మరణించారు. ఈ పడవలోనే నూహ్ (అ) విశ్వాసులను, జంతువులల్లో నుండి పక్షుల్లోనుండి ఒక్కొక్క జంటను ఎక్కించుకున్నారు. (తఫ్‌సీర్ ఇబ్నెకసీర్)

42. ముజాహిద్, ఖతాద, ఇబ్నె అబ్బాస్ ఇంకా చాలా మంది వ్యాఖ్యానకర్తలు దీన్ని ఒంటెలుగా భావిస్తున్నారు. వీటి ద్వారా ప్రజలు ఎడారి ప్రాంతాలలో ప్రయాణం చేస్తారు. అదే విధంగా ఇబ్నె అబ్బాస్ (ర) మరో ఉల్లేఖనం ప్రకారం పడవలు, నౌకలు, నావలు అంటే అన్ని రకాల నీటి వాహనాలుగా పేర్కొన్నాడు. (తైసీరుర్రహ్మాన్)

45. అవిశ్వాసులు పాపకార్యాల్లో హద్దులు దాటడాన్ని గురించి ఆశ్చర్యం వ్యక్తం చేయబడింది. పాపకార్యాలకు దూరంగా ఉండమని, పశ్చాత్తాపం చెందమని అల్లాహ్ (త) దయతలచి మిమ్మల్ని క్షమిస్తాడని, దైవశిక్ష నుండి రక్షిస్తాడని హితబోధ చేస్తే వారు హితబోధను స్వీకరించటానికి బదులు ఇంకా అహంకారంగా ప్రవర్తించేవారు. (తఫ్‌సీర్ ఇబ్నెకసీర్)

46. అవిశ్వాసులు ఎప్పుడూ ఇలాగే ప్రవర్తించేవారని, వారి ప్రభువు వద్ద నుండి ప్రవక్తల సత్యనిదర్శనాలు వచ్చిన ప్రతిసారి వారు వాటిని తిరస్కరిస్తూ వచ్చేవారని, ధిక్కరించేవారని, మక్కా అవిశ్వాసుల పరిస్థితి కూడా ఇలాగే ఉందని, వీరు కూడా ప్రవక్త (స) దైవదౌత్యాన్ని, ఏకదైవారాధన సందేశ నిదర్శనాల్ని తిరస్కరిస్తున్నారని, ఇంకా వీరు అవిశ్వాసాన్ని, సాటి కల్పించటాన్నే ఎన్నుకున్నారని, ఎందుకంటే వారి హృదయాలు బండలుగా మారిపోయాయని, ఎటువంటి హితబోధ అయినా వారి హృదయాలలో ప్రవేశించదని విశదపర్చబడింది.

ఈ వాక్యంలో యూదులనుద్దేశించడం జరిగిందని హసన్ బస్రీ అభిప్రాయం. వీరికి అల్లాహ్ అమిత ధనాన్ని ప్రసాదించాడు. కాని పేదలకు అగత్యపరులకు దానం చేయమని వీరికి హితబోధ చేస్తే, అల్లాహ్ తలచుకుంటే వీరికి ఆహారం ప్రసాదించగలడు, మేమెందుకు దానం చేయాలి అని మొండిగా వాగేవారు.

అంటే ఖురైష్ ప్రజలు అని ముఖాతిల్ అభిప్రాయపడుతున్నారు. ఆస్‌బిన్ వాయిల్‌ని ఎవరైనా పేదవాడు అడిగితే పోయి నీవు విశ్వసించిన నీ ప్రభువును అడుగు అని ఎగతాళి చేసేవాడు. వీరు యూదులు లేదా ఖురైష్ ప్రజలుకావచ్చు. వీళ్ళు ముస్లిములను ఎగతాళి చేస్తూ ఇలా అనేవారు. (తైసీరుర్రహ్మాన్)

49. అంటే వారు ఒక కేకను గురించి ఎదురుచూస్తున్నారు. ఆ ఊదబడే శంఖం వారిని ఆందోళనకు గురిచేస్తుంది. ప్రజలు తమ తమ పనుల్లో నిమగ్నమయి ఉంటారు. అల్లాహ్ ఆదేశించగానే ఇస్రాఫీల్ శంఖం ఊదుతారు. చాలాసేపు వరకు ఊదుతారు. ప్రతి వ్యక్తి అది విని ఆందోళన చెందుతాడు. ఆకాశం వైపు చూస్తాడు. ఆ తరువాత అగ్ని ప్రజలను తీర్పు మైదానం వైపు తోలుకుపోతుంది. అది వారిని అన్ని వైపుల నుండి చుట్టుముట్టి ఉంటుంది. (తఫ్‌సీర్ ఇబ్నె కసీర్)

50. అప్పుడు ప్రజలకు వాగ్మూలం ఇచ్చే అవకాశం కూడా లభించదు. అబూహురైరహ్ (ర) ఉల్లేఖనం: ప్రవక్త (స) ఇలా ప్రవచించారు: "ప్రళయం అకస్మాత్తుగా సంభవిస్తుంది. ఇద్దరు వ్యక్తులు బట్టల వ్యాపారంలో నిమగ్నమయి ఉంటారు. వారు బట్టను కొనుగోలు చేయకముందే ప్రళయం సంభవిస్తుంది. ఒక వ్యక్తి నీళ్ళ టాంకీ శుభ్రపరుస్తూ ఉంటాడు. ఇంకా దాన్నుండి జంతువులకు నీళ్ళు త్రాపించి ఉండడు. ప్రళయం సంభవిస్తుంది. ఒక వ్యక్తి ఒంటె పాలను తనచేతిలో పట్టుకొని ఉంటాడు. దాన్ని త్రాగటానికి సిద్ధంగా ఉంటాడు. అంతలోనే ప్రళయం సంభవిస్తుంది. ఒక వ్యక్తి అన్నం ముద్ద తన నోట్లో పెట్టే ప్రయత్నంలో ఉంటాడు. అంతలోనే ప్రళయం సంభవిస్తుంది. (తైసీరుర్రహ్మాన్)

52. పరలోకాన్ని విశ్వసించనివారు మరణానంతర జీవితాన్ని చూసి ఎంతో చింతిస్తూ చేతులు నులుపుకుంటారు. ఇంకా "మమ్మల్ని మా పడకల నుండి ఎవరు మేల్కొలిపారు" అని వాపోతారు. అప్పుడు విశ్వాసులు ఇదంతా అల్లాహ్ వాగ్దానం ప్రకారం జరిగిందని దీన్ని గురించి ప్రపంచంలో అల్లాహ్ ప్రవక్తలందరూ సాక్ష్యం ఇచ్చేవారని, ధృవీకరించేవారని సమాధానం ఇస్తారు. ఇదంతా తీర్పుదినం నాడు సంభవిస్తుంది. అయితే సమాధిలో మాత్రం తప్పకుండా శిక్షించటం జరుగుతుంది. (తఫ్సీర్ ఇబ్నెకసీర్)

55. ఆ రోజు పుణ్యాత్ములు, స్వర్గవాసులు స్వర్గంలోని దైవానుగ్రహాలను, కానుకలను అనుభవిస్తూ వాటిలో నిమగ్నమయి ఉంటారు. వీరికి పాపాత్ముల గురించి కొద్దిగైనా జ్ఞాపకం ఉండదు. ఆ పాపాత్ములు వారి దగ్గరి బంధువులైనాసరే వీరు తమ భార్యలతోపాటు మహా వృక్షాల నీడల్లో విశ్రాంతి తీసుకుంటూ ఉంటారు. అక్కడ వారికి అన్ని రకాల పళ్ళు, ఫలహారాలు, అనుగ్రహాలు లభిస్తాయి. ఇంకా వారిపై అల్లాహ్ దీవెనలు అవతరిస్తూ ఉంటాయి. అంటే అల్లాహ్ (త) వారి గౌరవార్థం వారికి సలామ్ చేస్తాడు. (తైసీరుర్రహ్మాన్)

---

## 59-83 వాక్యాల అనువాదం:

59 ఓ అపరాధులారా! ఈనాడు మీరు వేరు అయిపొండి. 60 ఓ ఆదమ్ సంతానమా! నేను మీకు ఉపదేశించలేదా, సైతానుకు దాస్యం చెయ్యవద్దని, వాడు మీకు బహిరంగ శత్రువని, 61 నా దాస్యమే చెయ్యండి అని, ఇదే సరైన మార్గమని? 62 కాని, దీని తరువాత కూడా వాడు మీలోని ఒక పెద్ద వర్గాన్ని అపమార్గం పట్టించాడు. మీకు బుద్ధిజ్ఞానం లేకుండా పోయిందా? 63 భయపడండి అని మీకు హెచ్చరిస్తూ ఉన్న నరకం ఇదే. 64 ప్రపంచంలో మీరు పాల్పడిన అవిశ్వాసానికి ఫలితంగా ఇప్పుడు దీనికి ఇంధనం అయిపొండి. 65. ఈనాడు మేము వారి నోర్లపై సీలు వేస్తాము. వారు ప్రపంచంలో ఏమి సంపాదిస్తూ ఉండే వారో వారి చేతులు మాకు చెబుతాయి, వారి కాళ్ళు సాక్ష్యమిస్తాయి. 66 మేము తలచుకుంటే, వారి కళ్ళను మూసి వేయగలం. అప్పుడు వారిని దారివైపునకు పరిగెత్తి చూడమనండ. వారికి దారి ఎలా కనిపిస్తుందో? 67 మేము తలచుకుంటే వారిని వారి స్థానంలోనే కదలకుండా ఉంచగలం. ఇక వారు ముందుకూ నడవలేరు, వెనుకకూ తిరగలేరు. 68 మేము దీర్ఘాయుష్షునిచ్చే, వ్యక్తి స్వరూపాన్నే మార్చి

الْيَوْمَ اَيُّهَا الْمُجْرِمُوْنَ ﴿٥٩﴾ اَلَمْ اَعْهَدْ اِلَيْكُمْ
يٰبَنِيْٓ اٰدَمَ اَنْ لَّا تَعْبُدُوا الشَّيْطٰنَ ۚ اِنَّهٗ لَكُمْ عَدُوٌّ
مُّبِيْنٌ ﴿٦٠﴾ وَّاَنِ اعْبُدُوْنِيْ ۚ هٰذَا صِرَاطٌ مُّسْتَقِيْمٌ ﴿٦١﴾
وَلَقَدْ اَضَلَّ مِنْكُمْ جِبِلًّا كَثِيْرًا ۚ اَفَلَمْ تَكُوْنُوْا
تَعْقِلُوْنَ ﴿٦٢﴾ هٰذِهٖ جَهَنَّمُ الَّتِيْ كُنْتُمْ تُوْعَدُوْنَ ﴿٦٣﴾
اِصْلَوْهَا الْيَوْمَ بِمَا كُنْتُمْ تَكْفُرُوْنَ ﴿٦٤﴾ اَلْيَوْمَ نَخْتِمُ
عَلٰٓى اَفْوَاهِهِمْ وَتُكَلِّمُنَآ اَيْدِيْهِمْ وَتَشْهَدُ اَرْجُلُهُمْ
بِمَا كَانُوْا يَكْسِبُوْنَ ﴿٦٥﴾ وَلَوْ نَشَآءُ لَطَمَسْنَا عَلٰٓى
اَعْيُنِهِمْ فَاسْتَبَقُوا الصِّرَاطَ فَاَنّٰى يُبْصِرُوْنَ ﴿٦٦﴾ وَلَوْ
نَشَآءُ لَمَسَخْنٰهُمْ عَلٰى مَكَانَتِهِمْ فَمَا اسْتَطَاعُوْا
مُضِيًّا وَّلَا يَرْجِعُوْنَ ﴿٦٧﴾ وَمَنْ نُّعَمِّرْهُ نُنَكِّسْهُ فِي
الْخَلْقِ ۚ اَفَلَا يَعْقِلُوْنَ ﴿٦٨﴾ وَمَا عَلَّمْنٰهُ الشِّعْرَ وَمَا يَنْۢبَغِيْ

వేస్తాము. ఇవన్నీ చూసైనాసరే వారికి బుద్ధి రాదెందుకు? 69 మేము అతనికి కవిత్వం నేర్పలేదు, కవిత్వం అతనికి శోభించదు కూడా. ఇది ఒక హితబోధ మాత్రమే, స్పష్టంగా పఠించబడే గ్రంథం. 70 అతను బ్రతికి ఉన్న ప్రతి మనిషినీ హెచ్చరించేందుకూ; తిరస్కారులకు వ్యతిరేకంగా అభియోగం ప్రకటించేందుకు. 71 మా చేతులు రూపకల్పన చేసి దాని నుండి ప్రజలకై మేము పశువులను సృష్టించాము. ఇప్పుడు వారు వాటికి యజమాను లయ్యారు. 72 వారు ఈ విషయాన్ని గమనించరా? మేము వాటిని వారికి ఇలా స్వాధీన పరిచాము: వాటిలో కొన్నింటిపై వారు స్వారీ చేస్తారు, కొన్నింటి మాంసాన్ని తింటారు. 73 వాటిలో వారికి అనేక ప్రయోజనాలూ, పానీయాలూ ఉన్నాయి. అయినా వారు కృతజ్ఞత చూపరేందుకు? 74 ఇవన్నీ వాస్తవాలైనప్పటికీ వారు అల్లాహ్‌ను కాదని ఇతరులను ఆరాధ్యులుగా చేసుకున్నారు. తమకు సహాయం చేయటం జరుగుతుందని వారు ఆశలు కలిగివున్నారు. 75 కాని వారు వారికి ఏసహాయమూ చేయలేరు. అయినా ప్రజలు వారి కొరకు సైన్యంలాగా సర్వసన్నద్ధులై ఉన్నారు. 76 కానీ నీవు మాత్రం వారు కల్పిస్తున్న మాటలకు బాధపడకు. వారి రహస్య విషయాలు, బహిరంగ విషయాలు అన్నీ మాకు తెలుసు. 77 మేము మానవుడిని వీర్య బిందువుతో సృష్టించిన విషయం అతను గమనించటం లేదా? అయినప్పటికీ అతడు బహిరంగ ప్రత్యర్థిగా నిలబడ్డాడు. 78 ఇప్పుడు అతడు మాకు పోలికలు కల్పిస్తున్నాడు, తన పుట్టుకనే మరచిపోతున్నాడు. పైగా, శిథిలమైపోయిన ఈ ఎముకలకు తిరిగి ఎవరు జీవం పోస్తారు? అని వాదిస్తున్నాడు. 79 అతడికి ఇలా చెప్పు, "మొదట వాటిని సృష్టించిన వాడే మళ్లీ వాటికి జీవం పోస్తాడు." సృష్టికి సంబంధించిన ప్రతి విషయం ఆయనకు తెలుసు. 80 మీ కొరకు ఆయన పచ్చని వృక్షాల నుండి అగ్నిని సృష్టించాడు. మీరు దానితో కుంపట్లు రాజేసుకుంటారు. 81 ఆకాశాలనూ భూమినీ సృష్టించగలిగినవాడు వీరి లాంటి వారిని పుట్టించలేడా? ఎందుకు చేయలేడు, ఆయన మహా నైపుణ్యంగల సృష్టికర్త. 82 ఆయన ఏదైనా చేయదలిస్తే దాన్ని కేవలం 'అయిపో' అని మాత్రమే అంటాడు. అంతే, అది అయిపోతుంది. 83 ప్రతి విషయానికి సంబంధించిన సర్వాధికారాలు తన చేతిలో ఇముడ్చుకున్న ఆయన ఎంతో పరిశుద్ధుడు. ఆయన వద్దకే మీరంతా మరలిపోవలసి ఉంది.

لَهٗ ۭ اِنْ هُوَ اِلَّا ذِكْرٌ وَّقُرْاٰنٌ مُّبِيْنٌ ﴿٦٩﴾ لِّيُنْذِرَ
مَنْ كَانَ حَيًّا وَّيَحِقَّ الْقَوْلُ عَلَى الْكٰفِرِيْنَ ﴿٧٠﴾ اَوَلَمْ
يَرَوْا اَنَّا خَلَقْنَا لَهُمْ مِّمَّا عَمِلَتْ اَيْدِيْنَآ اَنْعَامًا
فَهُمْ لَهَا مٰلِكُوْنَ ﴿٧١﴾ وَذَلَّلْنٰهَا لَهُمْ فَمِنْهَا رَكُوْبُهُمْ
وَمِنْهَا يَاْكُلُوْنَ ﴿٧٢﴾ وَلَهُمْ فِيْهَا مَنَافِعُ وَمَشَارِبُ ۭ
اَفَلَا يَشْكُرُوْنَ ﴿٧٣﴾ وَاتَّخَذُوْا مِنْ دُوْنِ اللّٰهِ اٰلِهَةً
لَّعَلَّهُمْ يُنْصَرُوْنَ ﴿٧٤﴾ لَا يَسْتَطِيْعُوْنَ نَصْرَهُمْ ۙ وَهُمْ
لَهُمْ جُنْدٌ مُّحْضَرُوْنَ ﴿٧٥﴾ فَلَا يَحْزُنْكَ قَوْلُهُمْ ۘ اِنَّا
نَعْلَمُ مَا يُسِرُّوْنَ وَمَا يُعْلِنُوْنَ ﴿٧٦﴾ اَوَلَمْ يَرَ
الْاِنْسَانُ اَنَّا خَلَقْنٰهُ مِنْ نُّطْفَةٍ فَاِذَا هُوَ خَصِيْمٌ
مُّبِيْنٌ ﴿٧٧﴾ وَضَرَبَ لَنَا مَثَلًا وَّنَسِيَ خَلْقَهٗ ۭ قَالَ مَنْ يُّحْيِ
الْعِظَامَ وَهِيَ رَمِيْمٌ ﴿٧٨﴾ قُلْ يُحْيِيْهَا الَّذِيْٓ اَنْشَاَهَآ
اَوَّلَ مَرَّةٍ ۭ وَهُوَ بِكُلِّ خَلْقٍ عَلِيْمُۨ ﴿٧٩﴾ الَّذِيْ جَعَلَ لَكُمْ
مِّنَ الشَّجَرِ الْاَخْضَرِ نَارًا فَاِذَآ اَنْتُمْ مِّنْهُ تُوْقِدُوْنَ ﴿٨٠﴾
اَوَلَيْسَ الَّذِيْ خَلَقَ السَّمٰوٰتِ وَالْاَرْضَ بِقٰدِرٍ عَلٰٓي
اَنْ يَّخْلُقَ مِثْلَهُمْ ڲ بَلٰى ۤ وَهُوَ الْخَلّٰقُ الْعَلِيْمُ ﴿٨١﴾ اِنَّمَآ اَمْرُهٗٓ
اِذَآ اَرَادَ شَيْـــًٔا اَنْ يَّقُوْلَ لَهٗ كُنْ فَيَكُوْنُ ﴿٨٢﴾ فَسُبْحٰنَ
الَّذِيْ بِيَدِهٖ مَلَكُوْتُ كُلِّ شَيْءٍ وَّاِلَيْهِ تُرْجَعُوْنَ ﴿٨٣﴾

**వాక్యాల సంబంధం:** వెనుకటి వాక్యాల్లో పుణ్యాత్ముల మంచి పర్యవసానం గురించి పేర్కొనడం జరిగింది. వీరు స్వర్గంలో సుఖసంతోషాలతో ఉంటారు. వీరికి ఎలాంటి చింత కాని, విచారం గానీ ఉండదు. ఇప్పుడు ఈ వాక్యాల్లో అవిశ్వాసులు, విగ్రహారాధకులు నరకంలో ప్రవేశిస్తారని, వారికి వ్యధాభరితమైన కఠిన శిక్షకు గురిచేయడం జరుగుతుందని పేర్కొనడం జరిగింది.

## 59 - 83. వాక్యాల వ్యాఖ్యానం:

59. తీర్పుదినం నాడు అల్లాహ్ (త) పుణ్యాత్ములను స్వర్గంలో ప్రవేశింపజేయమని, పాపాత్ములను నరకంలో ప్రవేశింపజేయమని ఆదేశిస్తాడు. అప్పుడు అల్లాహ్ (త) అవిశ్వాసులను, విగ్రహారాధకులను ఉద్దేశించి, "అవిశ్వాసానికి, సాటి కల్పించటానికి, పాపకార్యాలకు పాల్పడి, మిమ్మల్ని మీరు అన్యాయం చేసుకున్న ప్రజలారా! మీరందరూ పుణ్యాత్ముల నుండి వేరుగా నిలబడండి" అని అంటాడు.

వ్యాఖ్యానకర్తల ప్రకారం విశ్వాసులను, పుణ్యాత్ములను స్వర్గంలో పంపివేయబడిన తరువాత అవిశ్వాసులందరినీ సమీకరించి నీచనికృష్ట అవమానానికి గురిచేసి నరకం వైపు వారిని తోలుకుపోయి అందులో పడవేయటం జరుగుతుంది. (తైసీరుర్రహ్మాన్)

60-61. తీర్పు దినం నాడు అల్లాహ్ (త) అవిశ్వాసులకు, నేను మీకు షైతాన్‌ను పూజించవద్దని, వాడు మీకు బద్ధ శత్రువని, మిమ్మల్ని సృష్టించిన వాడినే మీకు ఆహారం ప్రసాదించేవాడినే ఆరాధించమని, నన్నే ప్రార్థించమని, ఇదే సరైన మార్గమని మీకు హెచ్చరించలేదా? కాని విచారకరమైన విషయం ఏమిటంటే మీరు సన్మార్గాన్ని వదలి వక్రమార్గాన్ని అవలంబించారు. షైతానులను అనసరించారు అని గుర్తు చేస్తాడు.
(తఫ్సీర్ ఇబ్నెకసీర్)

69. మక్కా అవిశ్వాసులు ప్రవక్త (స)ను తిరస్కరిస్తూ, ధిక్కరిస్తూ అనేక రకాల ప్రగల్భాలు పలికేవారు. వీరు ప్రవక్త (స)ను కవి అని ఈ ఖుర్ఆన్ కవిత్వాల రూపంలో ఉన్నదని అభాండాలు వేసేవారు. అయితే అల్లాహ్ (త) ప్రవక్త (స) కవి కాదని, ఇంకా ఈ ఖుర్ఆన్‌లో ఉన్నవి కవిత్వాలు కావని ఖండిస్తూ ఇది ఒక హితబోధ అని, గొప్ప బోధనలని విశదపరిచాడు. కవితలు ఎలాంటివైనా వాటి మూలం అసత్యమేనని కవులు తమ నోటి ద్వారా పలుకుతారేగాని వారి చరిత్ర హీనంగా ఉంటుందని స్పష్టం చేయబడింది. అంతేకాక మేము మా ప్రవక్త (స)పై కవితలు అవతరింపజేయలేదని ఇంకా అతడు కవి కూడా కాడని ధృవీకరించబడింది. అందువల్లే ప్రవక్త (స) ఇతరుల కవితలు చదివే ప్రయత్నం చేసినప్పుడు సరిగా చదవలేకపోయేవారు. ఇలాంటి ఉదాహరణలు హదీసుల్లో ఎన్నో ఉన్నాయి. అనేక విధాలుగా తిరస్కారుల సందేహాలన్నిటినీ తీర్చటం జరిగింది. ఈ విధంగా ఖుర్ఆన్ ఎవరికీ వేలెత్తిచూపే ఎటువంటి అవకాశాన్నీ ఇవ్వలేదు. (అహ్సనుల్ బయాన్)

74. ఒకసారి ఉబయ్‌బిన్ ఖల్ఫ్ ప్రవక్త (స) వద్దకు వచ్చాడు. వాడి చేతిలో కుళ్ళిపోయిన ఒక దుమ్ము ఉండేది. దాన్ని తన చేత్తో గాలిలో తిప్పుతూ, ఓ ముహమ్మద్ ఈ దుమ్మును అల్లాహ్ (త) మళ్ళీ తిరిగి లేపుతాడని నువ్వు భావిస్తున్నావా? అని ఎగతాళి చేశాడు. దానికి ప్రవక్త (స) అవును అల్లాహ్ (త) తప్పకుండా తిరిగి లేపుతాడు, ఇంకా నీ మరణానంతరం నిన్ను తిరిగి లేపుతాడు, ఇంకా నిన్ను నరకంలో పడవేస్తాడు అని సమాధానం ఇచ్చారు. అప్పుడు ఈ వాక్యం అవతరించింది. అయితే ఇబ్నె అబ్బాస్ ఆస్‌బిన్‌వాయిల్‌గా అభిప్రాయపడుతున్నారు. ఏది ఏమైనా ఈ వాక్యాలు మరణానంతర జీవితాన్ని విశ్వసించని వారందరికీ వర్తిస్తాయి. పరలోకాన్ని విశ్వసించనివారందరూ దీని పరిధిలోనికే వస్తారు. (తఫ్సీర్ ఇబ్నెకసీర్)

78. అల్లాహ్ (త) మానవుణ్ణి నీచ నికృష్టమైన, అపరిశుభ్రమైన నీటి బిందువుతో సృష్టించాడు. దాన్ని స్త్రీ గర్భంలో చేర్చి నిర్ణీత కాలం వరకు అందులో ఉంచుతాడు. మానవుడు జన్మించిన తరువాత యవ్వనానికి చేరుకుంటాడు. అయితే తన యవ్వనం, బలం మత్తులో తనను సృష్టించిన సృష్టికర్తనే మరచిపోతాడు. తనను సృష్టించిన సృష్టికర్తకే సాటి కల్పిస్తాడు. తాను మరణించిన తరువాత తనను సృష్టించిన సృష్టికర్త తనను తిరిగి లేపడం అసాధ్యం అని భావిస్తాడు. తనను మొదట సృష్టించిన వాడు తాను మరణించిన తరువాత తిరిగి లేపగల సర్వశక్తులు కలిగి ఉన్నాడనే సంగతి మరచిపోతాడు. (తైసీరుర్రహ్మాన్)

80. అదే విధంగా మరణానంతర జీవితానికి మరో నిదర్శనం కూడా ఉంది. అల్లాహ్ (త) మొక్కలను, వృక్షాలను నీటితో సృష్టిస్తాడు. అవి పెరిగి పచ్చని ఆకులతో రెపరెపలాడుతాయి. ఆ తరువాత అల్లాహ్ మహిమవల్ల అవి ఎండిపోతాయి. వాటి కట్టెలను మానవులు అగ్ని కొరకు ఉపయోగిస్తారు. అంటే అల్లాహ్ (త) సర్వశక్తులు కలిగి ఉన్నాడు. తాను కోరింది చేయగలడు. అంతేకాదు అల్లాహ్ (త) పచ్చని చెట్ల నుండి అగ్ని పుట్టించగలడు. ఇలాంటి చెట్లు హిజాజ్ ప్రాంతంలో ఉన్నాయి. (తఫ్సీర్ ఇబ్నెకసీర్)

81. మరో నిదర్శనం ఏమిటంటే ఆకాశం, భూమి, సూర్యుడు, చంద్రుడు సృష్టితాల్లోకెల్లా మహా సృష్టితాలు. ఇటువంటి సృష్టితాలను సృష్టించిన అల్లాహ్ ఒక చిన్న సృష్టితాన్ని మరల సజీవపరచలేడా? ఎంత ఆశ్చర్యం. ప్రతి వస్తువు కేవలం అల్లాహ్ "అయిపో" అంటే అయిపోతుంది. ఆయన విశ్వసృష్టికర్త, సర్వాధికారి, పాలకుడు, స్వామి. ఆయన తన ఇష్ట ప్రకారం పరిపాలిస్తాడు. ఆయన లోప రహితుడు. గొప్పవాడు, సద్గుణసంపన్నుడు, తీర్పుదినం తప్పకుండా వస్తుంది. అందరూ సజీవులై విచారణ కొరకు ఆయన వద్దకు మరలుతారు. అల్లాహ్ (త) మానవుల కర్మలకు తగిన ప్రతిఫలం ప్రసాదిస్తాడు. (తైసీరుర్రహ్మాన్)

# సూరతుస్సాఫ్ఫాత్ పరిచయం

ఈ సూరా మక్కాలో అవతరించింది. ఇందులో 182 వాక్యాలు, 5 రుకూలు ఉన్నాయి. ప్రవక్త (స) ఏకత్వం గురించి, మరణానంతర జీవితం గురించి సందేశ ప్రచారం చేసినప్పుడు ఆయన పట్ల హాస్యంగా, ఎగతాళిగా ప్రవర్తించటం జరిగింది. ఆయన(స) దైవదౌత్యాన్ని తిరస్కరించటం జరిగింది. దీన్ని ఖండిస్తూ చూస్తూ చూస్తూ మీరు ఎగతాళి చేస్తున్న ఈ ప్రవక్తయే మిమ్మల్ని అధిగమిస్తాడని, మీ ప్రాంగణంలోనే దైవదూతల సైన్యం అవత రిస్తుందని మక్కా అవిశ్వాసులను హెచ్చరించటం జరిగింది. 171-179, ఈ హెచ్చరికలన్నీ ప్రవక్త (స) విజయావకాశాలు కానరాని రోజుల్లో చేయబడ్డాయి.

ముస్లిములు చాలా నీచంగా అత్యాచారాలకు, హింసలకు గురయ్యేవారు. వీరిలో మూడొంతులు మంది ముస్లిములు దేశం వదలి వెళ్ళిపోయారు. ప్రవక్త (స) వెంట కేవలం 40-50 మంది అనుచరులు మాత్రమే మిగిలారు. అయితే వీరు ఎన్నో కష్ట నష్టాలను, హింసలను భరిస్తూ వచ్చారు. ఈ బాహ్య పరిస్థితులను చూసే వ్యక్తి ప్రవక్త (స)కు విజయం లభిస్తుందని ఏ మాత్రం విశ్వసించడు. ప్రతి ఒక్కరూ ఈ విప్లవం ఇక్కడితో అణిగిపోతుందని భావించేవారు. ఈ సూరాలో ఎన్నో చారిత్రక సంఘటనలను పేర్కొనటం జరిగింది. వాటిలో ఇబ్రాహీమ్ (అ) సంఘటన ఎంతో ప్రాముఖ్యత గలది. ఇబ్రాహీమ్ (అ) అల్లాహ్ యొక్క ఒక్క సూచన మేరకు తన ఒక్కగా నొక్క కన్నకొడుకును త్యాగం చేసేందుకు సిద్ధపడ్డారు. ఇందులో కేవలం అవిశ్వాసులకే గుణపాఠాలు లేవు ముస్లిములకూ ఇందులో ఎన్నో గుణపాఠాలు ఉన్నాయి. ఈ సంఘటనను పేర్కొని ఇస్లాం వాస్తవికతను, ప్రత్యేకతను గూర్చి గుచ్చి చెప్పటం జరిగింది. సమయం వస్తే ఒక ముస్లిం అల్లాహ్ కొరకు త్యాగనిరతితో ఎలా వ్యవహరించాలి అనేది కూడా బోధించబడింది.

సూరా చివరిలో అవిశ్వాసులను హెచ్చరించబడింది. దీనితోపాటు విశ్వాసులకు శుభవార్తలు కూడా ఇవ్వబడ్డాయి. వీరు ఎంతో విశ్వాసంతో, శ్రద్ధతో, దృఢసంకల్పంతో ప్రవక్త (స)కు తోడ్పడుతూ అవరోధాలను ఎదు ర్కొంటూ వచ్చారు. వస్తున్న కష్టాలకు, నష్టాలను, అవరోధాలకు, ఆటంకాలకు బెదరకూడదని, నిలకడగా ఉండమని, విజయం మిమ్మల్నే వరిస్తుందని అభయం ఇవ్వబడింది. ఇప్పుడు శక్తివంతులుగా, వీరులుగా, బలవంతులుగా కనిపిస్తున్న వారు వారిచేతుల్లోనే ఓడిపోవటం జరుగుతుందని, అపజయం పాలౌతారని జోస్యం చెప్పబడింది. కొన్ని సంవత్సరాల్లోనే ఈ భవిష్యవాణులు, జోస్యాలు, ఓదార్పులు వాస్తవంగా మారి అవిశ్వాసులు అపజయం పొంది విశ్వాసులు విజయం సాధించారు.

## 1-61 వాక్యాల అనువాదం:

అనంత కృపాశీలుడు అపారకరుణామయుడు అయిన అల్లాహ్ పేరుతో

1 వరుసగా బారులు తీరి నిలబడే వారు సాక్షిగా, 2 గద్దించే వారూ, శపించేవారూ సాక్షిగా, 3 హితబోధలు వినిపించే వారు సాక్షిగా, 4 మీ నిజమైన ఆరాధ్యదైవం కేవలం ఒకే ఒక్కడు 5 ఆయన భూమికీ, ఆకాశాలకూ, ఆ రెంటికీ మధ్య ఉన్న సమస్తానికీ ప్రభువు మరియు తూర్పు దిక్కులన్నింటికీ ప్రభువు. 6 మేము ఇహలోక ఆకాశాన్ని నక్షత్రాల అలంకరణతో తీర్చిదిద్దాము, 7 ధిక్కారి అయిన ప్రతి షైతాన్ బారినుండి దాన్ని రక్షించాము. 8 ఈ షైతానులు పై లోకపు అధిష్టానపు దూతల మాటలు వినలేరు, ప్రతి దిశనుండి కొట్టబడతారు,9 తరమబడతారు. వారికి ఎడతెగని శిక్షపడుతుంది. 10 ఒకవేళ వారిలో ఎవడైనా ఏదైనా మాటను ఎగరేసుకు పోతున్నప్పుడు, ఒక తీక్షణమైన అగ్ని జ్వాల వాడిని వెంటాడుతుంది. 11 వారిని అడగండి. వారిని సృష్టించటం కష్టతరమా లేక మేము సృష్టించిన ఈ సకల చరాచరాలను సృష్టించటం కష్టతరమా . వారిని మేము జిగురు వంటి మట్టితో సృష్టించాము. 12 మీరు అమిత ఆశ్చర్యానికి గురవుతున్నారు. వారేమో ఎగతాళి చేస్తున్నారు. 13 ఎంత నచ్చజెప్పినా వారు అర్థం చేసుకోవటం లేదు. 14 ఏదైనా సూచనను చూస్తే, వారు దానిని ఎగతాళిగా ఎగురవేస్తు న్నారు, 15 ఇలా అంటారు, "ఇది పూర్తిగా మాయాజాలమే. 16 మేము చనిపోయి, మట్టిగా మారి, అస్తిపంజరంగా మారినప్పుడు, మళ్ళీ మమ్మల్ని బ్రతికించి లేపటం జరిగే పనేనా? 17 పూర్వకాలం నాటి మా తాత, ముత్తాతలు సైతం లేపబడతారా?" 18 వారితో, "అవును మీరు నిస్సహాయులు" అని పలుకు. 19 అది కేవలం ఒక పెద్ద గద్దింపు మాత్రమే. హఠాత్తుగా వారు కళ్ళారా చూస్తూ ఉండిపోతారు. అప్పుడు 20 "మేమెంత దౌర్భాగ్యులం, ఇది తీర్పుదినం కదా! అని వారంటారు. 21 మీరు తిరస్క రిస్తూ ఉండే తీర్పు దినం ఇదే. 22 దుర్మార్గులందరినీ, వారి సహచరులనూ అల్లాహ్‌ను కాదని వారు ఆరాదిస్తూ ఉండిన దైవాలనూ చుట్టుముట్టి తీసుకురండి. 23 తరువాత వారందరికీ నరకానికి దారిచూపండి. ఒక విషయం అడగాలి, 24 కాస్త వారిని ఆపండి, ఒక విషయం అడగాలి. 25 "మీకే మయింది, ఇపుడెందుకు పరస్పరం సహాయం చేసుకోరు? 26 అరే, ఈ రోజు వారు తమను తామూ

بِسْمِ اللَّهِ الرَّحْمَٰنِ الرَّحِيمِ
وَالصَّافَّاتِ صَفًّا (1) فَالزَّاجِرَاتِ زَجْرًا (2) فَالتَّالِيَاتِ
ذِكْرًا (3) إِنَّ إِلَٰهَكُمْ لَوَاحِدٌ (4) رَبُّ السَّمَاوَاتِ وَالْأَرْضِ
وَمَا بَيْنَهُمَا وَرَبُّ الْمَشَارِقِ (5) إِنَّا زَيَّنَّا السَّمَاءَ الدُّنْيَا
بِزِينَةٍ الْكَوَاكِبِ (6) وَحِفْظًا مِنْ كُلِّ شَيْطَانٍ مَارِدٍ (7)
لَا يَسَّمَّعُونَ إِلَى الْمَلَإِ الْأَعْلَىٰ وَيُقْذَفُونَ مِنْ كُلِّ
جَانِبٍ (8) دُحُورًا ۖ وَلَهُمْ عَذَابٌ وَاصِبٌ (9) إِلَّا مَنْ
خَطِفَ الْخَطْفَةَ فَأَتْبَعَهُ شِهَابٌ ثَاقِبٌ (10) فَاسْتَفْتِهِمْ
أَهُمْ أَشَدُّ خَلْقًا أَمْ مَنْ خَلَقْنَا ۚ إِنَّا خَلَقْنَاهُمْ مِنْ طِينٍ
لَازِبٍ (11) بَلْ عَجِبْتَ وَيَسْخَرُونَ (12) وَإِذَا ذُكِّرُوا لَا
يَذْكُرُونَ (13) وَإِذَا رَأَوْا آيَةً يَسْتَسْخِرُونَ (14) وَقَالُوا إِنْ
هَٰذَا إِلَّا سِحْرٌ مُبِينٌ (15) أَإِذَا مِتْنَا وَكُنَّا تُرَابًا وَعِظَامًا
أَإِنَّا لَمَبْعُوثُونَ (16) أَوَآبَاؤُنَا الْأَوَّلُونَ (17) قُلْ نَعَمْ وَأَنْتُمْ
دَاخِرُونَ (18) فَإِنَّمَا هِيَ زَجْرَةٌ وَاحِدَةٌ فَإِذَا هُمْ يَنْظُرُونَ (19)
وَقَالُوا يَا وَيْلَنَا هَٰذَا يَوْمُ الدِّينِ (20) هَٰذَا يَوْمُ الْفَصْلِ
الَّذِي كُنْتُمْ بِهِ تُكَذِّبُونَ (21) احْشُرُوا الَّذِينَ ظَلَمُوا
وَأَزْوَاجَهُمْ وَمَا كَانُوا يَعْبُدُونَ (22) مِنْ دُونِ اللَّهِ
فَاهْدُوهُمْ إِلَىٰ صِرَاطِ الْجَحِيمِ (23) وَقِفُوهُمْ ۖ إِنَّهُمْ
مَسْئُولُونَ (24) مَا لَكُمْ لَا تَنَاصَرُونَ (25) بَلْ هُمُ الْيَوْمَ
مُسْتَسْلِمُونَ (26)

وَاَقْبَلَ بَعْضُهُمْ عَلٰى بَعْضٍ يَّتَسَآءَلُوْنَ ﴿٢٧﴾
قَالُوْٓا اِنَّكُمْ كُنْتُمْ تَاْتُوْنَنَا عَنِ الْيَمِيْنِ ﴿٢٨﴾ قَالُوْا بَلْ
لَّمْ تَكُوْنُوْا مُؤْمِنِيْنَ ﴿٢٩﴾ وَمَا كَانَ لَنَا عَلَيْكُمْ مِّنْ
سُلْطٰنٍ ۚ بَلْ كُنْتُمْ قَوْمًا طٰغِيْنَ ﴿٣٠﴾ فَحَقَّ عَلَيْنَا قَوْلُ
رَبِّنَآ ۖ اِنَّا لَذَآئِقُوْنَ ﴿٣١﴾ فَاَغْوَيْنٰكُمْ اِنَّا كُنَّا غٰوِيْنَ ﴿٣٢﴾
فَاِنَّهُمْ يَوْمَئِذٍ فِى الْعَذَابِ مُشْتَرِكُوْنَ ﴿٣٣﴾ اِنَّا كَذٰلِكَ
نَفْعَلُ بِالْمُجْرِمِيْنَ ﴿٣٤﴾ اِنَّهُمْ كَانُوْٓا اِذَا قِيْلَ لَهُمْ لَآ اِلٰهَ
اِلَّا اللّٰهُ يَسْتَكْبِرُوْنَ ﴿٣٥﴾ وَيَقُوْلُوْنَ اَئِنَّا لَتَارِكُوْٓا اٰلِهَتِنَا
لِشَاعِرٍ مَّجْنُوْنٍ ﴿٣٦﴾ بَلْ جَآءَ بِالْحَقِّ وَصَدَّقَ الْمُرْسَلِيْنَ ﴿٣٧﴾
اِنَّكُمْ لَذَآئِقُوا الْعَذَابِ الْاَلِيْمِ ﴿٣٨﴾ وَمَا تُجْزَوْنَ
اِلَّا مَا كُنْتُمْ تَعْمَلُوْنَ ﴿٣٩﴾ اِلَّا عِبَادَ اللّٰهِ الْمُخْلَصِيْنَ ﴿٤٠﴾
اُولٰٓئِكَ لَهُمْ رِزْقٌ مَّعْلُوْمٌ ﴿٤١﴾ فَوَاكِهُ ۚ وَهُمْ مُّكْرَمُوْنَ ﴿٤٢﴾
فِىْ جَنّٰتِ النَّعِيْمِ ﴿٤٣﴾ عَلٰى سُرُرٍ مُّتَقٰبِلِيْنَ ﴿٤٤﴾ يُطَافُ
عَلَيْهِمْ بِكَاْسٍ مِّنْ مَّعِيْنٍ ﴿٤٥﴾ بَيْضَآءَ لَذَّةٍ لِّلشّٰرِبِيْنَ ﴿٤٦﴾
لَا فِيْهَا غَوْلٌ وَّلَا هُمْ عَنْهَا يُنْزَفُوْنَ ﴿٤٧﴾ وَعِنْدَهُمْ
قٰصِرٰتُ الطَّرْفِ عِيْنٌ ﴿٤٨﴾ كَاَنَّهُنَّ بَيْضٌ مَّكْنُوْنٌ ﴿٤٩﴾
فَاَقْبَلَ بَعْضُهُمْ عَلٰى بَعْضٍ يَّتَسَآءَلُوْنَ ﴿٥٠﴾ قَالَ
قَآئِلٌ مِّنْهُمْ اِنِّىْ كَانَ لِىْ قَرِيْنٌ ﴿٥١﴾ يَّقُوْلُ اَئِنَّكَ
لَمِنَ الْمُصَدِّقِيْنَ ﴿٥٢﴾ ءَاِذَا مِتْنَا وَكُنَّا تُرَابًا وَّعِظَامًا
ءَاِنَّا لَمَدِيْنُوْنَ ﴿٥٣﴾ قَالَ هَلْ اَنْتُمْ مُّطَّلِعُوْنَ ﴿٥٤﴾
فَاطَّلَعَ فَرَاٰهُ فِىْ سَوَآءِ الْجَحِيْمِ ﴿٥٥﴾ قَالَ تَاللّٰهِ اِنْ
كِدْتَّ لَتُرْدِيْنِ ﴿٥٦﴾ وَلَوْلَا نِعْمَةُ رَبِّىْ لَكُنْتُ مِنَ
الْمُحْضَرِيْنَ ﴿٥٧﴾ اَفَمَا نَحْنُ بِمَيِّتِيْنَ ﴿٥٨﴾ اِلَّا مَوْتَتَنَا
الْاُوْلٰى وَمَا نَحْنُ بِمُعَذَّبِيْنَ ﴿٥٩﴾ اِنَّ هٰذَا لَهُوَ الْفَوْزُ
الْعَظِيْمُ ﴿٦٠﴾ لِمِثْلِ هٰذَا فَلْيَعْمَلِ الْعٰمِلُوْنَ ﴿٦١﴾ اَذٰلِكَ

అప్పగిస్తున్నారేమిటి!" 27 ఆ తరువాత వారి ఒకరివైపునకు మరొకరు తిరిగి పరస్పరం వాదించుకోవటం ప్రారంబిస్తారు. 28 అనుచరులు తమ నాయకులతో ఇలా అంటారు: "మీరు మా వద్దకు కుడివైపునుండి వచ్చేవారు. 29 వారు సమాధానం ఇస్తారు, 'అది కాదు, అసలు మీరే విశ్వసించేవారు కారు, 30 మీమీద మాకు అధికారం లేదు, మీరు నిజంగానే తలబిరుసుతనం వారు. 31 చివరకు మీరు తప్పకుండా శిక్షను చవిచూస్తారు" అని మా ప్రభువు అన్నమాటకు మేము అర్హులమై పోయాము. 32 కనుక మేము మిమ్మల్ని మార్గభ్రష్టులుగా చేశాము, స్వయంగా మేము కూడా మార్గభ్రష్టులమయ్యే ఉన్నాము. 33. ఈ విధంగా వారందరూ ఆ రోజు గుంపుగా శిక్ష అనుభవిస్తారు. 34 మేము అపరాధుల విషయంలో ఇలాగే ప్రవర్తిస్తాము. 35 వారు ఎలాంటి వారంటే, "అల్లాహ్ తప్ప మరొక సత్యమైన ఆరాధ్యుడు లేడు" అని చెప్పినప్పుడు, వారు అహంకారంగా, 36 "మేము ఒక పిచ్చి కవి కోసం మా దేవుళ్ళను వదలు కోవాలా?" అని అనేవారు. 37 వాస్తవానికి అతనుసత్యాన్నే తెచ్చాడు, దైవప్రవక్తలను ధ్రువీకరించాడు 38 మీరు తప్పని సరిగా బాధాకరమైన శిక్షను చవిచూస్తారు. 39 మీకు ఏది ఇవ్వబడుతున్నా అది మీరు చేస్తూ ఉండిన కర్మల ప్రతిఫలమే. 40 అయితే, ప్రియభక్తులు మాత్రం సురక్షితంగా ఉంటారు. 41 వారి కొరకు అందరూ ఎరిగిన ఆహారమే ఉన్నది, 42 రుచికరమైన అన్ని రకాల ఫలాలు ఉన్నాయి, అక్కడ వారు గౌరవంగా ఉంటారు. 43 భోగభాగ్యాలతో విలసిల్లే ఉద్యానవనాలు ఉన్నాయి. 44 అందులో వారు సగౌరవంగా ఉంచబడతారు. ఎత్తయిన ఆసనాలపై ఎదు రెదురుగా కూర్చుంటారు. 45 మద్యపు సెలయేళ్ళ నుండి పాత్రలు నింపబడి వారి మధ్య త్రిప్పబడతాయి. 46 మెరిసిపోతున్న మధువు, త్రాగేవారికీ అది ఎంతో మధురంగా ఉంటుంది. 47 దానివల్ల వారి శరీరానికీ నష్టం కలగడంగానీ, బుద్ధి చెడిపోవడంగానీ జరుగదు. 48 వారి దగ్గర తమ చూపులను నిగ్రహించు కునే అందమైన కళ్లు గల స్త్రీలు ఉంటారు. 49 వారు కంటిలోని గుళ్ళ క్రింద దాగి ఉండే పొరలాంటి కోమ లాంగులు. 50 తరువాత వారు ఒకరివైపుకు ఇంకొకరు తిరిగి పరిస్థితులను గురించి పరస్పరం చర్చించు కుంటారు. వారిలో ఒకడు ఇలా అంటాడు: 51 "ప్రపం చంలో నాకు ఒక మిత్రుడు ఉండేవాడు. 52 అతను నాతో ఇలా అంటూండేవాడు, నీవు కూడా ధ్రువీకరించే వారిలో చేరిపోయావా? 53 మనం చనిపోయి, మట్టిగా మారి, అస్థిపంజరంగా మిగిలి పోయినప్పుడు నిజంగానే

ప్రతిఫలమూ, శిక్షా అనేవి ఉంటాయా? 54 ఇప్పుడతను ఎక్కడున్నాడో, మీరు చూడదలచుకున్నారా? 55 ఇలా చెప్పి అతను తొంగి చూడగానే, అతనికి నరకంలోని ఒక అగాధంలో అతను కనిపిస్తాడు. 56 అప్పుడు అతన్ని సంబోధిస్తూ ఇలా అంటాడు, "దేవుని సాక్షిగా, నీవు నన్ను సర్వ నాశనం చేసి ఉండేవాడివి. 57 నా ప్రభువు అనుగ్రహం లేకపోయినట్లయితే, ఈ రోజు నేను కూడా పట్టుబడిన వారిలో ఒకడినై ఉండేవాణ్ణి. 58 సరే, అయితే ఇక మాకు మరణం సంభవించదా? 59 మాకు రావలసిన మరణమేదో ముందేవచ్చేసిందా? ఇక మాకు ఎలాంటి శిక్షాపడదా?" 60 నిశ్చయంగా ఇదే మహత్తరమైన విజయం. 61 ఇలాంటి విజయం కోసమే కార్యసాధకులు కర్మలు చేయాలి.

---

## వాక్యాల సంబంధం:

ఈ వాక్యాల్లో అల్లాహ్ (త) దైవదూతలపై ప్రమాణం చేసి ఏకత్వాన్ని సమర్థించటం జరిగింది. అస్సాఫ్ఫాత్ అంటే ఆకాశంలో వరుస క్రమంగా తమ ప్రభువు ముందు నిలబడే దైవదూతలు అని అబ్దుల్లాహ్ బిన్ మస్ఊద్, ఇబ్నె అబ్బాస్, ఇక్రమ, సయీద్ బిన్ జుబైర్, ముజాహిద్, ఖతాదాల అభిప్రాయం.

ప్రవక్త (స) ఇలా ప్రవచించారు: "తమ ప్రభువు ముందు వరుస క్రమంగా నిలబడే దైవదూతల్లా మీరూ వరుసక్రమాన్ని పాటించండి." అప్పుడు ప్రజలు ఇలా అడిగారు, "దైవదూతలు తమ ప్రభువు ముందు వరుస క్రమపద్ధతి ఎలా పాటిస్తారు?" అప్పుడు ప్రవక్త (స) ఇలా అన్నారు: "పంక్తులను పరిపూర్తిగా ఉంచుతారు. పంక్తుల్లో ఒకరితో ఒకరు కలసి నిలబడతారు." (ముస్లిం)

అజ్జాజిరాత్ అంటే మేఘాలను తోలుకుపోయే దైవదూతలు లేదా ప్రజల హృదయాలను మంచి కార్యాలను గురించి ప్రేరేపించి చెడు కార్యాల నుండి వారించే దైవదూతలు. అత్తాలియాత్ అంటే అల్లాహ్ ఆదేశాలను, వాక్యాలను ప్రవక్తలకు పఠించి వినిపించే దైవదూతలు అని అర్థం. (తైసీరుర్రహ్మాన్)

## 1-61 వాక్యాల వ్యాఖ్యానం:

1-5. అల్లాహ్ (త) దైవదూతలపై ప్రమాణం చేసి అల్లాహ్ ఒకే ఒక్కడని, ఆయనకు ఎవరూ సాటిలేరని, ఆయనే అందరినీ సృష్టించేవాడనీ, అందరికీ ఆహారం ప్రసాదించేవాడని, ఆయనే భూమ్యాకాశాలకు, వాటి మధ్య ఉన్న వాటికి ప్రభువని, ఆయనే తూర్పు పడమరలకు ప్రభువని, సూర్యచంద్రులు నిరంతరం పరిభ్రమించటం, వాటిలో ఎలాంటి వ్యత్యాసం రాకపోవటం వాటిని సృష్టించేవాడు ఉన్నాడని, ఆయన ఒకే ఒక్కడు అనటానికి నిదర్శనాలు అని ఇందులో ఇతరులకు ఏ విధమైన భాగస్వామ్యం లేదని విశదపర్చాడు. (తైసీరుర్రహ్మాన్)

6. అంటే దైవదూతలు అల్లాహ్ వద్ద నుండి గ్రంథాలను, దైవాదేశాలను తీసుకొని వచ్చి ప్రజలకు వినిపిస్తారు. (ముర్సలాత్-77/5) ఖుర్ఆన్‌ను తీసుకు వచ్చే దైవదూతల సాక్షి. (తఫ్సీర్ ఇబ్నెకసీర్)

10. వ్యాఖ్యానకర్తల ప్రకారం షైతానులు ఆకాశం సమీపానికి చేరుకుంటారు. అక్కడ దైవదూతల సంభాషణను వినే ప్రయత్నం చేస్తారు. కొన్ని మాటలను విని భూలోకంలో ఏం జరుగబోతుందో తెలుసుకుంటారు. తిరిగి వచ్చి జ్యోతిష్కులకు ఆ మాటలను వినిపించి తాము అగోచర జ్ఞానం గలవారమని నమ్మిస్తారు. ఈ కారణంగా ఆకాశం సమీపానికి వెళ్ళకుండా అల్లాహ్ (త) వీరిని నిప్పురవ్వల ద్వారా వారించాడు. అంటే వారు ఎప్పుడు ఇలాంటి ప్రయత్నం చేసినా వారిని అగ్నికణాల ద్వారా తరమటం జరుగుతుంది. ఒక్కోసారి షైతానుల్లో కొంతమంది వీటికి గురయి కాలిపోతారు. ఒక్కోసారి తప్పించుకొని కొన్ని మాటలను విని వచ్చి జ్యోతిష్కులకు వినిపిస్తారు.

ఇమామ్ షౌకానీ ఇంకా ఇతర వ్యాఖ్యాన కర్తలు ఇలా అభిప్రాయపడుతున్నారు: "షైతానులు దైవవాణిని ఎన్నడూ వినలేరు. అయితే దైవదూతల కొన్ని మాటలను మాత్రం వినగలుగుతారు. అందువల్లే సూరహ్ షూరాలో

212లో ఇలా ఆదేశించటం జరిగింది: "షైతానులను దైవవాణి వినకుండా కఠినంగా వారించడం జరిగింది."
(తైసీరుర్రహ్మాన్)

11. మరణానంతర జీవితాన్ని తిరస్కరించే వారికి భూమ్యాకాశాలు, దైవదూతలు, షైతానుల వంటి సృష్టితాలను సృష్టించిన మాకు మానవుని వంటి అతి చిన్న సృష్టితాలను సృష్టించటం, మరణానంతరం తిరిగి లేపడం ఎంతమాత్రం కష్టంకాదని తెలియపరచమని తనప్రవక్తను ఆదేశించటం జరిగింది. ఎందుకంటే ఇంతకంటే గొప్పగొప్ప సృష్టితాలు ఈ విశ్వంలో ఉన్నాయి మరి వీరి గురించి ఆశ్చర్యం దేనికి? మరోచోట ఇలా ఆదేశించడం జరిగింది: "భూమ్యాకాశాలను సృష్టించటం మానవున్ని సృష్టించటం కంటే చాలా కష్టమైన పని. కాని చాలా మంది దీన్ని గ్రహించరు." (గాఫిర్: 57/40). (తఫ్సీర్ ఇబ్నెకసీర్)

12. మక్కా అవిశ్వాసులు మరణానంతర జీవితం పట్ల, పరలోకం పట్ల తిరస్కార భావంతో ఉన్నందుకు మీకు ఆశ్చర్యంగా ఉంది. ఎందుకంటే ఇది అందరి ముందు తేటతెల్లంగా ఉంది. వీరి కళ్ళపై తెర క్రమ్ముకుంది అందువల్లే ఇంతటి స్పష్టమైన విషయాన్ని కూడా వీరు తిరస్కరిస్తున్నారు. మీ పట్ల ఎగతాళిగా ప్రవర్తిస్తున్నారు. దీన్ని గురించి వారికి ఎంత బోధించినా, ఎంత హితోపదేశం చేసినా ఏమాత్రం ప్రభావితులు కావటం లేదు. ఒకవేళ అల్లాహ్ సర్వశక్తులను నిరూపించే నిదర్శనాలను ప్రదర్శించినా దానిపట్ల కూడా పరిహాసంగా ప్రవర్తిస్తున్నారు. ఇంకా ముహమ్మద్ (స) మాంత్రికులని మంత్రతంత్రాలు ప్రదర్శిస్తున్నారని కొట్టిపారేస్తున్నారు. అంటే మరణించిన తరువాత తిరిగి లేపబడటం బుద్ధికందని విషయంగా భావిస్తున్నారు అని ప్రవక్త (స)కు సెలవియ్యబడింది.
(తైసీరుర్రహ్మాన్)

20. అవిశ్వాసులు తీర్పుదినం నాడు తమను తామే నిందించుకుంటారని, తమ్ముతాము అపరాధులుగా ఒప్పుకుంటారని ఇహలోకంలో మా కాళ్ళను మేమే గొడ్డలితో నరుక్కున్నామని పరలోకాన్ని గురించి కొంచమైనా ఆలోచించలేదని విచారిస్తారని, ఇంకా పరలోక శిక్షలను చూచి ఘోరంగా చింతిస్తారని కాని ఏం లాభం ఆ రోజు తప్పును ఒప్పుకోవటం, విచారించడం, చింతించడం వారికి ఏ మాత్రం లాభం చేకూర్చలేదని అప్పుడు వారు ఏడుస్తూ, పెడబొబ్బలు పెడుతూ మేము మోసపోయాం, నష్టపోయాం. మా దురదృష్టం మేము ఏ దినాన్ని గురించి తిరస్కరిస్తూ ఉండేవారమో, ఎగతాళి చేస్తూ ఉండేవారమో అదిరానే వచ్చింది అని ఆహాకారాలు చేస్తూ ఉంటారని అల్లాహ్(త) తెలియజేస్తున్నాడు. (ఇబ్నెకసీర్)

21. అంతేకాకుండా దైవదూతలు, విశ్వాసులు వారిని మరీ అవమానపరచటానికి, వారి ఆందోళన పెంచటానికి మీరు భూలోకంలో తిరస్కరిస్తూ వచ్చిన ఆ తీర్పుదినం ఇదే అని, ఇప్పుడు మీరు దాన్ని కళ్ళారా చూసుకున్నారా లేక ఇంకా అనుమానం మిగిలి ఉందా? అని ఎగతాళి చేయటం జరుగుతుంది. సమాధుల నుండి తిరిగి లేపబడేటప్పుడు కూడా అవిశ్వాసులకు వ్యతిరేకంగా విశ్వాసుల పట్ల గౌరవంగా ప్రవర్తించాలని అల్లాహ్ (త) దైవదూతలను ఆదేశిస్తాడు. (ఇబ్నెకసీర్)

24. నేరస్తులను తీర్పు మైదానంలో సమీకరించి ఆపి ఉంచవలసిందిగా, వారిని వారి నమ్మకాల గురించి, కర్మల గురించి ప్రశ్నించబడుతుందని అల్లాహ్ (త) దైవదూతలను ఆదేశిస్తాడు. ఆ తరువాత అవిశ్వాసులను "మీరు ఇహలోకంలో పరస్పరం సహాయం చేసుకున్నట్లు ఇక్కడ చేసుకోరెందుకు? అని చీవాట్లు పెట్టటం జరుగుతుంది. కాని వారికి ఏ సమాధానమూ తోచదు. ఆ రోజు నీచ అవమాన భారంతో వారి మెడలు వంగిపోతాయి. వారిలోని బలహీనులు తమ బలవంతులతో "ఇహలోకంలో మీరు మమ్మల్నే అనుసరించండని మమ్మల్ని బలవంతం చేసేవారు. మరి ఈనాడు మాకు సహాయం చేయరెందుకు? మా నుండి నరక శిక్షను తొలగించరెందుకు? అని నిలదీసి అడుగుతూ ఉంటారు. (తైసీరుర్రహ్మాన్)

29. నాయకులు జిన్నులైనా, మానవులైనా ప్రజలతో, "మీది తప్పుడు అభిప్రాయం అని, మీ హృదయాల్లో అసలు విశ్వాసం ఉండేదే కాదని, మీ హృదయాల్లో అవిశ్వాసం, అవిధేయత, దురాలోచనలు మాత్రమే ఉండేవని చీవాట్లు పెట్టటం జరుగుతుంది. (ఇబ్నెకసీర్)

35. అంటే ఇహలోకంలో ఈ అవిశ్వాసులతో అల్లాహ్ తప్ప ఆరాధ్యులెవరూ లేరని హితబోధ చేస్తే దీన్ని వినటానికి కూడా ఎంతమాత్రం సిద్ధపడేవారుకారు. ఇంకా విశ్వసించేవారుకారు. ప్రవక్త (స) ఇలా ప్రవచించారు: "ప్రజలు లా ఇలాహ ఇల్లల్లాహు" అనే వరకు వారితో యుద్ధం చేయమని నన్ను ఆదేశించడం జరిగింది. "లా యిలాహ ఇల్లల్లాహ్" పలికినవారు తన ధన,ప్రాణాలను రక్షించుకుంటారు. ఇక ఇస్లాం బాధ్యతలు వానిపై ఉన్నాయి. అతన్ని విచారించే బాద్యత అల్లాహ్ పై ఉంది. అల్లాహ్ (త) గౌరవనీయ గ్రంథంలో కూడా ఈ అంశాన్ని గురించే చర్చించాడు. ఇంకా అహంకారుల గురించి చర్చిస్తూ, వారు ఈ వచనాన్ని అసహ్యించుకుంటూ ఉండేవారని పేర్కొన్నాడు. (ఇబ్నె అబీహాతిమ్) (తఫ్సీర్ ఇబ్నెకసీర్)

37. అంటే అల్లాహ్ ప్రవక్త (స) కవికారు. మతిచలించిన వ్యక్తీ కారు. ప్రవక్త (స) అల్లాహ్ వద్ద నుండి సత్యమైన దైవగ్రంథాన్ని పరిశుద్ధ జీవన విధానాన్ని తీసుకు వచ్చారు. ముందు గతించిన ప్రవక్తలు ఈయన గురించి తెలిపిన సద్గుణాలన్ని ఈయనలో ఉన్నాయి. ప్రవక్త (స) సద్గుణ సంపన్నులు. పూర్వప్రవక్తలు అందజేసిన ఏకదైవారాధన సందేశాన్నే ప్రవక్త (స) కూడా అందజేశారు. ఇతర వివరాలకు షూరా-41,43ని చూడండి. (తఫ్సీర్ ఇబ్నెకసీర్)

38-39. అంటే ఆ రోజు మీరు వ్యధాభరితమైన శిక్షను చవిచూస్తారు. ఈనాడు మీపై ఎటువంటి అన్యాయమూ జరుగదు. మిమ్మల్ని శిక్షించేది మీ కర్మల ఫలితంగానే. అంటే విశ్వాసులను నరకశిక్ష నుండి రక్షించటం జరుగుతుంది. అల్అసర్ని చూడండి. (ఇబ్నెకసీర్)

40. పైన పేర్కొన్న నరకాగ్ని నుండి అల్లాహ్ (త) కేవలం తనను ఆరాధించే విశ్వాసులను మాత్రమే మినహాయించాడు. వారి ప్రభువు వారిని స్వర్గంలో ప్రవేశింపజేస్తాడు. లెక్కలేనన్ని అనుగ్రహాలను ప్రసాదిస్తాడు. వారికి మధురమైన రుచికరమైన ఆహారం నిరంతరం అందుతూ ఉంటుంది. 42వ వాక్యంలో పళ్ళు అని సూచించడం జరిగింది. అంటే స్వర్గవాసులు ఆకలి, దాహం వల్ల కాకుండా రుచులను ఆస్వాదించడానికి తినటం, త్రాగటం జరుగుతుంది. అక్కడ స్వర్గవాసులు గౌరవమైన జీవితం గడుపుతారు. ఎదురెదురుగా ఆసనాలపై కూర్చొని దిండ్లకు ఆనుకొని ఉంటారు. రుచికరమైన పానీయాలను వారికి అందించడం జరుగుతుంది. వాటివల్ల వారు ఎటువంటి అనారోగ్యానికి గురికారు. (తైసీరుర్రహ్మాన్)

50. స్వర్గవాసులు సుతిమెత్తని ఆసనాలపై ఎదురెదురుగా కూర్చొని రుచికరమైన పానీయాలు సేవిస్తారు. సంభాషిస్తారు. ఇహలోక అనుభవాలను పరస్పరం తెలుపుకుంటారు. స్వర్గసేవకులు వారి వద్దకు వస్తూపోతూ ఉంటారు. రుచికరమైన అమోఘమైన దైవానుగ్రహాలను వారికి ఇస్తూ ఉంటారు. ఇవి ఎటువంటి అనుగ్రహాలంటే వీటిని ఇహలోకంలో ఏ కన్ను చూడలేదు. ఏ చెవి వినలేదు. ఏ హృదయమూ దీని గురించి ఆలోచించనూలేదు.

అప్పుడు స్వర్గవాసుల్లో ఒకరు ఇలా అంటారు: "ఒక అవిశ్వాసి అప్పుడప్పుడు నాతోపాటు కూర్చునేవాడు. వాడు పరలోకాన్ని తిరస్కరిస్తూ "మనం మరణించిన తరువాత కుళ్ళికృశించిన తరువాత మరల మనం లేపబడతామని, మనకు మన కర్మల ఫలితం ఇవ్వడం జరుగుతుందని మీరు నమ్ముతున్నారా? అని అనేవాడు." ఈనాడు మన ప్రభువు తన వాగ్దానాన్ని నెరవేర్చాడు. మనల్ని స్వర్గంలో ప్రవేశింపజేశాడు ఇంకా నా యీ మిత్రున్ని నరకంలో పడవేశాడు. మీరు ఆ నరకంలో ఉన్నవాడిని చూడాలనుకుంటున్నారా? ఆ స్వర్గవాసి నరకంలో తొంగి చూస్తాడు. ఆశ్చర్యంగా వాడిని పలకరిస్తాడు. ఇంకా ఇలా అంటాడు, "నీవూ నన్ను నరకంలో పడవేసేవాడివి. అల్లాహ్ నాపై దయచూపకపోతే ఈనాడు నేను నీతోపాటు నరకంలో పడి ఉండేవాడిని." (తైసీరుర్రహ్మాన్)

52. మీరు ప్రళయాన్ని, మరణానంతర జీవితాన్ని, విచారణను, ప్రతిఫలాలను, శిక్షలను విశ్వసిస్తారా? ఇది చాలా ఆశ్చర్యకరమైన విషయం. మేము మాత్రం దీన్ని విశ్వసించము. మేము వీటన్నిటినీ బుద్ధికందని విషయాలుగా, అసాధ్యంగా పరిగణిస్తున్నాము. అవిశ్వాసం, ధిక్కారం, అహంకారం వల్ల ఇలా అనటం జరిగేది. (తఫ్సీర్ ఇబ్నెకసీర్)

53. మనం చనిపోయిన తరువాత మట్టిగా మారిపోయిన తరువాత కుళ్ళికృశించిపోయిన తరువాత మళ్ళీ మనల్ని తిరిగి లేపి మనల్ని విచారించి మన కర్మలకు ప్రతిఫలం ఇవ్వడం జరుగుతుందా? (ఇబ్నెకసీర్)

58. ఆ తరువాత ఆ స్వర్గవాసి తన సహవాసులతో సంతోషం పట్టలేక ఇలా అంటాడు, "మిత్రులారా! మనం ఇహలోకంలో చావును రుచిచూశాము. దీని తరువాత మనకు ఇక్కడ మరి చావు రాదు. ఇది శాశ్వత జీవితం. దీని అనుగ్రహాలు శాశ్వతమైనవే. నిస్సందేహంగా ఒక విశ్వాసి యొక్క గొప్పసాఫల్యం అంటే ఇదే. అందువల్ల ప్రజలు తమ ప్రాపంచిక జీవితంలో దీన్ని గురించే కృషి చేస్తూ ఉండాలి.

60. స్వర్గాన్ని పొందడమే మహాగొప్ప సాఫల్యం. ఇది అల్లాహ్ అనుగ్రహాల్లోని గొప్ప అనుగ్రహం. ఇది కేవలం అదృష్టవంతులకే లభిస్తుంది. తూర్-52-19 యొక్క వ్యాఖ్యానంలో ఇలా ఉంది. "స్వర్గవాసులకు స్వర్గంలో మరణం సంభవించదు. స్వర్గవాసులు మాకు మళ్ళీ చావురాదా? మమ్మల్ని శిక్షించటం జరుగుతుందా?" అని తమ సందేహాన్ని వ్యక్తం చేసుకుంటారు. "ఇక్కడ మీకు చావు రాదు, మిమ్మల్ని శిక్షించటమూ జరుగదు" అని సమాధానం ఇవ్వడం జరుగుతుంది. (ఇబ్నెకసీర్)

61. "కృషి చేసేవారు దీన్ని గురించి ధన, ప్రాణాలకు తెగించి కృషి చేస్తారు. ఎందుకంటే ఇది వీరి కొరకు అవతరించబడిన అల్లాహ్ గ్రంథం. అసలు కృషి చేస్తే ఇటువంటి విషయాన్ని గురించే కృషి చేయాలి. దీనివల్ల పరలోకంలో గొప్ప సాఫల్యం, గొప్ప అనుగ్రహం ప్రాప్తమౌతాయి. (తఫ్సీర్ ఇబ్నెకసీర్)

## 62 - 113 వాక్యాల అనువాదం:

62 చెప్పండి, ఈ ఆతిథ్యం మంచిదా లేక రాకాసి జముడు చెట్టు ఆతిథ్యం మంచిదా? 63 మేము ఆ చెట్టును దుర్మార్గుల పాలిటి పరీక్షగా చేశాము. 64 అది నరకం అడుగుభాగం నుండి మొలిచే చెట్టు. 65 దాని మొగ్గలు షైతానుల తలలు మాదిరిగా ఉంటాయి. 66 నరకవాసులు వాటిని తింటారు. వాటితోనే కడుపు నింపుకుంటారు. 67 అంతేగాక, త్రాగటానికి వారికి సలసల కాగే నీరు ఇవ్వబడు తుంది. 68 ఆ తరువాత వారు మళ్లీ నరకాగ్ని వైపునకే తిరిగి తరిమివేయబడతారు. 69 తమ తాత ముత్తాతలు మార్గభ్రష్టులుగా చూసి నప్పటికీ, 70 వారి అడుగుజాడలలోనే అనుసరించిన వారు వీరే. 71 వాస్తవానికి వారికి పూర్వం కూడా చాలా మంది మార్గభ్రష్టులైపోయారు. 72 వారి వద్దకు మేము హెచ్చరించేవారిని పంపాము. 73 ఇక చూడండి హెచ్చరించే వారి పర్యవసానం ఏమయిందో, 74 అయితే అల్లాహ్ ప్రియభక్తులు తప్ప. 75 నూహ్ మమ్మల్ని

خَيْرٌ نُّزُلًا أَمْ شَجَرَةُ الزَّقُّومِ ۝ إِنَّا جَعَلْنَاهَا فِتْنَةً
لِّلظَّالِمِينَ ۝ إِنَّهَا شَجَرَةٌ تَخْرُجُ فِي أَصْلِ الْجَحِيمِ ۝
طَلْعُهَا كَأَنَّهُ رُءُوسُ الشَّيَاطِينِ ۝ فَإِنَّهُمْ
لَآكِلُونَ مِنْهَا فَمَالِئُونَ مِنْهَا الْبُطُونَ ۝ ثُمَّ إِنَّ لَهُمْ
عَلَيْهَا لَشَوْبًا مِّنْ حَمِيمٍ ۝ ثُمَّ إِنَّ مَرْجِعَهُمْ لَإِلَى
الْجَحِيمِ ۝ إِنَّهُمْ أَلْفَوْا آبَاءَهُمْ ضَالِّينَ ۝ فَهُمْ
عَلَىٰ آثَارِهِمْ يُهْرَعُونَ ۝ وَلَقَدْ ضَلَّ قَبْلَهُمْ أَكْثَرُ
الْأَوَّلِينَ ۝ وَلَقَدْ أَرْسَلْنَا فِيهِم مُّنذِرِينَ ۝ فَانظُرْ
كَيْفَ كَانَ عَاقِبَةُ الْمُنذَرِينَ ۝ إِلَّا عِبَادَ اللَّهِ
الْمُخْلَصِينَ ۝ وَلَقَدْ نَادَانَا نُوحٌ فَلَنِعْمَ الْمُجِيبُونَ ۝

వేడుకున్నాడు. కనుక చూడండి, మేము ఎంత మంచిగా
సమాధానం ఇచ్చేవారమో. 76 మేము అతనినీ, అతని
కుటుంబాన్నీ ఘోర విపత్తు నుండి కాపాడాము. 77 అతని
సంతతి మాత్రమే మిగిలి ఉండేలా చేశాము. 78 ఇంకా
తరువాతి తరాల వారిలో అతని పేరు ప్రతిష్ఠలు నిలిచి
ఉండేలా చేశాము. 79 సమస్త ప్రపంచ వాసులలో
నూహ్‌కు శాంతి కలుగుగాక! 80 మేము సత్కార్యం చేసే
వారికి ఇటువంటి ప్రతిఫలాన్నే ప్రసాదిస్తూ ఉంటాము.
81 నిస్సందేహంగా అతను మా ప్రియభక్తులలో ఒకడు,
82 తరువాత మేము రెండో వర్గాన్ని ముంచి వేశాము.
83 ఇబ్రాహీమ్, నూహ్ మార్గంలోనే నడిచేవాడు. 84
అతను తన ప్రభువు సాన్నిధ్యానికి నిర్మలమైన మనస్సుతో
వచ్చినప్పుడు, 85 తన తండ్రితోనూ, తనజాతి ప్రజల
తోనూ ఇలా అన్నాడు, "మీరు ఆరాధిస్తున్న ఈ వస్తువు
లేమిటి? 86 అల్లాహ్‌ను కాదని మీరు, మిథ్యా దైవాలను
కోరుకుంటున్నారా, 87 అసలు సకల లోకాల ప్రభువు
గురించి మీ అభిప్రాయం ఏమిటి?" 88 ఆ తరువాత
అతను తన దృష్టిని నక్షత్రాలవైపు చూచి, 89 వారితో
"నా ఆరోగ్యం సరిగా లేదు" అని అన్నాడు. 90 తరువాత
వారు అతనిని వదలిపెట్టి వెళ్ళిపోయారు. 91 వారు వెళ్ళిన
తరువాత అతను మెల్లగా వారి విగ్రహాల దగ్గరకు వెళ్ళి,
"మీరు తినరేమిటి? 92 అసలు మీకేమయింది, మీరు
మాట్లాడటం కూడా లేదే?" అని అడిగాడు. 93 ఆ
తరువాత అతను వాటిపై విరుచుకుపడి తన కుడి చేత్తో
వాటిని గట్టిగా కొట్టాడు. 94 వారు అతని వద్దకు
పరుగెత్తుకుంటూ వచ్చారు. 95 అప్పుడు అతను ఇలా
అన్నాడు, "స్వయంగా మీరే చెక్కుకున్న వస్తువులను
మీరు పూజిస్తారా? 96 వాస్తవానికి అల్లాహ్‌యే మిమ్మల్నీ,
మీరు తయారు చేసే వస్తువులనూ సృష్టించాడు." 97
వారు పరస్పరం ఇలా చెప్పుకున్నారు, "ఇతని కొరకు
ఒక భగభగ మండే అగ్ని గుండం తయారుచేసి, అందులో
విసరివేయండి." 98 వారు అతనికి వ్యతిరేకంగా ఒక
చర్య తీసుకోదలిచారు. కాని మేము వారినే శిక్షకు గురి
చేశాము. 99 ఇబ్రాహీమ్ ఇలా అన్నాడు: "నేను నా
ప్రభువు వైపునకు వెళుతున్నాను, ఆయనే నాకు మార్గం
చూపుతాడు. 100 ఓ నా ప్రభూ! నాకు శీలవంతుడైన
ఒక కుమారుణ్ణి ప్రసాదించు." 101 మేము అతనికి ఒక
సహనశీలుడైన కుమారుడు కలుగుతాడనే శుభవార్తను

وَنَجَّيْنٰهُ وَاَهْلَهٗ مِنَ الْكَرْبِ الْعَظِيْمِ ۝ وَجَعَلْنَا
ذُرِّيَّتَهٗ هُمُ الْبٰقِيْنَ ۝ وَتَرَكْنَا عَلَيْهِ فِي الْاٰخِرِيْنَ ۝
سَلٰمٌ عَلٰى نُوْحٍ فِي الْعٰلَمِيْنَ ۝ اِنَّا كَذٰلِكَ نَجْزِي الْمُحْسِنِيْنَ ۝
اِنَّهٗ مِنْ عِبَادِنَا الْمُؤْمِنِيْنَ ۝ ثُمَّ اَغْرَقْنَا
الْاٰخَرِيْنَ ۝ وَاِنَّ مِنْ شِيْعَتِهٖ لَاِبْرٰهِيْمَ ۝ اِذْ جَآءَ
رَبَّهٗ بِقَلْبٍ سَلِيْمٍ ۝ اِذْ قَالَ لِاَبِيْهِ وَقَوْمِهٖ مَاذَا
تَعْبُدُوْنَ ۝ اَئِفْكًا اٰلِهَةً دُوْنَ اللّٰهِ تُرِيْدُوْنَ ۝
فَمَا ظَنُّكُمْ بِرَبِّ الْعٰلَمِيْنَ ۝ فَنَظَرَ نَظْرَةً فِي النُّجُوْمِ ۝
فَقَالَ اِنِّيْ سَقِيْمٌ ۝ فَتَوَلَّوْا عَنْهُ مُدْبِرِيْنَ ۝ فَرَاغَ اِلٰٓى
اٰلِهَتِهِمْ فَقَالَ اَلَا تَاْكُلُوْنَ ۝ مَا لَكُمْ لَا تَنْطِقُوْنَ ۝
فَرَاغَ عَلَيْهِمْ ضَرْبًا بِالْيَمِيْنِ ۝ فَاَقْبَلُوْٓا اِلَيْهِ يَزِفُّوْنَ ۝
قَالَ اَتَعْبُدُوْنَ مَا تَنْحِتُوْنَ ۝ وَاللّٰهُ خَلَقَكُمْ وَمَا
تَعْمَلُوْنَ ۝ قَالُوا ابْنُوْا لَهٗ بُنْيَانًا فَاَلْقُوْهُ فِي الْجَحِيْمِ ۝
فَاَرَادُوْا بِهٖ كَيْدًا فَجَعَلْنٰهُمُ الْاَسْفَلِيْنَ ۝ وَقَالَ اِنِّيْ
ذَاهِبٌ اِلٰى رَبِّيْ سَيَهْدِيْنِ ۝ رَبِّ هَبْ لِيْ مِنَ
الصّٰلِحِيْنَ ۝ فَبَشَّرْنٰهُ بِغُلٰمٍ حَلِيْمٍ ۝ فَلَمَّا بَلَغَ
مَعَهُ السَّعْيَ قَالَ يٰبُنَيَّ اِنِّيْٓ اَرٰى فِي الْمَنَامِ اَنِّيْٓ
اَذْبَحُكَ فَانْظُرْ مَاذَا تَرٰى ؕ قَالَ يٰٓاَبَتِ افْعَلْ مَا تُؤْمَرُ

سَتَجِدُنِيٓ إِن شَآءَ ٱللَّهُ مِنَ ٱلصَّٰبِرِينَ ۝ فَلَمَّآ
أَسْلَمَا وَتَلَّهُۥ لِلْجَبِينِ ۝ وَنَٰدَيْنَٰهُ أَن يَٰٓإِبْرَٰهِيمُ ۝ قَدْ
صَدَّقْتَ ٱلرُّءْيَآ ۚ إِنَّا كَذَٰلِكَ نَجْزِى ٱلْمُحْسِنِينَ ۝
إِنَّ هَٰذَا لَهُوَ ٱلْبَلَٰٓؤُا۟ ٱلْمُبِينُ ۝ وَفَدَيْنَٰهُ بِذِبْحٍ
عَظِيمٍ ۝ وَتَرَكْنَا عَلَيْهِ فِى ٱلْءَاخِرِينَ ۝ سَلَٰمٌ عَلَىٰٓ
إِبْرَٰهِيمَ ۝ كَذَٰلِكَ نَجْزِى ٱلْمُحْسِنِينَ ۝ إِنَّهُۥ مِنْ
عِبَادِنَا ٱلْمُؤْمِنِينَ ۝ وَبَشَّرْنَٰهُ بِإِسْحَٰقَ نَبِيًّا مِّنَ
ٱلصَّٰلِحِينَ ۝ وَبَٰرَكْنَا عَلَيْهِ وَعَلَىٰٓ إِسْحَٰقَ ۚ وَمِن
ذُرِّيَّتِهِمَا مُحْسِنٌ وَظَالِمٌ لِّنَفْسِهِۦ مُبِينٌ ۝ وَلَقَدْ مَنَنَّا

అందజేశాము. 102 ఆ బాలుడు యుక్త వయస్సుకు చేరుకున్నప్పుడు ఇబ్రాహీమ్ అతనితో ఇలా అన్నాడు: "ఓ నా కుమారా! నేను నిన్ను 'జబహ్' (బలి) చేస్తున్నట్లుగా కలగన్నాను. నీ అభిప్రాయమేమిటో తెలుపు." అతను ఇలా అన్నాడు; "నాన్నగారూ! మీకు ఆజ్ఞాపించబడిన దానిని నెరవేర్చండి. అల్లాహ్ సంకల్పిస్తే మీరు నన్ను సహనశీలునిగా పొందుతారు." 103 చివరకు వారిద్దరూ సమ్మతించారు. తరువాత ఇబ్రాహీమ్ తన కుమారుణ్ణి నుదుటినై బోర్లా పరుండబెట్టాడు. 104 అప్పుడు మేము అతనికి పిలిచి ఇలా అన్నాము. "ఇబ్రాహీమ్! 105 నీవు కలను నిజం చేసి చూపించావు. సత్కార్యం చేసే వారికి మేము ఇలాంటి ప్రతిఫలాన్నే ప్రసాదిస్తాము. 106 నిస్సందేహంగా ఇది ఒక కఠిన పరీక్ష. 107 మేము ఒక పెద్ద ఖుర్బానీని పరిహారంగా చెల్లించి ఆ బాలుణ్ణి విడిపించుకున్నాము. 108 అతని కీర్తి ప్రతిష్ఠలు తరువాతి తరాల వారిలో శాశ్వతంగా నిలిచిపోయేలా చేశాము. 109 ఇబ్రాహీమ్‌పై శాంతికురియుగాక! 110 మేము సత్కార్యాలు చేసే వారికి ఇటువంటి ప్రతిఫలాన్నే ప్రసా దిస్తాము. 111 నిస్సందేహంగా అతను విశ్వసించిన మా విశ్వాసదాసులలోని ఒకడు. మేము అతనికి ఇస్హాఖ్‌ను గురించిన శుభవార్తను అందించాము. అతను సజ్జనుడైన దైవప్రవక్త. 112 అతనికి ఇస్హాఖ్‌కూ మేము శుభాలను ప్రసాదించాము. 113 ఇప్పుడు వారిద్దరి సంతతిలో ఒకడు సజ్జనుడైతే, మరొకడు ఆత్మ ద్రోహి.

## వాక్యాల సంబంధం:

గత వాక్యాల్లో ఏకదైవారాధకులు స్వర్గంలో ఉంటారనీ, సుఖభోగాల్లో తేలియాడుతూ ఉంటారని, అవిశ్వాసులు, విగ్రహారాధకులు నరకంలో ఉంటారని వ్యధాభరితమైన శిక్షకు గురిఅవుతారని పేర్కొనడం జరిగింది.

ఇప్పుడు ఈ వాక్యాల్లో నూహ్ (అ), ఇబ్రాహీమ్ (అ)ల వృత్తాంతాలను ప్రస్తావించడం జరిగింది. నూహ్ (అ) తన జాతివారికి కేవలం అల్లాహ్‌నే ఆరాధించమని, విగ్రహాలను ఆరాధించవద్దని, ఎందుకంటే విగ్రహాలు ఆరాధనకు అర్హులు కావని, ఇవి నిర్జీవరాళ్ళని హితబోధ చేశారు.

అదే విధంగా ఇబ్రాహీమ్ (అ) కూడా తన జాతివారిని అల్లాహ్‌నే ఆరాధించమని, విగ్రహారాధనను త్యజించమని, ఎందుకంటే ఈ విగ్రహాల్లో, మీ మొరలను, మీ కోరికలను ఆలకించే శక్తి లేదని, ఇవి బండరాళ్ళని, నిర్జీవులని, ఇవి చూడలేవని, మాట్లాడలేవని, చలనములేనివని బోధించారు.

అదే విధంగా అవిశ్వాసులు, బహుదైవారాధకులు దైవదూతలను అల్లాహ్ శక్తిసామర్థ్యాలలో భాగస్వాములుగా భావించేవారు. వారిలో కూడా దైవశక్తి ఉందని విశ్వసించే వారు. అల్లాహ్ (త) సూరే సాఫ్ఫాత్ ప్రారంభ వాక్యాల్లో దైవదూతలు అల్లాహ్ దాసులని, సేవలకులని, ఏ విధంగా సేవకులు యజమాని కాలేరో అదే విధంగా దైవదూతలు కూడా యజమానులు కాలేరు. వారివద్ద, వారి ఆధీనంలో ఏదీ లేదు. వారి వద్ద ఏదీ లేనప్పుడు వారు ఎవరికీ ఏం ఇవ్వగలరు? అని పేర్కొనడం జరిగింది.

దైవదూతలు అల్లాహ్ దాసులు, సేవకులు ఆయన సమక్షంలో పంక్తుల రూపంలో నిలుచున్నారు. కొంతమంది దైవదూతలు వినయవిధేయతలతో చేతులుకట్టుకొని, నిలుచున్నారు. కొంతమంది దైవదూతలు వంగి రుకూలో ఉన్నారు. కొంతమంది దైవదూతలు సజ్దాలోపడి ఉన్నారు. అల్లాహ్ ఆదేశాలను యధాతథంగా పాలిస్తూ ఉన్నారు. వీటన్నిటివల్ల దైవదూతలు దాసులుగా, సేవకులుగా గుర్తించబడుతున్నారు. ఆరాధ్యులుగా కాదు.

## 62-113 వాక్యాల వ్యాఖ్యానం:

62-70. స్వర్గంలో ప్రసాదించబడే ఈ గొప్ప అనుగ్రహాలు, కానుకలు, ఆతిథ్యం మంచిదా లేక నరకంలో ఇవ్వబడే రాకాసి జముడు చెట్టు మంచిదా? దాని ఆహారంలో చీము, నెత్తురు, కాగే నీరు కలసి ఉంటాయి. నరకవాసులు నిస్సహాయ స్థితిలో దాన్ని తింటారు. అది తిన్న వారికి విపరీతమైన బాధ కలుగుతుంది. అది అందవికారంగా ఉంటుంది. ఇబ్నె అబ్బాస్(ర) ఉల్లేఖన ప్రకారం ప్రవక్త (స) ఈ వాక్యాన్ని పఠించి అల్లాహ్‌కు భయపడవలసిన విధంగా భయపడండి. రాకాసి జముడు యొక్క ఒక్క చుక్క భూలోక సముద్రంలో పడితే సముద్రపు నీరంతా దుర్భరంగా, అపరిశుభ్రంగా ప్రజలకు ఎందుకూ పనికి రాకుండా పోతుంది. మరి దాన్ని తినేవారి సంగతేమిటో ఆలోచించండి? (ఇబ్నెమాజ) వారు తమ తాతముత్తాతలను వక్రమార్గంలో ఉన్నట్టు చూచి కూడా ఎలాంటి నిదర్శనాలు లేకుండా వారిని అనుసరించారు. అంధులై వారి అడుగుజాడలపై నడిచారు.

(తఫ్‌సీర్ ఇబ్నెకసీర్)

70. తిరస్కరించిన జాతుల వినాశనాల ప్రస్తావన రానే వచ్చింది. కనుక తిరస్కరించిన కొన్ని జాతులను గురించి, వారి ప్రవక్తలను గురించి ప్రస్తావించడం జరిగింది. (తైసీరుర్రహ్మాన్)

74-82. అంటే నూహ్ (అ)ను విశ్వసించినవారు. వీరిలో ఆయన కుటుంబానికి చెందినవారు కూడా ఉన్నారు. కొందరు వ్యాఖ్యాన కర్తలు వీరి సంఖ్య 80గా అభిప్రాయపడుతున్నారు. కాని ఆయన భార్య, ఒక కుమారుడు మాత్రం విశ్వసించలేదు. వీరు కూడా ఆ వరదలో కొట్టుకుపోయారు. అంటే మహాబీభత్సం సృష్టించే తుఫాన్. ఆ జాతి ఈ తుఫాన్‌లో కొట్టుకుపోయింది. (అహ్సనుల్‌బయాన్)

రెండవది ఇబ్రాహీమ్ (అ) వృత్తాంతం. ఇబ్రాహీమ్ (అ) ప్రజలను ఏకదైవారాధనా సందేశ ప్రచారం చేయడంలో నూహ్ (అ) మార్గాన్ని అనుసరించారు. ఇబ్రాహీమ్ (అ) విగ్రహారాధనకు, బహుదైవారాధనకు, అల్లాహ్‌కు సాటి కల్పించటానికి దూరంగా ఉండేవారు. ఎల్లప్పుడు నిర్మలమయిన మనస్సుతో అల్లాహ్‌ను ఆరాధించేవారు. అందువల్లే ఇబ్రాహీమ్ (అ) తన తండ్రిని, తన జాతివారిని విగ్రహారాధనకు దూరంగా ఉండమని వారించారు. అల్లాహ్‌ను వదలి ఇతరులను దైవాలుగా భావించరాదని హెచ్చరించారు. అల్లాహ్ తప్ప ఇతరులెవ్వరూ ఆరాధనకు అర్హులు కారని హితబోధ చేశారు. వ్యాఖ్యానకర్తల ప్రకారం ఇబ్రాహీమ్ జాతివారు నక్షత్రాలను, గ్రహాలను నమ్మేవారు. అందువల్లే ఇబ్రాహీమ్ (అ) నక్షత్రాల వైపు చూసి ఒకవేళ నేను మీవెంట ఉత్సవంలో పాల్గొంటే అస్వస్థతకు గురవుతానని తన జాతివారితో అన్నారు. ప్రజలు అతన్ని వదలి వెళ్ళిపోయారు. ఇబ్రాహీమ్ (అ) విగ్రహాల వద్దకు వెళ్ళారు. వాటిని ఎగతాళి చేస్తూ, మీరు ఆరాధనకు తగినవారే అయితే మీ ముందు ఇన్ని రకాల తినుబండారాలు ఉన్నాయి ఎందుకు తినరు అని ప్రశ్నించారు. విగ్రహాలు వాటిని తినలేదు, సమాధానం ఇవ్వనూలేదు. అప్పుడు ఇబ్రాహీమ్ (అ) విగ్రహాలతో ఇలా అన్నారు: ఓ విగ్రహాల్లారా! ఎందుకు సమాధానం ఇవ్వరు? అని అంటూ తన కుడి చేతిలో ఉన్న కొడవళితో కొట్టి వాటిని ముక్కలు ముక్కలుగా చేసివేశారు. విగ్రహారాధకులు సాయంత్రం తిరిగి వచ్చి విగ్రహాల స్థితి అంతా చూశారు. వెంటనే ఇబ్రాహీమ్ (అ) వద్దకు వెళ్ళారు. అతన్ని వివరాలు అడిగారు. ఇబ్రాహీమ్ (అ) వారితో మీరు తయారు చేసిన విగ్రహాలనే మీరు పూజిస్తున్నారు. వాస్తవంగా మిమ్మల్ని మీ విగ్రహాలను అల్లాహ్ సృష్టించాడు. అందువల్ల అల్లాహ్‌యే ఆరాధనకు అర్హుడు అని అన్నారు. (తైసీరుర్రహ్మాన్)

99-113. ఇబ్రాహీమ్ (అ) యొక్క ఈ సంఘటన బాబుల్ (ఇరాక్)లో జరిగింది. చివరికి ఇబ్రాహీమ్ (అ) ఇక్కడి నుండి షామ్ వెళ్ళిపోయారు. అక్కడకు వెళ్ళిన తరువాత సంతానం కోసం దుఆ చేశారు. (ఫత్‌హుల్‌ఖదీర్). కుమారుడు పెరిగి పెద్దవాడై వివేకవంతుడు అవుతాడనే శుభవార్త ఇవ్వబడింది. ఆ బిడ్డ యుక్తవయస్సుకు చేరుకున్నాడు. కొందరు ఆ బిడ్డవయస్సు 13 సంవత్సరాలు ఉండేదని వ్యాఖ్యానించారు.

ప్రవక్తల కలలు దైవాదేశాలు అవుతాయి. దాన్ని ఆచరించటం తప్పనిసరి. ఇబ్రాహీమ్ (అ) తనలా తన కుమారుడు కూడా దైవవిధేయుడా కాడా అని పరీక్షించడానికి కొడుకును సంప్రదించారు. ఇస్మాయీల్ (అ) తనను

జిబహ్ చేసేటప్పుడు తన ముఖాన్ని ముందు ఉంచరాదని సలహా ఇచ్చారు. తన ఒక్కగానొక్క కుమారున్ని వధించమని ఆదేశించబడింది. ఇది మహాకఠినమైన పరీక్ష. ఇందులో ఇబ్రాహీమ్ (అ) ఉత్తీర్ణులయ్యారు.

పైన పేర్కొన్న ఇబ్రాహీమ్ (అ) సంఘటన తరువాత మరో ఇస్హాఖ్ (అ) జన్మిస్తాడని, ఇంకా అతను ప్రవక్త అవుతాడని శుభవార్త ఇవ్వడం ద్వారా అంతకుముందు వధించమని ఆదేశించబడిన కుమారుడు ఇస్మాయీల్ అని తెలుస్తుంది. అప్పుడు ఇస్మాయీల్ ఒక్కరే ఉన్నారు. ఇస్హాఖ్ అతని తర్వాత జన్మించారు.

ఎవరిని వధించమని ఆదేశించబడింది అనే విషయంలో వ్యాఖ్యాకనకర్తల మధ్య అభిప్రాయభేదాలు ఉన్నాయి:

ఇమామ్ ఇబ్నెజరీర్ ఇస్హాఖ్ (అ)గా, ఇబ్నెకసీర్, ఇంకా చాలా మంది వ్యాఖ్యానకర్తలు ఇస్మాయీల్ (అ)గా అభిప్రాయపడుతున్నారు. అయితే ఇదేసరయైన అభిప్రాయం. ధార్మిక వ్యాఖ్యానకర్తలు, పండితులు, విద్వాంసులు ఇస్మాయీల్ (అ)గా అభిప్రాయపడుతున్నారు. ఈ అభిప్రాయమే సరైన సాక్ష్యాధారాలు కలిగి ఉంది. వీరిద్దరి సంతానం చాలా వ్యాప్తిచెందింది. చాలామంది ప్రవక్తలు, సందేశహరులు వీరిద్దరి సంతానం నుండే ఉద్భవించారు. యాఖూబ్ (అ), ఇస్హాఖ్ (అ) కుమారులు వీరి 12 మంది కుమారుల సంతానం బనీ ఇస్రాయీల్ యొక్క 12 వర్గాలుగా విడిపోయారు. వీరి ద్వారా బనీ ఇస్రాయీల్ జాతి వృద్ధి చెందింది. వ్యాప్తిచెందింది. చాలామంది ప్రవక్తలు వీరిలో నుండే ఉద్భవించారు.

ఇబ్రాహీమ్ (అ) యొక్క రెండవ కుమారుడు ఇస్మాయీల్ (అ) ద్వారా అరబ్బుల సంతతి వ్యాప్తి చెందింది. వీరిలో చివరి ప్రవక్త (స) ఉద్భవించారు. ఇంత గొప్ప ఇబ్రాహీమ్ (అ) వంశంలో పుట్టినప్పటికీ బహుదైవా రాధన,పాపకార్యాలు, అత్యాచారాలు మొదలైన వాటికి పాల్పడి తమ్ముతాము నరకానికి గురిచేసుకున్నారు. అంటే అల్లాహ్ వద్ద వంశానికి, కుటుంబానికి, పదవులకు ఎటువంటి ప్రాముఖ్యత లేదు. అల్లాహ్ వద్ద కేవలం విశ్వాసం, సత్కార్యాలకు మాత్రమే గౌరవస్థానం ఉంది.

యూదులు, క్రైస్తవులు మక్కా అవిశ్వాసులు ప్రవక్తల సంతానం అయినప్పటికీ అవిశ్వాసాన్ని, వక్రమార్గాన్ని, పాపకార్యాల్ని అనుసరించడం వల్ల నరకాగ్నికి గురయ్యారు. అల్లాహ్ వద్ద అందరూ సమానులే.

(అహ్సనుల్ బయాన్)

## 114 - 182 వాక్యాల అనువాదం:

114 మేము మూసాకు, హారూన్‌కూ మేలు చేకూర్చాము. 115 వారికీ వారి జాతి ప్రజలకూ మహా విపత్తు నుండి విముక్తి ప్రసాదించాము. 116 మేము వారికి సహాయం చేశాము. కనుకనే వారు అధిక్యతను పొందారు. 117 మేము వారిద్దరికి స్పష్టమైన గ్రంథాన్ని ప్రసాదించాము.118 మేము వారిద్దరికి రుజుమార్గం చూపాము. 119 తరువాతి తరాల వారిలో వారిని గురించిన మంచి ప్రస్తావన మిగిలేలా చేశాము. 120 మూసాపై, హారూన్‌పై శాంతి కురియుగాక! 121 మేము సత్కార్యాలు చేసేవారికి ఇటువంటి ప్రతిఫలాన్నే ఇస్తాము. 122 నిశ్చయంగా వారు మా ప్రత్యేక దాసులు. 123 నిశ్చయంగా ఇల్యాస్ కూడా మా సందేశహరులలో ఒకడు.

عَلٰى مُوْسٰى وَهٰرُوْنَ ﴿۱۱۴﴾ وَنَجَّيْنٰهُمَا وَقَوْمَهُمَا مِنَ
الْكَرْبِ الْعَظِيْمِ ﴿۱۱۵﴾ وَنَصَرْنٰهُمْ فَكَانُوْا هُمُ الْغٰلِبِيْنَ ﴿۱۱۶﴾ وَ
اٰتَيْنٰهُمَا الْكِتٰبَ الْمُسْتَبِيْنَ ﴿۱۱۷﴾ وَهَدَيْنٰهُمَا الصِّرَاطَ
الْمُسْتَقِيْمَ ﴿۱۱۸﴾ وَتَرَكْنَا عَلَيْهِمَا فِى الْاٰخِرِيْنَ ﴿۱۱۹﴾ سَلٰمٌ عَلٰى
مُوْسٰى وَهٰرُوْنَ ﴿۱۲۰﴾ اِنَّا كَذٰلِكَ نَجْزِى الْمُحْسِنِيْنَ ﴿۱۲۱﴾
اِنَّهُمَا مِنْ عِبَادِنَا الْمُؤْمِنِيْنَ ﴿۱۲۲﴾ وَاِنَّ اِلْيَاسَ لَمِنَ
الْمُرْسَلِيْنَ ﴿۱۲۳﴾

124 అతను తన జాతి వారితో "మీరు భయపడరా? అని అన్నప్పుడు, 125 మీరు 'బఅల్'ను ఆరాధిస్తూ , సృష్టికర్తలలోకెల్లా ఉత్తమ సృష్టికర్త అయిన అల్లాహ్‌ను వదిలివేశారా? 126 మీకూ, మీ తాతముత్తాతలకూ అల్లాహ్‌యే ప్రభువు." 127 కాని వారు అతన్ని తిరస్కరించారు. అందువల్లే వారు తప్పనిసరిగా శిక్ష కొరకు సమీకరించ బడతారు. 128 అయితే ప్రియదాసులు తప్ప. 129 మేము ఇల్యాస్ పేరు ప్రతిష్ఠలను తరువాతి తరాలలో నిలిచి ఉండేలా చేశాము. 130 ఇల్యాస్‌పై శాంతి కురియుగాక! 131 మేము సత్కార్యాలు చేసే వారికి ఇటువంటి ప్రతిఫలాన్నే ఇస్తాము. 132 నిస్సందేహంగా అతను విశ్వాసదాసులలో ఒకడు. 133 లూత్ కూడా దైవప్రవక్తలుగా నియమించి పంపబడిన వారిలో ఒకడు. 134 మేము అతనికీ, అతని కుటుంబంలోని వారికందరికీ విముక్తి ప్రసాదించాము, 135 ఒక వృద్ధురాలికి తప్ప; ఆమె, వెనుక ఉండిపోయిన వారితో ఉండిపోయింది. 136 ఆ తరువాత మిగతా వారందరినీ సర్వనాశనం చేశాము. 137 ఈనాడు మీరు రాత్రీపగలు వారి శిథిల ప్రదేశాల మీదుగానే నడుస్తూ ఉంటారు. 138 అయినా మీరు బుద్ధి ఉపయోగించరా? 139 యూనుస్ కూడా నిస్సందేహంగా దైవప్రవక్తలలోని వాడే. 140 అప్పుడు అతను నిండు పడవ వైపునకు పరుగెత్తాడు. 141 అక్కడ చీటీలో పాల్గొన్నాడు, కాని ఓడిపోయాడు. 142 చివరకు అతనిని చేప మ్రింగివేసింది. అతను దూషించబడ్డాడు. 143 అప్పుడు అతను దైవాన్ని స్మరించి ఉండకపోతే ప్రళయ దినం వరకు ఆ చేప కడుపులోనే ఉండిపోయే వాడు. 144 చివరకు మేము అతనిని తీవ్ర అనారోగ్య స్థితిలో ఒక తీరమైదానంపై పడవేశాము. 145 అతని మీద ఒక తీగల చెట్టును మొలిపించాము. 146 ఆ తరువాత మేము అతన్ని లక్ష కు గల ప్రజల వద్దకు పంపాము. 147 వారు విశ్వసించారు. 148 మేము ఒక నిర్ణీత కాలం వరకు వారు జీవితాన్ని ప్రసాదించాము. 149 వారినిలా అడుగు; నీ ప్రభువునకు కూతుళ్ళున్నూ వారికి కొడుకులా? 150 మేము నిజంగా దైవదూతలను స్త్రీలుగానే సృష్టించామా? వారు తమ కళ్ళతో చూసిన విషయాన్నే పలుకుతున్నారా? 151 గుర్తుంచుకోండి, వారే వారే స్వయంగా కల్పించి అల్లాహ్ సంతానవంతుడు అని

اِذْ قَالَ لِقَوْمِهٖۤ اَلَا تَتَّقُوْنَ ۝ اَتَدْعُوْنَ
بَعْلًا وَّتَذَرُوْنَ اَحْسَنَ الْخَالِقِيْنَ ۝ اللّٰهَ رَبَّكُمْ وَ
رَبَّ اٰبَآئِكُمُ الْاَوَّلِيْنَ ۝ فَكَذَّبُوْهُ فَاِنَّهُمْ لَمُحْضَرُوْنَ ۝
اِلَّا عِبَادَ اللّٰهِ الْمُخْلَصِيْنَ ۝ وَتَرَكْنَا عَلَيْهِ فِى الْاٰخِرِيْنَ ۝
سَلٰمٌ عَلٰۤى اِلْ يَاسِيْنَ ۝ اِنَّا كَذٰلِكَ نَجْزِى الْمُحْسِنِيْنَ ۝
اِنَّهٗ مِنْ عِبَادِنَا الْمُؤْمِنِيْنَ ۝ وَاِنَّ لُوْطًا لَّمِنَ
الْمُرْسَلِيْنَ ۝ اِذْ نَجَّيْنٰهُ وَاَهْلَهٗۤ اَجْمَعِيْنَ ۝ اِلَّا عَجُوْزًا
فِى الْغٰبِرِيْنَ ۝ ثُمَّ دَمَّرْنَا الْاٰخَرِيْنَ ۝ وَاِنَّكُمْ لَتَمُرُّوْنَ
عَلَيْهِمْ مُّصْبِحِيْنَ ۝ وَبِالَّيْلِ اَفَلَا تَعْقِلُوْنَ ۝ وَاِنَّ
يُوْنُسَ لَمِنَ الْمُرْسَلِيْنَ ۝ اِذْ اَبَقَ اِلَى الْفُلْكِ الْمَشْحُوْنِ ۝
فَسَاهَمَ فَكَانَ مِنَ الْمُدْحَضِيْنَ ۝ فَالْتَقَمَهُ الْحُوْتُ
وَهُوَ مُلِيْمٌ ۝ فَلَوْلَاۤ اَنَّهٗ كَانَ مِنَ الْمُسَبِّحِيْنَ ۝ لَلَبِثَ
فِىْ بَطْنِهٖۤ اِلٰى يَوْمِ يُبْعَثُوْنَ ۝ فَنَبَذْنٰهُ بِالْعَرَآءِ وَهُوَ
سَقِيْمٌ ۝ وَاَنْۢبَتْنَا عَلَيْهِ شَجَرَةً مِّنْ يَّقْطِيْنٍ ۝ وَ
اَرْسَلْنٰهُ اِلٰى مِائَةِ اَلْفٍ اَوْ يَزِيْدُوْنَ ۝ فَاٰمَنُوْا
فَمَتَّعْنٰهُمْ اِلٰى حِيْنٍ ۝ فَاسْتَفْتِهِمْ اَلِرَبِّكَ الْبَنَاتُ
وَلَهُمُ الْبَنُوْنَ ۝ اَمْ خَلَقْنَا الْمَلٰٓئِكَةَ اِنَاثًا وَّهُمْ
شٰهِدُوْنَ ۝ اَلَاۤ اِنَّهُمْ مِّنْ اِفْكِهِمْ لَيَقُوْلُوْنَ ۝

وَلَدَ اللّٰهُ وَاِنَّهُمْ لَكٰذِبُوْنَ ﴿152﴾ اَصْطَفَى الْبَنَاتِ
عَلَى الْبَنِيْنَ ﴿153﴾ مَا لَكُمْ كَيْفَ تَحْكُمُوْنَ ﴿154﴾ اَفَلَا تَذَكَّرُوْنَ ﴿155﴾
اَمْ لَكُمْ سُلْطٰنٌ مُّبِيْنٌ ﴿156﴾ فَاْتُوْا بِكِتٰبِكُمْ اِنْ كُنْتُمْ صٰدِقِيْنَ ﴿157﴾
وَجَعَلُوْا بَيْنَهٗ وَبَيْنَ الْجِنَّةِ نَسَبًا وَلَقَدْ عَلِمَتِ الْجِنَّةُ
اِنَّهُمْ لَمُحْضَرُوْنَ ﴿158﴾ سُبْحٰنَ اللّٰهِ عَمَّا يَصِفُوْنَ ﴿159﴾ اِلَّا عِبَادَ
اللّٰهِ الْمُخْلَصِيْنَ ﴿160﴾ فَاِنَّكُمْ وَمَا تَعْبُدُوْنَ ﴿161﴾ مَآ اَنْتُمْ
عَلَيْهِ بِفٰتِنِيْنَ ﴿162﴾ اِلَّا مَنْ هُوَ صَالِ الْجَحِيْمِ ﴿163﴾ وَمَا مِنَّآ
اِلَّا لَهٗ مَقَامٌ مَّعْلُوْمٌ ﴿164﴾ وَّاِنَّا لَنَحْنُ الصَّآفُّوْنَ ﴿165﴾ وَاِنَّا
لَنَحْنُ الْمُسَبِّحُوْنَ ﴿166﴾ وَاِنْ كَانُوْا لَيَقُوْلُوْنَ ﴿167﴾ لَوْ اَنَّ عِنْدَنَا
ذِكْرًا مِّنَ الْاَوَّلِيْنَ ﴿168﴾ لَكُنَّا عِبَادَ اللّٰهِ الْمُخْلَصِيْنَ ﴿169﴾
فَكَفَرُوْا بِهٖ فَسَوْفَ يَعْلَمُوْنَ ﴿170﴾ وَلَقَدْ سَبَقَتْ كَلِمَتُنَا
لِعِبَادِنَا الْمُرْسَلِيْنَ ﴿171﴾ اِنَّهُمْ لَهُمُ الْمَنْصُوْرُوْنَ ﴿172﴾ وَاِنَّ
جُنْدَنَا لَهُمُ الْغٰلِبُوْنَ ﴿173﴾ فَتَوَلَّ عَنْهُمْ حَتّٰى حِيْنٍ ﴿174﴾ وَّ
اَبْصِرْهُمْ فَسَوْفَ يُبْصِرُوْنَ ﴿175﴾ اَفَبِعَذَابِنَا يَسْتَعْجِلُوْنَ ﴿176﴾
فَاِذَا نَزَلَ بِسَاحَتِهِمْ فَسَآءَ صَبَاحُ الْمُنْذَرِيْنَ ﴿177﴾ وَتَوَلَّ
عَنْهُمْ حَتّٰى حِيْنٍ ﴿178﴾ وَّاَبْصِرْ فَسَوْفَ يُبْصِرُوْنَ ﴿179﴾
سُبْحٰنَ رَبِّكَ رَبِّ الْعِزَّةِ عَمَّا يَصِفُوْنَ ﴿180﴾ وَسَلٰمٌ
عَلَى الْمُرْسَلِيْنَ ﴿181﴾ وَالْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعٰلَمِيْنَ ﴿182﴾

అంటున్నారు. 152 వాస్తవంగా వారే అసత్యవాదులు. 153
అల్లాహ్ తన కొరకు కొడుకులకు బదులుగా కూతుళ్ళను
కోరుకున్నాడా? 154 మీకు ఏమయింది, ఎటువంటి
నిర్ణయం తీసుకుంటున్నారు? 155 మీకు స్పృహ లేదా?
156 లేక మీరు చెబుతున్న ఈ మాటలకు మీ వద్ద స్పష్టమైన
నిదర్శనం ఏదైనా ఉంటే, 157 మీరు సత్యవంతులే
అయితే మీ గ్రంథాన్ని తీసుకురండి. 158 వారు అల్లాహ్‌కూ,
దైవదూతలకూ మధ్య రక్త సంబంధాన్ని కల్పించారు.
వాస్తవానికి వారు నేరస్తులుగా ప్రవేశపెట్టబడేవారని
దైవదూతలకు బాగా తెలుసు. 159 "ఆయన ప్రత్యేక
దాసులు తప్ప, 160 ఇతరులు తనకు అంటగట్టే
గుణగణాలనుండి అల్లాహ్ పరిశుద్ధుడు. 161 కనుక మీరూ
మీ ఈ దైవాలూ 162 అల్లాహ్ నుండి ఎవరినీ మళ్లించలేరు.
163 భగభగమండే నరకాగ్నిలో కాలిపోనున్న వాణ్ణి తప్ప.
164 మా పరిస్థితి ఇది: మాలో ప్రతి ఒక్కరికీ ఒక స్థానం
అంటూ నిర్ణయమై ఉన్నది. 165 మేము పంక్తులు తీరి
ఉండే సేవకులం, 166 మేము స్తోత్రం చేస్తూ ఉండే
వాళ్ళం." 167 వారు ఇంతకు పూర్వం ఇలా అంటూ ఉండే
వారు, 168 "పూర్వపు జాతులకు లభించిన 'గ్రంథం' మా
వద్ద ఉండినట్లయితే, మేము నిజమైన అల్లాహ్ ప్రియభక్తు
లమై ఉండేవారము." 169 కాని వారు దానిని నిరాకరిం
చారు. 170 ఇక త్వరలోనే వారికి తెలిసిపోతుంది. 171
మేము పంపిన మాదాసులకు మేము ఇది వరకే వాగ్దానం
చేసి ఉన్నాము, 172 తప్పకుండా వారికి సహాయం
చేయబడుతుందనీ, 173 మా సైన్యమే ఆధిక్యం వహించి తీరుతుందనీ. 174 కనుక ప్రవక్తా! కొంతకాలం వరకు,
వారిని వారి స్థితిలోనే వదలిపెట్టి, నిరీక్షిస్తూ ఉండు. 175 త్వరలోనే స్వయంగా వారు కూడా చూస్తారు. 176 వారు
మా శిక్ష రాకకోసం తొందర పెడుతున్నారా? 177 ఆ శిక్ష వారి ఇంటి ప్రాంగణంలో దిగేరోజున హెచ్చరించబడిన
వారికి అత్యంత కఠినంగా ఉంటుంది. 178 కనుక కొంతకాలంపాటు వారిని వారి మానాన వదలి వేసి చూస్తూ
ఉండు, 179 త్వరలోనే స్వయంగా వారు కూడా చూస్తారు. 180 - నీ ప్రభువు పరిశుద్ధుడు, గొప్ప గౌరవోన్నతులు
కలవాడు, వారు కల్పిస్తున్న అన్ని విషయాలకూ అతీతుడు. 181 దైవప్రవక్తలపై శాంతికురియుగాక. 182 సకల
లోకాల ప్రభువే సకల స్తోత్రాలకు అర్హుడు.

## వాక్యాల సంబంధం:

గత వాక్యాల్లో నూహ్ (అ), ఇబ్రాహీమ్ (అ), ఇస్మాయీల్ (అ)ల గురించి ప్రస్తావించబడింది. ఇప్పుడు ఈ వాక్యాల్లో మూసా (అ), హారూన్ (అ), యూనుస్(అ), లూత్ (అ)ల గురించి ప్రస్తావించడం జరిగింది. అయితే చివరగా ప్రవక్తలకూ, విశ్వాసులకే విజయం ప్రాప్తమవుతుందని అవిశ్వాసులు, బహుదైవారాధకులు ఇహలోకంలో, పరలోకంలో అపజయం పాలౌతారని ఘోర అవమానానికి గురవుతారని పేర్కొనడం జరిగింది.

## 114-182 వాక్యాల వ్యాఖ్యానం:

114. అల్లాహ్ (త) మూసా (అ) మరియు హారూన్ (అ)లకు కూడా గొప్ప ఉపకారం చేశాడు. వీరికి తౌరాతు వంటి గొప్ప గ్రంథాన్ని ప్రసాదించాడు. దానిలో దైవాదేశాలు స్పష్టంగా విశదపరచి ఉన్నాయి. అల్లాహ్ (త) మూసా (అ)కు హారూన్ (అ)కు రుజుమార్గం ప్రసాదించాడు. ఇది దైవప్రవక్తల రుజుమార్గం. వీరిద్దరి పేరు ప్రఖ్యాతలను రాబోయే జాతుల్లో వ్యాపింపజేశాడు. యూదులు, క్రైస్తవులు, ముస్లిములు అందరూ వీరిని గౌరవభావంతో పేర్కొంటారు. ఇంకా వీరి కారుణ్యం, శాంతి కొరకు అల్లాహ్‌ను ప్రార్థిస్తారు. (తైసీరుర్రహ్మాన్)

123. వీరు హారూన్ (అ) సంతతిలోని ఒక ఇస్రాయీలీ ప్రవక్త. వీరిని 'బఅల్ బక్' అనే ప్రాంతానికి పంపడం జరిగింది. కొందరు ఇతన్ని పంపబడిన ప్రాంతం 'సామిర్రా'గా అభిప్రాయపడుతున్నారు. ఈ ప్రాంతం పలస్తీన్ పడమర మధ్యభాగంలో ఉంది. ఇక్కడి ప్రజలు 'బఅల్' అనే విగ్రహాన్ని పూజించేవారు. మరికొందరు ఒక స్త్రీ పేరుగా దీన్ని వ్యాఖ్యానించారు. (అహ్సనుల్‌బయాన్)

133. ఆరవ సంఘటన లూత్ (అ)ది. వీరు కూడా దైవప్రవక్తలే. వీరు కూడా తనజాతి వారిని ఏకదైవారాధన వైపు ఆహ్వానించారు. ఇంకా వారిని పాపకార్యాల నుండి, భయంకర పాపకార్యమైన స్వలింగ సంపర్కం నుండి కఠినంగా వారించారు. కాని అతని జాతివారు ఏమాత్రం స్పందించలేదు. అప్పుడు అల్లాహ్ (త) ఆ పాపాత్ములందరినీ హతమార్చాడు. వారి పట్టణాలను తలక్రిందులుగా చేసివేశాడు. అయితే అల్లాహ్ (త) లూత్ (అ)ను, విశ్వాసులను రక్షించాడు. లూత్ (అ) భార్య పాపాత్ములతో ఉండిపోయింది. ఆమె కూడా వారితోపాటు హతమార్చబడింది. (తైసీరుర్రహ్మాన్)

137-138. మీరు అటువైపు నుండి ఎల్లప్పుడూ వస్తూపోతూ ఉంటారని అల్లాహ్ (త) గుర్తు చేశాడు. అల్లాహ్ (త) వారి అకృత్యాల కారణంగా, పాపకార్యాల కారణంగా, నీచకార్యాల కారణంగా వారిని దైవశిక్షకు గురిచేశాడు. ఆ ప్రాంతాన్ని అపరిశుద్ధ జలసంధిగా మార్చివేశాడు. ప్రవక్తలను తిరస్కరించినవారికి ఇదే గతిపడుతుంది. వివేకవంతులు గుణపాఠం నేర్చుకోడానికి ఈ సంఘటన ఒక్కటే చాలు. (తఫ్సీర్ ఇబ్నెకసీర్)

139. యూనుస్ (అ) ఇరాఖ్ దేశంలో గల నేన్వా అనే ప్రాంతానికి ప్రవక్తగా పంపబడ్డారు. ఇక్కడి ప్రజలు బనీ ఇస్రాయీల్‌కు చెందిన లక్షమందిని బందీలుగా చేసుకున్నారు. వీరిని సన్మార్గంలోనికి తిరిగి తెచ్చేందుకు అల్లాహ్(త) యూనుస్(అ)ను వీరివైపునకు పంపాడు. కాని ఈ జాతి ప్రజలు ఆయన్ని స్వీకరించలేదు, విశ్వసించనూలేదు. చివరికి యూనుస్ (అ) మీరు తప్పకుండా దైవశిక్షకు గురవుతారని హెచ్చరించారు. దైవశిక్ష అవతరించడంలో ఆలస్యం అయింది. అప్పుడు యూనుస్ (అ) అల్లాహ్ అనుమతి లేకుండానే అక్కడి నుండి వెళ్ళిపోయారు. సముద్రం ఒడ్డుకు వెళ్ళి అక్కడ ఒక నావలో ప్రయాణమయ్యారు. యజమాని అనుమతి లేకుండా పారిపోయిన సేవకునిలా అయిపోయారు. ఎందుకంటే యూనుస్ (అ) అల్లాహ్ అనుమతి లేనిదే తన జాతిని వదలి పారిపోయారు. నావ ప్రయాణీకులతో, సామాన్లతో నిండి ఉంది. నావ సముద్రపు అలలలో చిక్కుకుంది. అకస్మాత్తుగా నిలిచిపోయింది. దాని బరువు తగ్గించడానికి ఒకరు లేక ఇద్దరిని నావ నుండి విసరివేసే ఆలోచన తట్టింది. దీనివల్ల ఇతర ప్రయాణీకుల ప్రాణాలు దక్కుతాయి అని భావించారు. కాని దీనికి ఎవరూ సిద్ధపడలేదు. అందువల్ల చీటీలు వేయడం తప్పనిసరి అయింది. అందులో యూనుస్(అ) పేరు వచ్చింది. చేసేది లేక సముద్రంలో దూకవలసి వచ్చింది. అటు అల్లాహ్ (త) ఒక పెద్ద చేపను యూనుస్ (అ)ను మింగమని ఆదేశించాడు. ఈ విధంగా యూనుస్(అ) చేప కడుపులో వెళ్ళిపోయారు. (అహ్సనుల్ బయాన్)

143. యూనుస్ (అ) ఈ పరీక్షకు ముందు అధికంగా నమాజులు చేసేవారు. ఎల్లప్పుడూ అల్లాహ్ స్తోత్రాన్ని కొనియాడేవారు. దైవారాధనలో, ప్రార్థనలో కాలం గడిపేవారు. అందువల్లే అల్లాహ్ (త) ఆయన్ను కనికరించాడు. అతనికి తనను ప్రార్థించే విధానాన్ని తెలిపాడు. యూనుస్ (అ) దాని ద్వారా అల్లాహ్‌ను ప్రార్థించారు. చివరికి చేప అతన్ని ఒడ్డుకు చేర్చి వేసింది. లేకుంటే ప్రళయం వరకు చేప కడుపులో ఉండేవారు. చేప కడుపులో ఉండటం

వల్ల యూనుస్ (అ) అస్వస్థతకు గురయ్యారు. యూనుస్ (అ) రక్షణకు అల్లాహ్ (త) ఒక వృక్షాన్ని సృష్టించాడు. యూనుస్ దాని నీడలోనికి వచ్చి చేరారు. అతను ఎండ నుండి, కీటకాల నుండి రక్షణ పొందారు. అప్పుడు అల్లాహ్ (త) పాలు ఇచ్చే ఒక జింకను సృష్టించాడు. అది ఉదయం సాయంత్రం అతనికి పాలు త్రాపించటానికి వస్తూపోయేది. చివరికి అతను పూర్తి ఆరోగ్యంగా తయారయ్యారు. ఆ తరువాత తన జాతివారి వద్దకు తిరిగి వెళ్ళారు. అప్పటికి ఆ జాతివారందరూ ముస్లిములై ఉన్నారు. యూనుస్ (అ) వెళ్ళిపోయిన తర్వాత వీరందరూ పశ్చాత్తాపం చెందారు. ఫలితంగా అల్లాహ్ (త) వారిపై నుండి దైవశిక్షను తొలగించివేశాడు. (తైసీరుర్రహ్మాన్)

149. అంటే వీరు దైవదూతలను అల్లాహ్ కుమార్తెలుగా భావిస్తున్నారు. మేము దైవదూతలను సృష్టించినప్పుడు వీరు అక్కడ ఉన్నారా? దైవదూతల్లో స్త్రీల లక్షణాలు ఏమైనా వీరు చూశారా? (అహ్సనుల్ బయాన్)

164-166. అంటే దైవదూతలు కూడా అల్లాహ్ సృష్టితాలే. ఆయన దాసులే. ఎల్లప్పుడు అల్లాహ్ ఆరాధనలో నిమగ్నమై ఆయన్ని కొనియాడుతూ ఉంటారు. విగ్రహారాధకులు భావించినట్లు వారు అల్లాహ్ కుమార్తెలు కారు. (అహ్సనుల్ బయాన్)

176. మక్కా అవిశ్వాసులు గర్వాహంకారాలతో విర్రవీగుతూ నీవు హెచ్చరిస్తూ ఉన్న ఆ దైవశిక్ష ఎప్పుడు వస్తుంది అని ప్రవక్త (స)ను తలబిరుసుతనంగా ప్రశ్నించేవారు. దానికి అల్లాహ్ (త) మా శిక్షను గురించి తొందరపెడుతున్న వీరు ఎంత అమాయకులని అయితే మా శిక్ష వచ్చిన తర్వాత వారికి పట్టే దుస్థితి చాలా భయంకరంగా ఉంటుందని, వినాశనం వారిని అన్ని వైపుల నుండి చుట్టుముట్టుతుందని హెచ్చరించాడు.

అనస్ (ర) ఇలా ఉల్లేఖించారు: "ప్రవక్త (స) ఖైబర్‌ని చుట్టుముట్టారు. యూదులు ముస్లిముల సైన్యాన్ని చూచి హాహాకారాలు చేయసాగారు. అప్పుడు ప్రవక్త (స) ఇలా అన్నారు: "ఈనాడు ఖైబర్ నాశనం అయ్యే దినం వచ్చేసింది. మేము దాడి చేసిన వారి గతి చాలా తీవ్రంగా ఉంటుంది. (బుఖారి, ముస్లిం), (తైసీరుర్రహ్మాన్)

# సూరహ్ సాద్ పరిచయం

ఈ సూరా మక్కాలో అవతరించింది. ఇందులో 188 వాక్యాలు, 5 రుకూలు ఉన్నాయి. ఒకసారి అబూతాలిబ్ అస్వస్థతకు గురయ్యారు. ఇది అతని అంతిమ ఘడియగా అందరూ గుర్తించారు. అందరూ తమ నాయకుడ్ని పరామర్శించడానికి వెళ్ళారు. వారికి ముహమ్మద్ (స)కు మధ్య ఉన్న వివాదాన్ని పరిష్కరిస్తారని ఆశించారు. దీన్ని అందరూ ఆమోదించారు. 25 మంది ఖురైష్ నాయకులు అబూజహల్, అబూసుఫియాన్, ఉమయ్య బిన్ ఖల్ఫ్, ఆస్ బిన్ వాయిల్, అస్వద్ బిన్ ముత్తలిబ్, ఉఖ్బ బిన్ అబీముయీత్, ఉతబ, షీబ అందరూ పాల్గొన్నారు. అబూతాలిబ్ వద్దకు వెళ్ళారు. ముహమ్మద్ (స)కు వ్యతిరేకంగా ఫిర్యాదులు చేశారు. మమ్మల్ని, మా విగ్రహాల్ని ఏమీ అనకూడదని ముహమ్మద్(స)కు నచ్చజెప్పమని చెప్పారు. దీన్ని గురించి ఒక ఒప్పందం కుదర్చమని విన్నవించుకున్నారు.

అబూతాలిబ్ ముహమ్మద్ (స)ను పిలిపించారు. ఈ తగాదాలు అంతం చేయమని సలహా ఇచ్చారు. దానికి ముహమ్మద్ (స) నేను తెలుపుతున్న వచనాన్ని గనుక వారు స్వీకరిస్తే ఎటువంటి తగాదాలు ఉండవని, అని అన్నారు. దానికి అబూతాలిబ్ అది ఏ వచనం అని అన్నారు. 'లాయిలాహ ఇల్లల్లాహ్' అని అన్నారు.

అంటే అవిశ్వాసుల వద్ద ఈ వచనాన్ని తిరస్కరించేందుకు మరో కారణం అంటూ ఏదీ లేదు. పక్షపాతం, అహంకారం, గర్వం తప్ప. వారు తమలాంటి ఒక వ్యక్తిని దైవప్రవక్తగా స్వీకరించడానికి సిద్ధం కాలేదు.

ఈ సూరాలో 9 మంది ప్రవక్తల గురించి పేర్కొనడం జరిగింది. చివరగా ఆదమ్-ఇబ్లీస్‌ల వృత్తాంతాన్ని పేర్కొనడం జరిగింది. ఎందుకంటే ఇబ్లీస్ కూడా అహంకారం వల్లే విధేయత చూపలేదు. ధిక్కారానికి గురయ్యాడు. ఈర్ష్యకు గురయ్యాడు. ఇబ్లీస్ చివరి నివాసం నరకం ఎలా అవుతుందో అదే విధంగా అవిశ్వాసుల చివరి నివాసం కూడా నరకమే అవుతుంది. అని పేర్కొనడం జరిగింది.

## 1-26 వాక్యాల అనువాదం:

అనంత కృపాశీలుడు అపారకరుణామయుడు అయిన అల్లాహ్ పేరుతో

1 సాద్. హితోపదేశాలతో నిండి ఉన్న ఖుర్ఆన్ సాక్షిగా! 2 వాస్తవం ఏమిటంటే విశ్వసించటానికి తిరస్కరించిన ఈ ప్రజలే దురహంకారులు, పరమమూర్ఖులు, 3 వారికి పూర్వం మేము ఇటువంటి జాతులను ఎన్నింటినో నాశనం చేశాము. అప్పుడు వారు హాహాకారాలు చేశారు. కాని అది ఎంతమాత్రం తప్పించుకునే సమయం కాకుండా పోయింది. 4 హెచ్చరించే వాడొకడు స్వయంగా తమనుండే వచ్చాడని వారు ఆశ్చర్యపడ్డారు. సత్యతిరస్కారులు ఇలా అనసాగారు, "ఇతడు మంత్రవాది, అసత్యవాది. 5 అనేక దైవాల స్థానంలో కేవలం ఒకే ఒక్క దైవాన్ని నిలబెట్టాడేమిటి? ఇది ఎంతో విచిత్రంగా ఉందే." 6 జాతి నాయకులు ఇలా అంటూ వెళ్ళిపోయారు, "పదండి మీ దైవాల ఆరాధన పట్ల స్థిరంగా ఉండండి. ఈ విషయం ఒక ప్రయోజనం కోరి చెప్పబడుతోంది. 7 ఈ విషయాన్ని మేము ఇటీవలి కాలపు సమాజంలో ఎవరినోటా వినలేదు. ఇది కల్పిత విషయం తప్ప మరేమీ కాదు. మన అందరిలోనూ కేవలం ఇతడొక్కడే అర్హుడా ఇతని మీదనే అల్లాహ్ యొక్క 'హితోపదేశం' అవతరించటానికి?" 8 అసలు విషయం ఏమిటంటే, వారు నా 'జిక్ర్' గురించి అనుమానం చెందారు. వారు నా శిక్షను రుచి చూడలేదు కాబట్టి ఈ మాటలన్నీ అంటున్నారు. 9 ప్రాబల్య కలవాడు, ప్రదాత అయిన నీ ప్రభువు కారుణ్య నిధులు వారి అధీనంలో ఉన్నాయా? 10 ఆకాశాలకూ, భూమికీ, రెంటికీ మధ్య ఉన్న వాటికే వారు యజమానులా? అలా అయితే, ప్రాపంచిక సాధనాల శిఖరాలకు చేరి చూడమనండి. 11 ఇది వర్గాలలోని ఒక చిన్న వర్గం మాత్రమే. ఇదే స్థలంలో అది పరాజయం పాలుకానున్నది. 12 వీరికి పూర్వం నూహ్ జాతివారు, ఆద్ జాతివారు, మేకుల ఫిరౌన్, సమూద్ జాతివారు, లూత్ జాతివారు, 'అయికా' వారు తిరస్కరించి ఉన్నారు. వారూ వర్గాలే. 13 వాటిలో ప్రతి వర్గమూ దైవసందేశహరులు అసత్యవాదులని తిరస్కరించింది. 14 నా శిక్ష వారికి సరిగ్గా అతికిపోయింది. 15 వీరు కూడా కేవలం ఒక్క ప్రేలుడు కోసమే ఎదురు చూస్తున్నారు. ఆ తరువాత మరొక ప్రేలుడేదీ సంభవించదు. 16 వారు, "మా ప్రభూ! తీర్పు దినానికి ముందే మా భాగం మాకు తొందరగా ఇచ్చివెయ్యి" అని అంటున్నారు. 17 ఓ ప్రవక్తా! వారి

بسم الله الرحمن الرحيم ۝

ص والقرآن ذي الذكر ۝١ بل الذين كفروا في
عزة وشقاق ۝٢ كم أهلكنا من قبلهم من قرن
فنادوا ولات حين مناص ۝٣ وعجبوا أن جاءهم
منذر منهم وقال الكافرون هذا ساحر كذاب ۝٤
أجعل الآلهة إلها واحدا إن هذا لشيء عجاب ۝٥
وانطلق الملأ منهم أن امشوا واصبروا على آلهتكم
إن هذا لشيء يراد ۝٦ ما سمعنا بهذا في الملة
الآخرة إن هذا إلا اختلاق ۝٧ أأنزل عليه الذكر
من بيننا بل هم في شك من ذكري بل لما
يذوقوا عذاب ۝٨ أم عندهم خزائن رحمة ربك
العزيز الوهاب ۝٩ أم لهم ملك السماوات والأرض وما
بينهما فليرتقوا في الأسباب ۝١٠ جند ما هنالك
مهزوم من الأحزاب ۝١١ كذبت قبلهم قوم نوح وعاد
وفرعون ذو الأوتاد ۝١٢ وثمود وقوم لوط وأصحاب
الأيكة أولئك الأحزاب ۝١٣ إن كل إلا كذب
الرسل فحق عقاب ۝١٤ وما ينظر هؤلاء إلا صيحة
واحدة ما لها من فواق ۝١٥ وقالوا ربنا عجل لنا
قطنا قبل يوم الحساب ۝١٦ اصبر على ما يقولون
واذكر عبدنا داود ذا الأيد إنه أواب ۝١٧ إنا سخرنا

الْجِبَالَ مَعَهُ يُسَبِّحْنَ بِالْعَشِيِّ وَالْإِشْرَاقِ ﴿١٨﴾ وَالطَّيْرَ
مَحْشُورَةً ۖ كُلٌّ لَّهُ أَوَّابٌ ﴿١٩﴾ وَشَدَدْنَا مُلْكَهُ وَآتَيْنَاهُ
الْحِكْمَةَ وَفَصْلَ الْخِطَابِ ﴿٢٠﴾ وَهَلْ أَتَاكَ نَبَأُ الْخَصْمِ إِذْ
تَسَوَّرُوا الْمِحْرَابَ ﴿٢١﴾ إِذْ دَخَلُوا عَلَىٰ دَاوُودَ فَفَزِعَ مِنْهُمْ ۖ قَالُوا
لَا تَخَفْ ۖ خَصْمَانِ بَغَىٰ بَعْضُنَا عَلَىٰ بَعْضٍ فَاحْكُم بَيْنَنَا
بِالْحَقِّ وَلَا تُشْطِطْ وَاهْدِنَا إِلَىٰ سَوَاءِ الصِّرَاطِ ﴿٢٢﴾ إِنَّ هَٰذَا
أَخِي لَهُ تِسْعٌ وَتِسْعُونَ نَعْجَةً وَلِيَ نَعْجَةٌ وَاحِدَةٌ
فَقَالَ أَكْفِلْنِيهَا وَعَزَّنِي فِي الْخِطَابِ ﴿٢٣﴾ قَالَ لَقَدْ ظَلَمَكَ
بِسُؤَالِ نَعْجَتِكَ إِلَىٰ نِعَاجِهِ ۖ وَإِنَّ كَثِيرًا مِّنَ الْخُلَطَاءِ
لَيَبْغِي بَعْضُهُمْ عَلَىٰ بَعْضٍ إِلَّا الَّذِينَ آمَنُوا وَعَمِلُوا الصَّالِحَاتِ
وَقَلِيلٌ مَّا هُمْ ۗ وَظَنَّ دَاوُودُ أَنَّمَا فَتَنَّاهُ فَاسْتَغْفَرَ رَبَّهُ
وَخَرَّ رَاكِعًا وَأَنَابَ ﴿٢٤﴾ فَغَفَرْنَا لَهُ ذَٰلِكَ ۖ وَإِنَّ لَهُ
عِندَنَا لَزُلْفَىٰ وَحُسْنَ مَآبٍ ﴿٢٥﴾ يَا دَاوُودُ إِنَّا جَعَلْنَاكَ
خَلِيفَةً فِي الْأَرْضِ فَاحْكُم بَيْنَ النَّاسِ بِالْحَقِّ وَلَا تَتَّبِعِ
الْهَوَىٰ فَيُضِلَّكَ عَن سَبِيلِ اللَّهِ ۚ إِنَّ الَّذِينَ يَضِلُّونَ
عَن سَبِيلِ اللَّهِ لَهُمْ عَذَابٌ شَدِيدٌ بِمَا نَسُوا يَوْمَ
الْحِسَابِ ﴿٢٦﴾ وَمَا خَلَقْنَا السَّمَاءَ وَالْأَرْضَ وَمَا بَيْنَهُمَا
بَاطِلًا ۚ ذَٰلِكَ ظَنُّ الَّذِينَ كَفَرُوا ۚ فَوَيْلٌ لِّلَّذِينَ كَفَرُوا

కల్పించే మాటల పట్ల సహనం వహించు. వారికి మా దాసుడు దావూద్ వృత్తాంతాన్ని వినిపించు. అతను గొప్ప బల వంతుడు, ప్రతి వ్యవహారంలోనూ అల్లాహ్ వైపునకు మరలుతూ ఉండేవాడు.
18 మేము పర్వతాలను అతనికి లొంగిపోయేలా చేశాము. ఉదయం, సాయంత్రం అవి అతనితో పాటు కీర్తించేవి.
19 పక్షులు గుమిగూడేవి, అవన్నీ అతని కీర్తన వైపుకు శ్రద్ధతో మరలేవి.
20 మేము అతని రాజ్యాన్ని శక్తిమంతమైనదిగా చేశాను. అతనికి వివేకాన్ని ప్రసాదించాము. న్యాయంగా ధర్మంగా తీర్పు చెప్పే సామర్థ్యాన్ని అనుగ్రహించాము.
21 ఇంకా, గోడపైకి ఎక్కి అతని మేడగదిలోకి జొరబడిన వ్యాజ్యగాళ్ల వార్త ఏదైనా నీకు అందిందా?
22 వారు దావూద్ ముందుకు వచ్చి నప్పుడు అతను వారిని చూచి కలవరపడ్డాడు. వారు ఇలా అన్నారు: "భయపడకండి. ఒక వ్యాజ్యంలో మేము ఇద్దరం ప్రత్యర్థులం. మాలో ఒకడు మరొకనికి అన్యాయం చేశాడు. కనుక మీరు మా మధ్య న్యాయంగా సరియైన తీర్పు చెయ్యండి. అన్యాయం చేయకండి. మాకు రుజుమార్గం చూపండి.
23 ఇతను నా సోదరుడు, ఇతని వద్ద తొంభై తొమ్మిది గొర్రెలు ఉన్నాయి. నా దగ్గర కేవలం ఒకే గొర్రె ఉన్నది. "ఈ ఒక్క గొర్రెను కూడా నాకు ఇచ్చి వేయి"అని అతడు అన్నాడు. మాటలతో నన్ను వశపరచు కున్నాడు."
24 దావూద్ ఇలా సమాధానం చెప్పారు; "ఈ వ్యక్తి తన గొర్రెలలో నీ గొర్రెను కలుపుకోవాలని నిస్సందే హంగా నీకు అన్యాయం చేశాడు. యథార్థం ఏమిటంటే, కలసి ఒకచోట ఉండేవారు తరచూ ఒకరికొకరు అన్యాయం చేసుకుంటూ ఉంటారు. అయితే విశ్వసించి, సత్కార్యాలు చేసేవారు మాత్రం దీనికి దూరంగా ఉంటారు. అటువంటి వారు కొందరు మాత్రమే." అసలు అతన్ని పరీక్షించేందుకే మేము ఇలా చేశామని దావూద్ అర్థం చేసుకున్నాడు. కనుక అతను తన ప్రభువును క్షమాభిక్షకోరాడు, సజ్దాలో పడిపోయాడు. పశ్చాత్తాపంతో మరలాడు.
25 అప్పుడు మేము అతని తప్పులను మన్నించాము. నిశ్చయంగా మా వద్ద అతని కొరకు సాన్నిహిత్యం, ఉత్తమ పర్యవసానం ఉన్నాయి.
26 "ఓ దావూద్! మేము నిన్ను భూమిపై ప్రతి నిధిగా నియమించాము. కనుక నీవు ప్రజల మధ్య న్యాయంగా పరిపాలన చెయ్యి. మనోకాంక్షలను అనుస రించకు, ఎందుకంటే అది నిన్ను అల్లాహ్ మార్గం నుండి తప్పిస్తుంది. అల్లాహ్ మార్గం నుండి తప్పిపోయినవారికి తీవ్రమైన శిక్ష పడటం తప్పదు. ఎందుకంటే, వారు విచారణ దినాన్ని మరచిపోయారు.

## అవతరణ కాలం:

ఖుర్తుబీ ప్రకారం ఈ సూరా మక్కాలో అవతరించబడింది. ఇబ్నె అబ్బాస్ (ర) ఉల్లేఖన ప్రకారం అబూజహల్ ఇంకా ఇతర నాయకులు అబూతాలిబ్ అంతిమ సమయంలో అతని వద్దకు వెళ్ళారు. ముహమ్మద్ (స) మా

విగ్రహాలను దూషిస్తున్నారని ఫిర్యాదు చేశారు. అతన్ని వారించమని విన్నవించుకున్నారు. అబూతాలిబ్ ముహమ్మద్ (స)ను దీని గురించి అడిగారు. అప్పుడు ప్రవక్త (స) ఈ వచనాన్ని పఠిస్తే ఎనలేని శుభాలు కురుస్తాయని, అధికారం, పెత్తనం, అన్ని లభిస్తాయని చెప్పారు. అప్పుడు అది ఏ వచనం అని ప్రశ్నించడం జరిగింది. వెంటనే ప్రవక్త (స) 'లా యిలాహ ఇల్లల్లాహ్' అని అన్నారు. అది విన్న వెంటనే అవిశ్వాసులు బట్టలు దులుపుకొని అనేక దైవాలకు బదులు ఈ ఒక్క దైవం ఏమిటి అని వాపోయారు. ఇది చాలా ఆశ్చర్యంగా ఉందని మండిపడ్డారు. అప్పుడు 1-8 వాక్యాలు అవతరించబడ్డాయి. (అహ్మద్), (తిర్మిజి), (నసాయి), (హాకిమ్) దీన్ని తిర్మిజి, హాకిమ్‌లు ప్రామాణిక హదీసుగా గుర్తించారు. (తైసీరుర్రహ్మాన్)

## 1-26 వాక్యాల వ్యాఖ్యానం:

1. ఇందులో మీ కొరకు ఎన్నో హితోపదేశాలు ఉన్నాయి. వీటి వల్ల మీకు ఉభయలోకాల్లో సాఫల్యం పొందే ఎన్నో అవకాశాలు ఉన్నాయి. ఈ గ్రంథం ఎంతో గొప్పది, ప్రాముఖ్యత గలది. విశ్వాసుల కొరకు ఇది హితబోధలు గుణపాఠాలు కలిగి ఉన్నది. (అహ్‌సనుల్ బయాన్)

9. వారి వద్ద వారి ప్రభువు కారుణ్యనిధులు ఉన్నాయా? వాటిపట్ల గర్వించటానికి, ఇహలోకవరులు పుష్కలంగా ఉన్నా వారికే ప్రవక్త పదవి కట్టి పెట్టాలా? అల్లాహ్ (త) ఎంత గొప్ప వాడంటే, ఎంత బలవంతుడంటే, ఎంత ఆధిక్యతగలవాడంటే అతని ముందు అందరూ హీనులే. ఎవరికీ ఎంత ప్రసాదించినా తరగని వాడు ఆ అల్లాహ్.

12. ఫిర్ఔన్ తాను ఆగ్రహించిన వారి చేతులకు, కాళ్ళకు తలకు మేకులు దిగొట్టేవాడు. అందువల్లే ఫిర్ఔన్‌ను మేకుల వాడు అని అంటారు. అదే విధంగా ఫిర్ఔన్ వద్ద అనేక రకాల బలగాలు, సైన్యాలు, గొప్ప వైభవం గలిగి ఉండేవాడు. (అహ్‌సనుల్ బయాన్)

21-25 ఇద్దరు వ్యక్తులు గోడదూకి దావూద్ (అ) ఇంట్లో ప్రవేశించారు. అది చూసి దావూద్ (త) ఆశ్చర్యానికి ఆందోళనకు గురయ్యారు. వీరు ఏదో దురాలోచనతో వచ్చారని భయపడ్డారు. ఎందుకంటే ఆ సమయంలో దావూద్ (అ) ఆరాధనలో నిమగ్నమయి ఉన్నారు.

మేము అతని అపరాధాలను, పొరపాట్లను క్షమించి వేశాము. ఎందుకంటే దావూద్ (అ) ప్రజలపై తనకున్న బాధ్యతలను మరచి దైవారాధనలో నిమగ్నమయిపోయారు. ఇద్దరు వ్యక్తులు పరస్పరం హింసించుకున్నారు. చేసేది లేక దావూద్ (అ) వద్దకు వెళ్ళడానికి ప్రయత్నిస్తూ గోడదూకి ఇంటిలోపలకు ప్రవేశించారు. దావూద్ (అ) ప్రజల కొరకు తన ఇంటి తలుపులు తెరచి ఉండవలసింది. (తఫ్సీర్ ఇబ్నెకసీర్)

---

## 27-54 వాక్యాల అనువాదం:

27 మేము ఈ ఆకాశాన్నీ, ఈ భూమినీ వాటి మధ్య ఉన్న ఈ ప్రపంచాన్నీ వృధాగా సృష్టించలేదు. ఇది అవిశ్వాసుల భ్రమ మాత్రమే. అటువంటి అవిశ్వాసులకు నరకాగ్ని ద్వారా వినాశనం తప్పదు. 28 విశ్వసించి సత్కార్యాలు చేసేవారినీ, ధరణిపై కల్లోలాన్ని రేకెత్తించే వారినీ మేము ఒకటిగా పరిగణించాలా? భయభక్తులు కలవారిని మేము పాపాత్ములు చేయాలా? 29 మేము ఎంతో శుభవంతమైన ఈ గ్రంథాన్ని నీపై అవతరింపజేశాము; ప్రజలు దాని వాక్యాలను గురించి ఆలోచించాలనీ, బుద్ధిమంతులూ,

مِنَ النَّارِ ۝ أَمْ نَجْعَلُ الَّذِينَ آمَنُوا وَعَمِلُوا الصَّالِحَاتِ
كَالْمُفْسِدِينَ فِي الْأَرْضِ أَمْ نَجْعَلُ الْمُتَّقِينَ كَالْفُجَّارِ ۝
كِتَابٌ أَنزَلْنَاهُ إِلَيْكَ مُبَارَكٌ لِّيَدَّبَّرُوا آيَاتِهِ وَلِيَتَذَكَّرَ أُولُو
الْأَلْبَابِ ۝ وَوَهَبْنَا لِدَاوُودَ سُلَيْمَانَ ۚ نِعْمَ الْعَبْدُ ۖ إِنَّهُ

ఆలోచనాపరులూ దానినుండి గుణపాఠం నేర్చుకోవాలనీ.
30 దావూద్‌కు మేము సులైమాన్‌ను ప్రసాదించాము.
అతను మంచిదాసుడు, అత్యధికంగా తన ప్రభువు
వైపునకు మరలుతూ ఉండేవాడు. 31 బాగా శిక్షణ పొందిన
అతివేగంగా పరుగెత్తే గుర్రాలు అతని ముందుకు
తీసుకురాబడినప్పటి ఆ సాయంత్రం సమయం ప్రస్తావించ
దగ్గది. 32 అప్పుడు అతను ఇలా అన్నాడు; "నేను ఈ
సంపదను నా ప్రభువు సంస్మరణార్థం ప్రేమించాను."
చివరికి ఆ గుర్రాలు కనుమరుగై పోయినప్పుడు, 33
"వాటిని నా వద్దకు తిరిగి తీసుకురండి" అని ఆజ్ఞాపించాడు.
తరువాత అతను వాటి పిక్కలనూ, మెడలనూ
నిమురసాగాడు. 34 మేము సులైమాన్‌ను కూడా పరీక్షకు
గురిచేశాము. అతని సింహాసనంపై ఒక కళేబరాన్ని
తెచ్చిపడేశాము. అప్పుడు అతను మరలి 35 ఇలా అన్నాడు,
"ఓ నా ప్రభూ! నన్ను క్షమించు. నా తరువాత మరెవ్వరికీ
లభించని రాజ్యాధికారాన్ని నాకు ప్రసాదించు. నిస్సం
దేహంగా నీవే అసలు దాతవు." 36 అప్పుడు మేము గాలిని
అతని వశం చేశాము. అది అతని ఆజ్ఞానుసారం అతను
కోరిన వైపునకు మృదువుగా వీచేది. 37 మేము షైతాను
లను అతని అధీనంలో ఉంచాము. వాటిలో నిర్మాణం
చేసేవీ, నీటిలో మునిగి వెదికేవీ, 38 సంకెళ్లతో బంధింప
బడిన ఇతర షైతానులు ఉన్నాయి. 39 "ఇది మా
అనుగ్రహం, నీకు ఇష్టమైన వాడికి దానిని ఇచ్చివేయి. నీకు
ఇష్టంకాని వాడికి ఇవ్వకు, నీకు ఆ అధికారం ఉన్నది.
లెక్క అడగటం ఉండదు." 40 నిశ్చయంగా అతనికి మా
వద్ద సమీప స్థానమూ ఉత్తమ ఫలితమూ ఉన్నాయి. 41
మా దాసుడు అయ్యూబ్‌ను గురించి ప్రస్తావించు; అప్పుడు
అతను, "షైతాన్ నన్ను దుఃఖానికీ, యాతనకూ గురి
చేశాడు" అని తన ప్రభువునకు మొరపెట్టుకున్నాడు. 42
"నీ కాలుతో నేలపై కొట్టు; ఇదో చల్లని నీరు; స్నానానికీ,
త్రాగటానికీను." 43 మేము అతనికి అతని కుటుంబాన్ని
తిరిగి ఇచ్చాము. వారితోపాటు ఇంకా అంతమందిని కూడా
ఇచ్చాము, మా తరఫునుండి కారుణ్యంగానూ, బుద్ధివివే
కాలు గల వారికొరకు హిత బోధగా ఉండేందుకు. 44
"గుప్పెడు పుల్లలు తీసుకో, వాటితో కొట్టు, నీ ఒట్టును
భగ్నం చేయకు", మేము అతనిని సహనశీలునిగా
చూశాము. అతను చాలా మంచిదాసుడు. తన ప్రభువు
వైపునకు ఎప్పుడూ మరలుతూ ఉండేవాడు. 45 మా

اَوَّابٌ ۝ اِذْ عُرِضَ عَلَيْهِ بِالْعَشِيِّ الصّٰفِنٰتُ الْجِيَادُ ۝
فَقَالَ اِنِّيْٓ اَحْبَبْتُ حُبَّ الْخَيْرِ عَنْ ذِكْرِ رَبِّيْ ۚ حَتّٰى
تَوَارَتْ بِالْحِجَابِ ۝ رُدُّوْهَا عَلَيَّ ۖ فَطَفِقَ مَسْحًاۢ بِالسُّوْقِ
وَالْاَعْنَاقِ ۝ وَلَقَدْ فَتَنَّا سُلَيْمٰنَ وَاَلْقَيْنَا عَلٰى كُرْسِيِّهٖ
جَسَدًا ثُمَّ اَنَابَ ۝ قَالَ رَبِّ اغْفِرْ لِيْ وَهَبْ لِيْ مُلْكًا لَّا
يَنْۢبَغِيْ لِاَحَدٍ مِّنْۢ بَعْدِيْ ۚ اِنَّكَ اَنْتَ الْوَهَّابُ ۝ فَسَخَّرْنَا
لَهُ الرِّيْحَ تَجْرِيْ بِاَمْرِهٖ رُخَآءً حَيْثُ اَصَابَ ۝ وَالشَّيٰطِيْنَ
كُلَّ بَنَّآءٍ وَّغَوَّاصٍ ۝ وَّاٰخَرِيْنَ مُقَرَّنِيْنَ فِي الْاَصْفَادِ ۝
هٰذَا عَطَآؤُنَا فَامْنُنْ اَوْ اَمْسِكْ بِغَيْرِ حِسَابٍ ۝ وَاِنَّ
لَهٗ عِنْدَنَا لَزُلْفٰى وَحُسْنَ مَاٰبٍ ۝ وَاذْكُرْ عَبْدَنَآ اَيُّوْبَ ۘ
اِذْ نَادٰى رَبَّهٗٓ اَنِّيْ مَسَّنِيَ الشَّيْطٰنُ بِنُصْبٍ وَّعَذَابٍ ۝
اُرْكُضْ بِرِجْلِكَ ۚ هٰذَا مُغْتَسَلٌۢ بَارِدٌ وَّشَرَابٌ ۝ وَ
وَهَبْنَا لَهٗٓ اَهْلَهٗ وَمِثْلَهُمْ مَّعَهُمْ رَحْمَةً مِّنَّا وَذِكْرٰى
لِاُولِي الْاَلْبَابِ ۝ وَخُذْ بِيَدِكَ ضِغْثًا فَاضْرِبْ بِّهٖ
وَلَا تَحْنَثْ ۗ اِنَّا وَجَدْنٰهُ صَابِرًا ۗ نِعْمَ الْعَبْدُ ۗ اِنَّهٗٓ
اَوَّابٌ ۝ وَاذْكُرْ عِبٰدَنَآ اِبْرٰهِيْمَ وَاِسْحٰقَ وَيَعْقُوْبَ اُولِي
الْاَيْدِيْ وَالْاَبْصَارِ ۝ اِنَّآ اَخْلَصْنٰهُمْ بِخَالِصَةٍ ذِكْرَى

الدَّارِ ۝٤٦ وَإِنَّهُمْ عِنْدَنَا لَمِنَ الْمُصْطَفَيْنَ الْأَخْيَارِ ۝٤٧
وَاذْكُرْ إِسْمَاعِيلَ وَالْيَسَعَ وَذَا الْكِفْلِ ۖ وَكُلٌّ مِنَ الْأَخْيَارِ ۝٤٨
هَٰذَا ذِكْرٌ ۚ وَإِنَّ لِلْمُتَّقِينَ لَحُسْنَ مَآبٍ ۝٤٩ جَنَّاتِ
عَدْنٍ مُفَتَّحَةً لَهُمُ الْأَبْوَابُ ۝٥٠ مُتَّكِئِينَ فِيهَا يَدْعُونَ
فِيهَا بِفَاكِهَةٍ كَثِيرَةٍ وَشَرَابٍ ۝٥١ وَعِنْدَهُمْ قَاصِرَاتُ
الطَّرْفِ أَتْرَابٌ ۝٥٢ هَٰذَا مَا تُوعَدُونَ لِيَوْمِ الْحِسَابِ ۝٥٣ إِنَّ
هَٰذَا لَرِزْقُنَا مَا لَهُ مِنْ نَفَادٍ ۝٥٤

దాసులైన ఇబ్రాహీమ్, ఇస్హాఖ్, యాఖూబ్ లను గురించి ప్రస్తావించు. వారు గొప్ప కార్యశీలురు, దూరదృష్టి కలవారు. 46 మేము వారిని ఒక ప్రత్యేక గుణం కారణంగా ఎన్నుకున్నాము. అది వారిలోని పరలోక చింతన. 47 నిస్సందేహంగా మా దృష్టిలో వారు ఎన్నుకో బడిన పుణ్యపురుషులు. 48 ఇస్మాయీల్, అల్‌యసా, జుల్‌కిఫ్లలను గురించి ప్రస్తావించు, వీరందరూ పుణ్య పురుషులలోనివారు. 49 ఇది ఒక ప్రస్తావన: భయభక్తులు కలవారి కొరకు నిస్సందేహంగా ఉత్తమ నివాసం ఉంది; 50 శాశ్వతమైన స్వర్గవనాలు ఉన్నాయి; వాటి ద్వారాలు వారి కొరకు తెరువబడి ఉంటాయి. 51 వాటిలో వారు దిండ్లకు ఆనుకుని కూర్చుంటారు. 52 ప్రక్కన సమవయస్కులైన, శీలవతులైన భార్యలుంటారు. 53 ఈ వస్తువులే మీకు తీర్పుదినాన ప్రసాదించబడతాయని వాగ్దానం చేయబడుతోంది. 54 ఇది మా వరం, ఇది అనంతం.

## వాక్యాల సంబంధం:

అవిశ్వాసులు, బహుదైవారాధకులు ఖుర్‌ఆన్‌ను, ప్రవక్త ముహమ్మద్ (స)ను, తీర్పుదినాన్ని, విచారణను, తిరస్కరించారు. వీరు కేవలం ధనం, అధికారం వల్ల ధిక్కరించారు. వీరిలో అరబ్బులకు నాయకత్వం వహించేవారు ఉన్నారు, వ్యాపారులు ఉన్నారు, ధనవంతులు ఉన్నారు. అందువల్లే అల్లాహ్ (త) ఇక్కడ దావూద్ మరియు సులైమాన్‌ల గురించి ప్రస్తావిస్తూ, ప్రజలారా! వీరు మీకంటే గొప్పధనవంతులు, మీకంటే గొప్ప అధికారం గలవారు, మీకంటే ఎంతో బలవంతులు. వీరు మీకంటే ఇంత గొప్ప వారైనా అల్లాహ్‌కు విధేయులై జీవించారు. అల్లాహ్‌కు కృతజ్ఞతచూపేవారు. అదే విధంగా అల్లాహ్ (త) మీకు తన అనుగ్రహాలు ప్రసాదించినందుకు మీరు కూడా ఆయనకు విధేయులై కృతజ్ఞులై ఉండవలసింది. కాని మీరు ఆయన్ను వదలి విగ్రహాలను దైవాలుగా భావిస్తున్నారు, ఆరాధిస్తున్నారు. మీ ఈ అకృత్యాల వల్ల మీపై దైవశిక్ష అవతరించవచ్చు అని వెనుకటి వాక్యాల్లో హెచ్చరించటం జరిగింది.

ఈ వాకౄియల్లో ఖుర్‌ఆన్ శుభాల గ్రంథమని, దీన్ని పఠించి, దీని ఆదేశాల పట్ల ఆలోచించాలని హితబోధ చేయడం జరిగింది. ప్రళయం రాబోతున్నదని ఈ ప్రపంచం ఆటస్థలం కాదని, ఈ లోకంలో ప్రతి వ్యక్తి సత్కార్యాలు చేయాలని, ఏక దైవారాధనను అవలంభించాలని, అవిశ్వాసానికి పాల్పడి, పాప కార్యాలు చేసినా, బహుదైవారాధనకు పాల్పడితే భయంకరమైన, వ్యథాభరితమైన దైవశిక్షకు గురిఅవుతారని హితబోధ చేయబడింది. అల్లాహ్ (త) ఒక మంచి పాలకుడని, అందరిపట్ల న్యాయంగా వ్యవహరిస్తాడని, ఆయన దృష్టిలో అత్యాచారి, బాధితుడు సమానులు కారని, మంచివారు, చెడ్డవారు సమానులు కారని, అల్లాహ్‌ను ఆరాదించేవారు, విగ్రహాలను ఆరాధించేవారు సమానులుకారని అల్లాహ్‌నే నమ్ముకున్నవారు, ఇతరులను నమ్ముకున్నవారు సమానులు కారని తేల్చి చెప్పబడింది.

## 27-54 వాక్యాల వ్యాఖ్యానం:

29-31 ఈ ఖుర్‌ఆన్ బుద్ధివివేకాల నిధి. ఇది ఇహపరాల వైపు సరైన మార్గంచూపుతుంది. ఈ ఖుర్‌ఆన్ ఒక దివ్యమైన శుభాల గ్రంథం. అల్లాహ్ (త) దావూద్ (అ)కు సులైమాన్ (అ) వంటి సంతానాన్ని ప్రసాదించాడు. ఇతన్ని కూడా దైవప్రవక్తగా ఎన్నుకోవటం జరిగింది. సూరే నహల్‌లో ఇలా ఉంది: "సులైమాన్ (అ) దైవదౌత్యంలో దావూద్‌కు వారసులయ్యారు. ఒకసారి సాయంత్రం సులైమాన్ (అ) ముందు మేలు గుర్రాలను ప్రదర్శించడం

జరిగింది. సులైమాన్ (అ) వాటిని అల్లాహ్ మార్గంలో కృషి కొరకు ఎన్నుకున్నారు. హాఫిజ్ ఇబ్నె కసీర్, ఇంకా అనేక మంది వ్యాఖ్యానకర్తల ప్రకారం. (తైసీరుర్రహ్మాన్)

34-35 ఆ పరీక్ష ఏమిటి? ఏమిటి వెయ్యబడింది. ఏమి వెయ్యబడింది? దీని అర్థం ఏమిటి? దీని గురించి ఎలాంటి వివరాలు ఖుర్ఆన్ హదీసులలో లేవు. అయితే ప్రామాణిక హదీసులో ఉన్న ఒక సంఘటన ఇలా పేర్కొన్నారు: "ఒకసారి సులైమాన్ (అ) ఈ రోజు నేను నా భార్యలందరితో సంభోగం చేస్తాను, దానివల్ల మంచి వీరకుమారులు జన్మిస్తారు. అల్లాహ్ మార్గంలో కృషి చేస్తారు. అయితే దీనికి తోడు ఇన్షా అల్లాహ్ అనలేదు. ఫలితంగా ఒక్క భార్య తప్ప మరెవ్వరూ గర్భవతి కాలేగు. గర్భవతి అయిన భార్య కూడా అసంపూర్ణ శిశువును జన్మనిచ్చింది." "ఒకవేళ సులైమాన్ (అ) ఇన్షా అల్లాహ్ అని ఉంటే వీరపుత్రులు జన్మించేవారు" అని ప్రవక్త (స) అన్నారు. (బుఖారీ)

41-44 అయ్యూబ్ (అ) ఓర్పు, సహనాలను గురించి అల్లాహ్ (త) ప్రశంసించాడు. అతడు అల్లాహ్ ప్రియభక్తుడని, ఎల్లప్పుడూ అల్లాహ్‌నే స్తుతించేవారని పేర్కొన్నాడు. అయ్యూబ్ (అ) గురించి కొన్ని వివరాలు ఈ క్రింద ఇవ్వబడ్డాయి.

1. అతనిపేరు అయ్యూబ్ బిన్ ఈసూ బిన్ ఇస్‌హాఖ్ బిన్ ఇబ్రాహీమ్ బిన్ అల్ ఖలీల్ (అ). అతడు ధనవంతుడు మరియు అల్లాహ్ ప్రవక్త.
2. చాలా మంది వ్యాఖ్యానకర్తలు ఇతని పరీక్షల గురించి అనేక అసత్య సంఘటనలను, గాథలను కల్పించారు. ఖుర్ఆన్ ఇతని పరీక్ష సంఘటనను సంక్షిప్తంగా పేర్కొంది. అయ్యూబ్ (అ) తన ప్రాణం, సంతానం, ధనం ద్వారా కఠిన దైవ పరీక్షలో ఓర్పు, సహనాలను ప్రదర్శించి ఇతరులకు ఆదర్శంగా నిలిచారు. ఫలితంగా అల్లాహ్ వారికి గొప్ప ప్రతిఫలాన్ని ప్రసాదించాడు.
3. అయ్యూబ్ (అ) తన ప్రభువు పట్ల అమితమైన ప్రేమ, విధేయత కలిగి ఉండేవారు. తన కష్టానికి, నష్టానికి అల్లాహ్‌కు బదులు షైతాన్‌ను కారణంగా భావించేవారు.
4. అతని భార్య అతని ఆరోగ్యానికి విశ్వప్రయత్నాలు చేసేది. ఒకసారి షైతాన్ వచ్చి ఆమెకు ఆమె భర్త స్వస్థత కొరకు అధర్మకార్యాన్ని చేయమని ప్రేరేపించాడు. ఆమె వెళ్ళి తన భర్తకు ఈ విషయాన్ని తెలిపారు. అప్పుడు అయ్యూబ్ (అ) ప్రేరేపించిన వాడు షైతాన్ అని వాడి ద్వారా ఆరోగ్యం తిరిగి పొందితే తన భార్యకు వంద కొరడా దెబ్బలు కొడతానని ప్రమాణం చేశారు. ఇతని ధార్మిక విధానంలో పరిహారం ఉండేది కాదు. అందువల్ల అల్లాహ్ (త) తన ప్రవక్త అయిన అయ్యూబ్ (అ)ను తన భార్య పట్ల అసహాయ వ్యక్తిలా ప్రవర్తించమని ఆదేశించాడు. (తైసీరుర్రహ్మాన్)

49-50 ఈ వాక్యాల్లో అదృష్టవంతుల గురించి పేర్కొనడం జరిగింది. వారు తిరిగి వెళ్ళే స్థలం చాలా గొప్పదని, అక్కడ వారి కొరకు అమోఘమైన అనుగ్రహాలు ఉన్నాయని, అందరూ తప్పకుండా అక్కడకు వెళ్ళవలసి ఉందని, విధేయుల కొరకు అక్కడ గొప్పగొప్ప కానుకలు ఉన్నాయని పేర్కొనడం జరిగింది. (తఫ్సీర్ ఇబ్నెకసీర్)

54 స్వర్గం, స్వర్గసుఖాలు, అనుగ్రహాలు, కానుకలు శాశ్వతంగా ఉంటాయని, నశించవని, పూర్తికావని పేర్కొనడం జరిగింది. మరోచోట "ఇవి మా అనుగ్రహాలు, వీటికి పతనం కాని, అంతం కాని వినాశనం కాని ఉండవు" అని అల్లాహ్ (త) పేర్కొన్నాడు. (తఫ్సీర్ ఇబ్నెకసీర్)

---

## 55-88 వాక్యాల అనువాదం:

55 ఇది భయభక్తులు కలవారి పర్యవసానం. ఇక తలబిరుసుతనం కలవారికి అతి చెడ్డ నివాసం ఉన్నది, 56 అది నరకం; అందులో వారు కాల్చబడుతూ ఉంటారు. అది బహుచెడ్డ నివాస స్థలం. 57 ఇదీ వారికి లభించేది;

هٰذَا ۗ وَإِنَّ لِلطّٰغِينَ
لَشَرَّ مَاٰبٍ ۝ جَهَنَّمَ ۚ يَصْلَوْنَهَا ۚ فَبِئْسَ الْمِهَادُ ۝ هٰذَا ۙ
فَلْيَذُوقُوهُ حَمِيمٌ وَغَسَّاقٌ ۝

కనుక వారు సలసల మరిగే నీటినీ, చీము, నెత్తురులనూ,
58 ఇంకా ఇటువంటి చేదు పదార్థాలనూ రుచి చూడాలి.
59 "ఇది ఒక సైన్యం, మీ వైపునకు తోసుకుంటూ
వస్తోంది. వారికి స్వాగతం పలకటం అనేది లేదు, వారు
అగ్నిలో కాలేవాళ్లు" 60 వారు వీరితో ఇలా అంటారు:
"లేదు, స్వయంగా మీరే కాల్చబడుతున్నారు. మీకు ఏ
స్వాగతమూ లేదు. ఈ పర్యవసానాన్ని మా ముందుకు
తెచ్చింది మీరేకదా! ఎంత పాపిష్టి నివాస స్థలం ఇది."
61 వారు ఇంకా ఇలా అంటారు: "మా ప్రభూ! మమ్మల్ని
ఈ దుష్పరిణామానికి చేరవేసే ఏర్పాట్లు చేసిన వాడికి
రెట్టింపు నరక శిక్షను ఇవ్వు." తరువాత వారు పరస్పరం
ఒకరు ఇలా అనుకుంటారు, "ఏమిటి ఈ విశేషం! 62
మనం ప్రపంచంలో చెడ్డవారుగా భావించినవారు మనకు
ఎక్కడా కనిపించరే? 63 మనం ఊరికే వారిని ఎగతాళి
చేశామా లేక వారు మనకు కనుమరుగయ్యారా?" 64
నిస్సందేహంగా ఇది వాస్తం; నరక వాసుల మధ్య
ఇటువంటి వివాదాలే జరుగుతాయి. 65 ప్రవక్తా వారితో
ఇలా అను, "నేను కేవలం హెచ్చరిక చేసేవాణ్ణి మాత్రమే.
అల్లాహ్ తప్ప సత్య ఆరాధ్యదైవం ఎవ్వడూ లేడు, ఆయన
అద్వితీయుడు, అందరిపై ఆధిక్యం కలవాడు, 66
ఆకాశాలకూ, భూమికీ స్వామి, రెంటి మధ్యఉన్న సకల
వస్తువులకూ ప్రభువు, మహాశక్తిమంతుడు, క్షమించేవాడు."
67 ఇంకా వారితో ఇలా అను, "ఇది ఒక గొప్ప వార్త.
68 దానిని విని కూడా మీరు ముఖం త్రిప్పుకుంటు
న్నారు." 69 వారితో ఇలా అను, "ఉన్నత స్థాయిలో
ఉన్న వారి మధ్య వివాదం జరిగినప్పటి సమయం
గురించి నాకు ఏమీ తెలియదు. 70 నేను స్పష్టంగా
బహిరంగంగా హెచ్చరిక చేసేవాణ్ణి అయినందువల్లనే ఈ
విషయాలు వహీ ద్వారా నాకు తెలుపబడుతున్నాయి."
71 నీ ప్రభువు దైవదూతలతో ఇలా అన్నాడు, "నేను
మట్టితో ఒక మనిషిని సృష్టించబోతున్నాను. 72 అతని
సృష్టిని పూర్తిచేసిన తరువాత, నేను అతనిలోకి నా ఆత్మను
ఊదుతాను, అప్పుడు మీరు అతని ముందు
సాష్టాంగపడి సజ్దా చేయండి." 73 ఈ ఆదేశం ప్రకారం
దైవదూతలందరూ సజ్దా చేశారు. 74 కాని ఇబ్లీస్ తప్ప
వాడు తనను తాను గొప్పవాడినని అహంకారంగా
ప్రవర్తించాడు. ఇంకా తిరస్కారులలో చేరిపోయాడు. 75
ప్రభువు ఇలా అన్నాడు, "ఇబ్లీస్! నేను నా రెండు

وَّاٰخَرُ مِنْ شَكْلِهٖۤ اَزْوَاجٌ ۝
هٰذَا فَوْجٌ مُّقْتَحِمٌ مَّعَكُمْ ۚ لَا مَرْحَبًۢا بِهِمْ ۗ اِنَّهُمْ صَالُوا
النَّارِ ۝ قَالُوْا بَلْ اَنْتُمْ ۗ لَا مَرْحَبًۢا بِكُمْ ۗ اَنْتُمْ قَدَّمْتُمُوْهُ
لَنَا ۚ فَبِئْسَ الْقَرَارُ ۝ قَالُوْا رَبَّنَا مَنْ قَدَّمَ لَنَا هٰذَا
فَزِدْهُ عَذَابًا ضِعْفًا فِي النَّارِ ۝ وَقَالُوْا مَا لَنَا لَا نَرٰى
رِجَالًا كُنَّا نَعُدُّهُمْ مِّنَ الْاَشْرَارِ ۝ اَتَّخَذْنٰهُمْ سِخْرِيًّا
اَمْ زَاغَتْ عَنْهُمُ الْاَبْصَارُ ۝ اِنَّ ذٰلِكَ لَحَقٌّ تَخَاصُمُ
اَهْلِ النَّارِ ۝ قُلْ اِنَّمَاۤ اَنَا مُنْذِرٌ ۖۗ وَّمَا مِنْ اِلٰهٍ اِلَّا
اللّٰهُ الْوَاحِدُ الْقَهَّارُ ۝ رَبُّ السَّمٰوٰتِ وَالْاَرْضِ وَمَا
بَيْنَهُمَا الْعَزِيْزُ الْغَفَّارُ ۝ قُلْ هُوَ نَبَؤٌا عَظِيْمٌ ۝ اَنْتُمْ
عَنْهُ مُعْرِضُوْنَ ۝ مَا كَانَ لِيَ مِنْ عِلْمٍۢ بِالْمَلَاِ الْاَعْلٰۤى
اِذْ يَخْتَصِمُوْنَ ۝ اِنْ يُّوْحٰۤى اِلَيَّ اِلَّاۤ اَنَّمَاۤ اَنَا نَذِيْرٌ
مُّبِيْنٌ ۝ اِذْ قَالَ رَبُّكَ لِلْمَلٰٓئِكَةِ اِنِّيْ خَالِقٌۢ بَشَرًا مِّنْ
طِيْنٍ ۝ فَاِذَا سَوَّيْتُهٗ وَنَفَخْتُ فِيْهِ مِنْ رُّوْحِيْ فَقَعُوْا
لَهٗ سٰجِدِيْنَ ۝ فَسَجَدَ الْمَلٰٓئِكَةُ كُلُّهُمْ اَجْمَعُوْنَ ۝ اِلَّاۤ
اِبْلِيْسَ ۗ اِسْتَكْبَرَ وَكَانَ مِنَ الْكٰفِرِيْنَ ۝ قَالَ يٰۤاِبْلِيْسُ
مَا مَنَعَكَ اَنْ تَسْجُدَ لِمَا خَلَقْتُ بِيَدَيَّ ۗ اَسْتَكْبَرْتَ
اَمْ كُنْتَ مِنَ الْعَالِيْنَ ۝ قَالَ اَنَا خَيْرٌ مِّنْهُ ۗ خَلَقْتَنِيْ مِنْ

نَارٍ وَّخَلَقْتَهٗ مِنْ طِيْنٍ ۝ قَالَ فَاخْرُجْ مِنْهَا فَاِنَّكَ
رَجِيْمٌ ۝ وَّاِنَّ عَلَيْكَ لَعْنَتِيْٓ اِلٰى يَوْمِ الدِّيْنِ ۝
قَالَ رَبِّ فَاَنْظِرْنِيْٓ اِلٰى يَوْمِ يُبْعَثُوْنَ ۝ قَالَ فَاِنَّكَ
مِنَ الْمُنْظَرِيْنَ ۝ اِلٰى يَوْمِ الْوَقْتِ الْمَعْلُوْمِ ۝ قَالَ
فَبِعِزَّتِكَ لَاُغْوِيَنَّهُمْ اَجْمَعِيْنَ ۝ اِلَّا عِبَادَكَ مِنْهُمُ
الْمُخْلَصِيْنَ ۝ قَالَ فَالْحَقُّ ۡ وَالْحَقَّ اَقُوْلُ ۝ لَاَمْلَئَنَّ
جَهَنَّمَ مِنْكَ وَمِمَّنْ تَبِعَكَ مِنْهُمْ اَجْمَعِيْنَ ۝ قُلْ مَآ
اَسْـَٔلُكُمْ عَلَيْهِ مِنْ اَجْرٍ وَّمَآ اَنَا مِنَ الْمُتَكَلِّفِيْنَ ۝ اِنْ
هُوَ اِلَّا ذِكْرٌ لِّلْعٰلَمِيْنَ ۝ وَلَتَعْلَمُنَّ نَبَاَهٗ بَعْدَ حِيْنٍ ۝

చేతులతో సృష్టించినవానికి సజ్దా చెయ్యకుండా నిన్ను ఏ విషయం ఆపింది? నీవు గొప్పవాడివైపోయావా లేదా ఉన్నత శ్రేణికి చెందినవారిలోని వాడవా?" 76 వాడు ఇలా సమాధానం చెప్పాడు, "నేను అతడి కంటే శ్రేష్ఠుణ్ణి. మీరు నన్ను అగ్నితో పుట్టించారు. ఇతన్ని మట్టితో సృష్టించారు" 77 ఇలా సెలవిచ్చాడు "సరే, ఇక్కడి నుండి వెళ్ళిపో. నీవు శపించబడ్డావు. 78 నీ మీద నా శాపం తీర్పుదినం వరకూ ఉంటుంది." 79 అతడు ఇలా అన్నాడు, "ప్రభూ! అలా అయితే వారు మళ్ళీ లేపబడే దినం వరకూ నాకు గడువు ఇవ్వు." 80 ఇలా సెలవిచ్చాడు, "సరే ఆ రోజు వరకూ నీకు గడువు ఉంది. 81 అది వచ్చే సమయం నాకు తెలుసు." 82 అతడు ఇలా అన్నాడు, 'నీ గౌరవం సాక్షి! నేను వారందరినీ మార్గభ్రష్టులుగా చేసి తీరుతాను, 83 నీ ప్రియ భక్తులను తప్ప." 84 ఇలా సెలవిచ్చాడు, "అయితే వాస్తవం ఇదే, నేను వాస్తవాన్నే పలుకుతాను. 85 నీతోనూ, ఈ మానవులలో నిన్ను అనుసరించే వారందరితోనూ నరకాన్ని నింపుతాను." 86 ఓ ప్రవక్తా! వారితో ఇలా అను, "నేను ఈ ధర్మప్రచారానికి మీ నుండి ఎటువంటి ప్రతిఫలాన్నీ కోరను, నేను వంచకులలోని వాడనుకాను. 87 ఇది విశ్వప్రజలందరికి ఒక హితబోధ. 88 త్వరలోనే స్వయంగా మీకు దీని పరిస్థితి ఏమిటో తెలిసిపోతుంది."

## వాక్యాల సంబంధం:

గత వాక్యాల్లో తీర్పుదినం తప్పకుండా వస్తుందని, విచారించడం జరుగుతుందని పేర్కొనడం జరిగింది. ఇప్పుడు ఈ వాక్యాల్లో అహంకారంగా ప్రవర్తించేవారు, ధిక్కరించేవారు, తీర్పు దినాన్ని తిరస్కరించేవారు, సత్యాన్ని ధిక్కరించేవారు మరో విధంగా షైతాన్‌ను అనుసరిస్తున్నారు. షైతాన్‌ను అనుసరించే వారి పర్యవసానం చాలా తీవ్రంగా ఉంటుందని హెచ్చరించడం జరిగింది.

## 55-88 వాక్యాల వ్యాఖ్యానం:

55-59 అదృష్టవంతుల గురించి ప్రస్తావించిన తరువాత దురదృష్టవంతుల గురించి పేర్కొంటూ, మరణానంతర జీవితంలో వారి నివాసం వ్యథాభరితమైన శిక్షలతో కూడి ఉంటుందని, వారిని కఠినంగా విచారించడం జరుగుతుందని, ఇటువంటి వారు నరకంలో ప్రవేశిస్తారని వారి నివాసం నరకం అవుతుందని, నరకాగ్ని జ్వాలలు వారిని చుట్టుముట్టి ఉంటాయని, వారి అన్నివైపుల అగ్ని ఆవరించి ఉంటుందని విశదపరచ్చటం జరిగింది.

హమీమ్ అంటే సలసల కాగే నీరు, గస్సాఖ్ అంటే చల్లని దుర్వాసన గల మురికినీరు. దీని ఒక బకేటు నీళ్ళు భూమిపై పడవేస్తే అందరూ కుళ్ళిపోతారని ప్రవక్త (స) ప్రవచించారు. (తఫ్సీర్ ఇబ్నెకసీర్)

62-63 అష్‌రార్ అంటే పేద ముస్లిములు. అమ్మార్, ఖబ్బాబ్ సుహైబ్, బిలాల్, సల్మాన్ మొదలైనవారు. వీరిని మక్కా ధనవంతులు చెడ్డపేర్లతో పిలిచేవారు. ఈనాడు కూడా పాపాత్ములు విశ్వాసులను నీచమైన పేర్లు పెట్టి పిలుస్తారు. ఉగ్రవాదులని, హంతకులని, ఫండమెంటలిస్టులని మొదలైన బిరుదులతో పిలుస్తారు. వీరిని ఎగతాళి చేసేవారు నరకంలోనికి వెళ్ళిన తరువాత ఈ నిరుపేద ముస్లిములను వెదుకుతారు. కాని వారికి తెలియదు వారు స్వర్గంలో ఉన్నారని. (అహ్‌సనుల్ బయాన్), (తైసీరుర్రహ్మాన్)

66 అల్లాహ్ తప్ప ఆరాధనకు ఎవరూ అర్హులుకారు. ఆయనే సర్వశక్తిమంతుడు, అంతా ఆయన అధీనంలో, అధికారంలో ఉంది. విశ్వానికంతటికి ఆయనే ప్రభువు. ఆయనే అత్యంత గౌరవప్రదాత. (తఫ్సీర్ ఇబ్నెకసీర్)

69-85 దైవదూతల వివాదాన్ని వివరంగా పేర్కొనడం జరిగింది. ఈ వృత్తాంతం ఇంతకు ముందు బకరహ్, ఆరాఫ్, అల్హిజ్ర్, అల్ ఇస్రా, అల్ కహఫ్లలో కూడా పేర్కొనడం జరిగింది. అల్లాహ్ (త) ఆదమ్ (అ)ను సృష్టించటానికి ముందు మట్టితో ఇక మానవుణ్ణి సృష్టిస్తానని దైవదూతలకు తెలిపాడు.

సృష్టించిన తరువాత ఆయన గౌరవార్థం అతనికి సాష్టాంగ ప్రమాణం చేయమని ఆదేశించాడు. ఇబ్లీసు తప్ప దైవదూతలందరూ సాష్టాంగ ప్రమాణం చేశారు. ఇబ్లీసు జిన్నుల్లోని ఒకడు. అహంకారం, గర్వం వాడి సహజ గుణాలు. అందువల్ల నేను మానవునికంటే గొప్పవాడినని అతనికి సాష్టాంగ ప్రమాణం చేయనని వాదించాడు. ఆదమ్కు వ్యతిరేకంగా ఈర్ష్యాద్వేషం వాడిలో ఉద్భవించింది. షైతాన్ అల్లాహ్ను తీర్పుదినం వరకు గడువు కోరాడు. వాడికి గడువు లభించింది. షైతాన్ అల్లాహ్ గౌరవ ప్రమాణం చేస్తూ అల్లాహ్ దాసులను మార్గభ్రష్టతకు గురిచేస్తానని శపథం చేశాడు. అల్లాహ్ కూడా తన గౌరవ ప్రమాణం చేస్తూ నిన్నూ, నీ అనుచరులను నరకంలో పడవేస్తానని శపథం చేశాడు. దీన్నే అల్లాహ్ సూరే సజ్దా 13వ వాక్యంలో పేర్కొన్నాడు. (తైసీరుర్రహ్మాన్)

70 అంటే నా బాధ్యత కేవలం దైవాదేశాలను, విధులను బాధ్యతలను మీకు తెలియపరచడమే. వాటిని అనుసరించి మీరు అల్లాహ్ శిక్ష నుండి తప్పించుకోగలరు. ఇంకా అవిధేయతలను, పాప కార్యాలను, నిషిద్ధాలను మీకు తెలుపటమే నా బాధ్యత వాటికి దూరంగా ఉండి, వాటిని త్యజించి మీరు అల్లాహ్ను సంతోషపరచగలరు. లేదంటే దైవాగ్రహానికి, దైవశిక్షకు అర్హులుగా పరిగణింపబడతారు. వీటిని గురించే నా వద్దకు దైవవాణి వస్తుంది. (అహ్సనుల్ బయాన్)

86 ఈ సందేశ ప్రచారం అంతా అల్లాహ్ అనుజ్ఞ ప్రకారం జరుగుతుంది. కేవలం దైవప్రీతి కొరకే. ప్రాపంచిక వ్యామోహం ఎంతమాత్రం లేదు. దీనికి తోడు నేను ఏ విషయాన్ని కల్పించనూ లేదు. అల్లాహ్ ఆదేశించని విషయాన్ని గాని హెచ్చుతగ్గులు చేసిగానీ నేను మీకు అందించి బోధించటం లేదు. అల్లాహ్ ఆదేశాల్నే నేను మీకు అందిస్తున్నాను. అబ్దుల్లాహ్ బిన్ మస్ఊద్ అభిప్రాయం ప్రకారం తెలియని విషయాన్ని గురించి "అల్లాహ్కే తెలుసు" అని అనటం కూడా జ్ఞానంలోని భాగమే. (అహ్సనుల్ బయాన్)

# సూరహ్ అజ్జుమర్ పరిచయం

సూరహ్ జుమర్ మక్కాలో అవతరించింది. ఇందులో 75 వాక్యాలు, 8 రుకూలు ఉన్నాయి. ఈ సూరా అంతా ఒక ప్రసంగంలా ఉంది. హబ్షాకు వలస పోవటానికి ముందు వ్యతిరేకతలు, హింసలు, అల్లర్లు భరిస్తున్నాను కాలంలో ఇవ్వబడిన ప్రసంగం ఇది. ఇది ఖురైష్ అవిశ్వాసులనుద్దేశించి ప్రసంగించబడింది. అక్కడక్కడ విశ్వాసుల గురించి కూడా సంబోధించడం జరిగింది. ఇందులో ప్రవక్త (స) యొక్క సందేశ ప్రచారం ముఖ్య ఉద్దేశ్యాన్ని కూడా తెలుపబడింది. అదేమిటంటే మానవుడు కేవలం అల్లాహ్నే ఆరాధించాలి. ఇంకా ఆయనకు ఎవరినీ సాటి కల్పించరాదు.

ఈ ప్రధాన అంశాన్ని అనేక విధాలుగా తెలియపరుస్తూ ప్రత్యేకంగా ఏకదైవారాధన యొక్క వాస్తవాన్ని, దాన్ని ఆచరించటం వల్ల కలిగే ఫలితాలను, బహుదైవారాధనను, దాని నష్టాలను విశదపర్చడం జరిగింది. వారిని తమ ప్రభువు కారుణ్యం వైపు తిరిగి రమ్మని, దుష్ప్రవర్తనను త్యజించి వేయమని ఆహ్వానించడం జరిగింది.

ఈ పరంపరలోనే ఒకవేళ ఏకదైవారాధనకు అక్కడి వాతావరణం వ్యతిరేకంగా ఉంటే అల్లాహ్ భూమి విశాలమైనదని, తమ ధర్మాన్ని రక్షించటానికి మరో ప్రాంతానికి వలసపోమని విశ్వాసులను ఆదేశించడం జరిగింది. సహనం వహించే వారికి అల్లాహ్ (త) గొప్ప ప్రతిఫలాన్ని ప్రసాదిస్తాడు.

అదే విధంగా ఈ అవిశ్వాసుల హింసా దౌర్జన్యాలు విశ్వాసులను తమ ధర్మాన్నుండి మరల్చలేవని, మీరు చేయదలచుకున్నదంతా చేసి చూడమని, నేను మాత్రం నా యీ సందేశ ప్రచారం కొనసాగిస్తానని, అవిశ్వాసులకు తెలియపర్చమని ప్రవక్త(స)ను ఆదేశించడం జరిగింది.

## 1-20 వాక్యాల అనువాదం:

*అనంత కృపాశీలుడు అపారకరుణామయుడు అయిన అల్లాహ్ పేరుతో*

1. ఈ గ్రంథం మహాశక్తి సంపన్నుడూ, మహా వివేకవంతుడూ అయిన అల్లాహ్ తరపు నుండి అవతరించింది. 2 ఓ ప్రవక్తా! మేము ఈ గ్రంథాన్ని సత్యంతో నీపై అవతరింపజేశాము. కనుక నీవు ధర్మాన్ని అల్లాహ్‌కే ప్రత్యేకిస్తూ, అల్లాహ్‌కు మాత్రమే దాస్యం చెయ్యి. 3 జాగ్రత్త! ధర్మం ప్రత్యేకంగా అల్లాహ్‌కు చెందిన హక్కు . ఇక ఆయనను కాదని ఇతరులను సంరక్షకులుగా చేసుకున్నవారు, "వారు మమ్మల్ని అల్లాహ్ వద్దకు చేరుస్తారని మాత్రమే మేము వారిని ఆరాధిస్తున్నాము" అని అంటారు. అల్లాహ్ నిశ్చయంగా వారి మధ్య వారు విభేదిస్తున్న అన్ని విషయాలనుగురించి తీర్పు ఇస్తాడు. అసత్యవాదీ, సత్యధిక్కారీ అయిన ఏ వ్యక్తికీ అల్లాహ్ సన్మార్గం చూపడు. 4 ఒకవేళ అల్లాహ్ ఎవరినైనా తన కుమారుడుగా ఎన్నుకోదలిస్తే, తన సృష్టిలో తాను కోరిన వారిని ఎన్నుకుని ఉండేవాడు. ఆయన పరిశుద్ధుడు, అతీతుడు. ఆయన అల్లాహ్ ఒక్కడే, అందరిపై ఆధిక్యం కలవాడు. 5 ఆయన ఆకాశాలనూ, భూమినీ సత్యంతో సృష్టించాడు. ఆయనే పగటిని రేయితోనూ, రేయిని పగటితోనూ చుట్టి వేస్తాడు. ఆయనే సూర్యుణ్ణీ, చంద్రుణ్ణీ నియమబద్ధులుగా చేసి ఉంచాడు. వాటిలో ప్రతి ఒక్కటీ ఒక నిర్ణీతకాలం వరకు సంచరిస్తూ వుంటుంది. గుర్తుంచుకోండి, ఆయన మహాశక్తిమంతుడు మరియు మన్నించేవాడూను. 6 మమ్మల్ని ఒకే ప్రాణి నుండి పుట్టించినవాడు ఆయనే, తిరితి ఆయనే ఆ ప్రాణి నుండి దాని జంటను సృష్టించాడు. ఇంకా ఆయనే మీ కొరకు పశువులలో ఎనిమిది మగ, ఆడ జాతులను సృష్టించాడు. ఆయన మీ తల్లుల గర్భాలలో మూడేసి చీకటి తెరలలో మీకు ఒక రూపం తరువాత మరొక రూపాన్ని ఇస్తూపోతున్నాడు. ఈ దేవుడే మీ ప్రభువు, సృష్టి సామ్రాజ్యం ఆయనదే. ఆయన తప్ప మరొక దేవుడు ఎవ్వరూలేరు. అలాంటప్పుడు మీరు ఎలా మరలింపబడుతున్నారు? 7. ఒకవేళ తిరస్కార వైఖరిని అవలంబిస్తే, అల్లాహ్ మీ అక్కర

بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ

تَنْزِيْلُ الْكِتٰبِ مِنَ اللّٰهِ الْعَزِيْزِ الْحَكِيْمِ ① اِنَّآ اَنْزَلْنَآ
اِلَيْكَ الْكِتٰبَ بِالْحَقِّ فَاعْبُدِ اللّٰهَ مُخْلِصًا لَّهُ
الدِّيْنَ ② اَلَا لِلّٰهِ الدِّيْنُ الْخَالِصُ ؕ وَالَّذِيْنَ اتَّخَذُوْا
مِنْ دُوْنِهٖٓ اَوْلِيَآءَ ۘ مَا نَعْبُدُهُمْ اِلَّا لِيُقَرِّبُوْنَآ اِلَى اللّٰهِ
زُلْفٰى ؕ اِنَّ اللّٰهَ يَحْكُمُ بَيْنَهُمْ فِيْ مَا هُمْ فِيْهِ يَخْتَلِفُوْنَ ۬ؕ
اِنَّ اللّٰهَ لَا يَهْدِيْ مَنْ هُوَ كٰذِبٌ كَفَّارٌ ③ لَوْ اَرَادَ
اللّٰهُ اَنْ يَّتَّخِذَ وَلَدًا لَّاصْطَفٰى مِمَّا يَخْلُقُ مَا يَشَآءُ ۙ
سُبْحٰنَهٗ ؕ هُوَ اللّٰهُ الْوَاحِدُ الْقَهَّارُ ④ خَلَقَ السَّمٰوٰتِ
وَالْاَرْضَ بِالْحَقِّ ۚ يُكَوِّرُ الَّيْلَ عَلَى النَّهَارِ وَيُكَوِّرُ
النَّهَارَ عَلَى الَّيْلِ وَسَخَّرَ الشَّمْسَ وَالْقَمَرَ ؕ كُلٌّ
يَّجْرِيْ لِاَجَلٍ مُّسَمًّى ؕ اَلَا هُوَ الْعَزِيْزُ الْغَفَّارُ ⑤ خَلَقَكُمْ
مِّنْ نَّفْسٍ وَّاحِدَةٍ ثُمَّ جَعَلَ مِنْهَا زَوْجَهَا وَاَنْزَلَ
لَكُمْ مِّنَ الْاَنْعَامِ ثَمٰنِيَةَ اَزْوَاجٍ ؕ يَخْلُقُكُمْ فِيْ بُطُوْنِ
اُمَّهٰتِكُمْ خَلْقًا مِّنْ بَعْدِ خَلْقٍ فِيْ ظُلُمٰتٍ ثَلٰثٍ ؕ
ذٰلِكُمُ اللّٰهُ رَبُّكُمْ لَهُ الْمُلْكُ ؕ لَآ اِلٰهَ اِلَّا هُوَ ۚ فَاَنّٰى
تُصْرَفُوْنَ ⑥ اِنْ تَكْفُرُوْا فَاِنَّ اللّٰهَ غَنِيٌّ عَنْكُمْ ۫
وَلَا يَرْضٰى لِعِبَادِهِ الْكُفْرَ ۚ وَاِنْ تَشْكُرُوْا يَرْضَهُ لَكُمْ ؕ
وَلَا تَزِرُ وَازِرَةٌ وِّزْرَ اُخْرٰى ؕ ثُمَّ اِلٰى رَبِّكُمْ
مَّرْجِعُكُمْ فَيُنَبِّئُكُمْ بِمَا كُنْتُمْ تَعْمَلُوْنَ ؕ اِنَّهٗ عَلِيْمٌۢ
بِذَاتِ الصُّدُوْرِ ⑦ وَاِذَا مَسَّ الْاِنْسَانَ ضُرٌّ
دَعَا رَبَّهٗ مُنِيْبًا اِلَيْهِ ثُمَّ اِذَا خَوَّلَهٗ نِعْمَةً مِّنْهُ
نَسِيَ مَا كَانَ يَدْعُوْٓا اِلَيْهِ مِنْ قَبْلُ وَجَعَلَ لِلّٰهِ

ఎంతమాత్రం లేనివాడు. కాని ఆయన తన దాసులు తిరస్కార వైఖరిని అవలంబించటాన్ని ఇష్ట పడడు. ఒకవేళ మీరు కృతజ్ఞతలు తెలిపితే, దాన్ని ఆయన మీ కొరకు ఇష్టపడతాడు. బరువు మోపేవాడెవ్వడూ ఇత రుల బరువును మోయడు. చివరకు మీరందరూ మీ ప్రభువు వైపునకే మరలిపోవలసి ఉంది. అప్పుడు ఆయన మీకు మీరు ఏమి చేస్తూ ఉండేవారో తెలుపుతాడు. ఆయన హృదయాల స్థితిని సైతం ఎరుగును. 8 మనిషిపైకి ఎప్పుడైనా ఏదైనా ఆపద వచ్చిపడితే, అతడు తన ప్రభువు వైపునకు మరలి ఆయన్నే మొరపెట్టుకుంటాడు. అతడి ప్రభువు అతడికి తన అనుగ్రహాన్ని ప్రసాదించినప్పుడు, అతడు గతంలో ఏ ఆపదను గురించి మొరపెట్టుకున్నాడో, ఆ ఆపదను మరచిపోయి, ఇతరులను అల్లాహ్‌కు సమానులుగా నిలబెడతాడు. ఈ విధంగా అతడు అల్లాహ్ మార్గం నుండి తప్పిస్తాడు. అతడితో, 'కొన్నాళ్లపాటు నీ తిరస్కారవైఖరి ద్వారా ఆనందాన్ని అనుభవించు. చివరకు నీవు తప్పకుండా నరకానికి పోయేవాడివే" అని చెప్పు. 9 ఎవరైతే విధేయుడో, రాత్రి గడియలలో నమాజుకు నిలబడతాడో, సజ్దాలు చేస్తాడో, పరలోకానికి భయపడతాడో, తన ప్రభువు కారుణ్యాన్ని ఆశిస్తాడో? వీరిని అడుగు, తెలిసిన వారూ, తెలియని వారూ ఇద్దరూ సమానులు కాగలరా? బుద్ధిమంతులు మాత్రమే హితబోధను స్వీకరిస్తారు. 10. ఓ ప్రవక్తా ఇలా అను, "విశ్వసించిన నా దాసులారా! మీ ప్రభువునకు భయపడండి. ఈ లోకంలో సద్వర్తనను అవలంబించే వారికి మేలు జరుగుతుంది. దేవుని భూమి విశాలమైనటువంటిది. ఓర్పు వహించే వారికి లెక్కలేనంత ప్రతిఫలం ఇవ్వబడుతుంది." 11 ప్రవక్తా వారికి ఇలా చెప్పు, "ధర్మాన్ని అల్లాహ్‌కే ప్రత్యేకించి, ఆయనకు మాత్రమే దాస్యం చేయి అని నన్ను ఆదేశించడం జరిగింది. 12 అందరికంటే ముందు స్వయంగా నేనే ముస్లిం అయిపోవాలని కూడ నాకు ఆజ్ఞ ఇవ్వబడింది." 13 ఇంకా ఇలా చెప్పు, "ఒకవేళ నేను నా ప్రభువునకు అవిధేయత చూపితే, నేను ఒక మహాదినం నాటి శిక్షను గురించి భయపడుతున్నాను." 14 ఇలా పలుకు, "నేను మాత్రం నా ధర్మాన్ని అల్లాహ్‌కే ప్రత్యేకించి, ఆయనకు మాత్రమే దాస్యం చేస్తాను. 15 మీరు ఆయన దాస్యం తప్ప, ఎవరెవరి దాస్యం చెయ్యదలచుకున్నారో, చేస్తూ ఉండండి." ఇలా

اَنۡدَادًا لِّيُضِلَّ عَنۡ سَبِيۡلِهٖ ؕ قُلۡ تَمَتَّعۡ بِكُفۡرِكَ
قَلِيۡلًا ۖ اِنَّكَ مِنۡ اَصۡحٰبِ النَّارِ ۝ اَمَّنۡ هُوَ قَانِتٌ
اٰنَآءَ الَّيۡلِ سَاجِدًا وَّقَآئِمًا يَّحۡذَرُ الۡاٰخِرَةَ وَيَرۡجُوۡا
رَحۡمَةَ رَبِّهٖ ؕ قُلۡ هَلۡ يَسۡتَوِى الَّذِيۡنَ يَعۡلَمُوۡنَ
وَالَّذِيۡنَ لَا يَعۡلَمُوۡنَ ؕ اِنَّمَا يَتَذَكَّرُ اُولُوا الۡاَلۡبَابِ ۝
قُلۡ يٰعِبَادِ الَّذِيۡنَ اٰمَنُوا اتَّقُوۡا رَبَّكُمۡ ؕ لِلَّذِيۡنَ
اَحۡسَنُوۡا فِىۡ هٰذِهِ الدُّنۡيَا حَسَنَةٌ ؕ وَاَرۡضُ اللّٰهِ
وَاسِعَةٌ ؕ اِنَّمَا يُوَفَّى الصّٰبِرُوۡنَ اَجۡرَهُمۡ بِغَيۡرِ حِسَابٍ ۝
قُلۡ اِنِّىۡۤ اُمِرۡتُ اَنۡ اَعۡبُدَ اللّٰهَ مُخۡلِصًا لَّهُ
الدِّيۡنَ ۝ وَاُمِرۡتُ لِاَنۡ اَكُوۡنَ اَوَّلَ الۡمُسۡلِمِيۡنَ ۝
قُلۡ اِنِّىۡۤ اَخَافُ اِنۡ عَصَيۡتُ رَبِّىۡ عَذَابَ يَوۡمٍ
عَظِيۡمٍ ۝ قُلِ اللّٰهَ اَعۡبُدُ مُخۡلِصًا لَّهٗ دِيۡنِىۡ ۝
فَاعۡبُدُوۡا مَا شِئۡتُمۡ مِّنۡ دُوۡنِهٖ ؕ قُلۡ اِنَّ الۡخٰسِرِيۡنَ
الَّذِيۡنَ خَسِرُوۡۤا اَنۡفُسَهُمۡ وَاَهۡلِيۡهِمۡ يَوۡمَ الۡقِيٰمَةِ ؕ
اَلَا ذٰلِكَ هُوَ الۡخُسۡرَانُ الۡمُبِيۡنُ ۝ لَهُمۡ مِّنۡ فَوۡقِهِمۡ
ظُلَلٌ مِّنَ النَّارِ وَمِنۡ تَحۡتِهِمۡ ظُلَلٌ ؕ ذٰلِكَ يُخَوِّفُ

اللّٰهُ بِهٖ عِبَادَهٗ ۚ يٰعِبَادِ فَاتَّقُوْنِ ۝ وَالَّذِيْنَ
اجْتَنَبُوا الطَّاغُوْتَ اَنْ يَّعْبُدُوْهَا وَاَنَابُوْٓا اِلَى
اللّٰهِ لَهُمُ الْبُشْرٰى ۚ فَبَشِّرْ عِبَادِ ۝ الَّذِيْنَ
يَسْتَمِعُوْنَ الْقَوْلَ فَيَتَّبِعُوْنَ اَحْسَنَهٗ ۚ اُولٰٓئِكَ
الَّذِيْنَ هَدٰىهُمُ اللّٰهُ وَاُولٰٓئِكَ هُمْ اُولُوا الْاَلْبَابِ ۝
اَفَمَنْ حَقَّ عَلَيْهِ كَلِمَةُ الْعَذَابِ ۚ اَفَاَنْتَ تُنْقِذُ
مَنْ فِي النَّارِ ۝ لٰكِنِ الَّذِيْنَ اتَّقَوْا رَبَّهُمْ لَهُمْ غُرَفٌ
مِّنْ فَوْقِهَا غُرَفٌ مَّبْنِيَّةٌ ۙ تَجْرِيْ مِنْ تَحْتِهَا الْاَنْهٰرُ ۚ
وَعْدَ اللّٰهِ ۚ لَا يُخْلِفُ اللّٰهُ الْمِيْعَادَ ۝ اَلَمْ تَرَ اَنَّ اللّٰهَ

అను, "ప్రళయం నాడు తమనూ, తమ భార్యలనూ, పిల్లలనూ నష్టంలో పడవేసుకునేవారే అసలైన నష్టపోయే వారు. బాగా వినండి. స్పష్టమైన దివాళా అంటే ఇదే. 16 వారి మీద నిప్పు గొడుగులు పైనుండి కూడ క్రమ్ముకుని ఉంటాయి. క్రింద నుంచి కూడా. ఈ పర్యవసానం గురించే అల్లాహ్ తన దాసులను భయపెడుతున్నాడు. కనుక నా దాసులారా! నా ఆగ్రహం నుండి తప్పించుకోండి. 17 దీనికి భిన్నంగా తాగూత్ దాస్యాన్ని విసర్జించి, అల్లాహ్ వైపునకు మరలే వారికి శుభవార్త ఉన్నది. కనుక ప్రవక్తా మాటను శ్రద్ధగా విను, అందులోని మంచి విషయాలను అనుస రించే నా దాసులకు శుభవార్త అందజెయ్యి. అల్లాహ్ సన్మార్గం చూపిన వారు వీరే. జ్ఞానులు కూడ వీరే. 19 ఓ ప్రవక్తా! శిక్ష నిర్ణయించబడిన వ్యక్తిని ఎవడు రక్షించగలడు? అగ్నిలో పడిపోయిన వాణ్ణి నీవు రక్షించగలవా? అయితే, తమ ప్రభువునకు భయపడుతూ ఉండే వారికి అంతస్తుపై అంతస్తుగా కట్టబడిన ఎత్తయిన భవనాలు ఉన్నాయి. 20 వాటి క్రింద కాలువలు ప్రవహిస్తూ ఉంటాయి. ఇది అల్లాహ్ వాగ్దానం. అల్లాహ్ ఎన్నడూ తన వాగ్దానాన్ని భంగపరచడు.

## వాక్యాల సంబంధం:

ఈ వాక్యాల్లో ఏకదైవారాధనను, బహుదైవారాధనను విడమర్చి తెలియజేసేందుకే ఖుర్ఆన్ అవతరించ బడిందని ఈ ఖుర్ఆన్ ఏకదైవారాధన గురించి, బహుదైవారాధన గురించి స్పష్టంగా పేర్కొందని, సత్యఆరాధ్యున్ని ఆరాధించమని ఆయనకు విధేయులై ఉండమని హితబోధ చేసింది. ఆరాధనకు, విధేయతకు అల్లాహ్యే అర్హుడని. అల్లాహ్ ఒకే ఒక్కడని, ఆయనకు సంతానం లేదని, ఆయనకు సాటి ఎవరూ లేరని. అల్లాహ్ ఒక్కడే ఈ విశ్వాన్ని నడిపిస్తున్నాడని స్పష్టపర్చబడింది.

## 1-20 వాక్యాల వ్యాఖ్యానం:

1 ఆయిషహ్ (ర) ఉల్లేఖనం: ప్రవక్త (స) ఉపవాసాలు ప్రారంభిస్తే ఇక మానరని. ఉపవాసాలు మానివేస్తే ఇక ఉపవాసాలు ఉండరని భావించేవారం. ప్రవక్త (స) ప్రతి రోజూ రాత్రి సూరహ్ బనీ ఇస్రాయీల్, సూరహ్ జుమర్లను పఠించేవారు. (తఫ్సీర్ ఇబ్నెకసీర్)

2-3 గుర్తుంచుకోండి! ఆరాధన కేవలం అల్లాహ్ కొరకే. ఆ తరువాత విగ్రహారాధకుల నమ్మకాలను పేర్కొనడం జరిగింది. అసలు వీరిని ఎందుకు ఆరాధిస్తారంటే, వీరు సంతోషించి అల్లాహ్ వద్ద తమ గురించి సిఫారసు చేస్తారని, తమకు సహాయం చేస్తారని భావిస్తారు. బహుదైవారాధకులు దైవదూతల విగ్రహాలు తయారుచేసి, వాటిని దైవదూతలుగా భావించి వారు తమ మొరలను ఆలకిస్తారని, తమ కోర్కెలను తీరుస్తారని, తమ ఆపదలను తొలగిస్తారని వాటిని ప్రార్థిస్తారు. అయితే తీర్పు దినం నాడు వీరి కర్మలకు తప్పకుండా శిక్షా ప్రతిఫలాలు ఇవ్వబడ తాయి. (తఫ్సీర్ ఇబ్నెకసీర్)

4 అతనికి సంతానం కూతుర్లే ఎందుకు? దైవదూతలు అల్లాహ్ కూతుర్లని విగ్రహారాధకులు, బహుదైవా రాధకులు భావించేవారు. అయితే అల్లాహ్ (త) ఇలాంటి కల్పితాలన్నిటికీ అతీతుడు, పరిశుద్ధుడు. (అహ్సనుల్ బయాన్)

6 ఈ వాక్యంలో నాలుగు రకాల జంతువుల గురించి పేర్కొనడం జరిగింది. అవి గొర్రెలు, మేకలు, ఒంటెలు, ఆవులు ఇవి జతలుగా అయితే 8 అయిపోతాయి. ఒక ఉల్లేఖనం ప్రకారం అల్లాహ్ (త) మొదట వాటిని స్వర్గంలో సృష్టించాడు. ఆ తరువాత వాటిని భూమిపై పంపాడు. ఈ జంతువులు మేత లేకుండా జీవించలేవు. మేతకు నీరు తప్పనిసరి. నీరు కూడా వర్షం ద్వారా ఆకాశం నుండి కురుస్తుంది. అంటే ఇవన్ని ఆకాశం నుండి దించబడ్డాయి. (ఫత్‌హుల్ ఖదీర్)

మూడు చీకట్లు అంటే 1) తల్లి కడుపులో 2) గర్భ సంచిలో 3) బిడ్డచుట్టూ ఉండే పలుచని పొర. (అహ్‌సనుల్ బయాన్)

8 బహుదైవారాధకుడు హీన చరిత్ర కలిగి ఉంటాడు. అతడికి ఏదైనా ఆపద వస్తే, అల్లాహ్ తప్ప ఇతరులెవ్వరూ తొలగించలేరని గ్రహించి, చేతులెత్తి అల్లాహ్‌ను ప్రార్థిస్తాడు. కాని అల్లాహ్ అతడి ఆపదలను తొలగించిన వెంటనే అన్ని మరచిపోయి ముందులా ఇతరులను ఆరాధించటం ప్రారంభిస్తారు. ఇందులో అవిశ్వాసులకు, విగ్రహారాధకులకు కఠిన హెచ్చరిక ఉంది. అల్లాహ్ (త) సూరహ్ ఇబ్రాహీమ్‌లో ఇలా ఆదేశించాడు. "ఇహలోక సుఖసౌఖ్యాలు అనుభవించండి, మీ పర్యవసానం చివరికి నరకమే." (తైసీరుర్రహ్మాన్)

9 ఒక దైవప్రీతి పాత్రుడు, ఒక పాపాత్ముడు సమానునలు కాలేరు. ఒకసారి ప్రవక్త (స) అనారోగ్యంగా ఉన్న ఒక వ్యక్తిని పరామర్శించడానికి వెళ్ళారు. ఆ వ్యక్తిని ఎలాగున్నావు? అని అడిగారు. దానికి అతను 'దైవకారుణ్యాన్ని కోరుతున్నాను, చేసిన పాపాలపై ఏడుస్తున్నాను" అని అన్నాడు. అప్పుడు ప్రవక్త (స) ఇలాంటి సమయంలో ఒక విశ్వాసి మనసులో ఈ రెండు విషయాలు ఒకటయితే అల్లాహ్ (త) తప్పకుండా అతని కోరికను తీరుస్తాడు, సాఫల్యం ప్రసాదిస్తాడు అని అన్నారు. మళ్ళీ ఇలా అన్నారు: "జ్ఞాని, అజ్ఞాని సమానులు కాలేరు. ఏక దైవారాధకుడు, బహుదైవారాధకుడు సమానులుకారు. ఇద్దరిలో తేడా బుద్ధిమంతులే తెలుసుకుంటారు. అందువల్లే ఏకదైవారాధన పట్ల నిలకడగా, బహుదైవారాధన పట్ల విసుగుతో ఉంటారు. (తఫ్‌సీర్ ఇబ్నెకసీర్)

11,12 ఇవి దైవభీతి లాభాలు. మంచి ప్రతిఫలం అంటే స్వర్గం, అందులోని శాశ్వత అనుగ్రహాలు. తన ప్రాంతంలో సన్మార్గ ఆచరణలో అవరోధాలు కలుగుతూ ఉంటే అక్కడ ఉండటం కూడా మంచిది కాదు. అక్కడి నుండి వలసపోయి సురక్షితమైన ప్రాంతానికి తరలిపోవాలి. ప్రవక్త (స) తన తాతముత్తాతల ధర్మాన్ని వ్యతిరేకించి ఏకదైవారాధన సందేశాన్ని ప్రచారం చేశారు. (అహ్‌సనుల్ బయాన్)

16 నరకాగ్ని వైపరిత్యాన్ని గురించి చర్చించటం జరిగింది. ఇందులో పాపాత్ములను నరకాగ్ని అన్నివైపుల నుండి చుట్టుముట్టి ఉంటుంది. ఈ నరకాగ్ని నుండే అల్లాహ్ (త) తన దాసులను హెచ్చరిస్తూ ఉంటాడు. హితబోధ చేస్తూ ఉంటాడు. దాసులు అల్లాహ్‌కు భయపడుతూ ఉండాలి. దైవానుగ్రహానికి నరకాగ్నికి గురిచేసే ఏ కార్యాన్ని చేయరాదు. (తైసీరుర్రహ్మాన్)

17,18 ఈ వాక్యం అందరికీ వర్తిస్తుంది. ఏక దైవారాధకులు, పుణ్యాత్ముల కొరకే ఉభయలోకాల శుభవార్తలు ఉన్నాయి. వీరు ఖుర్ఆన్ విని, అర్థం చేసుకొని, దాని ఆదేశాలను పాటిస్తారు. వీరే సన్మార్గంపై ఉంటారు. అదృష్ట వంతులు, సాఫల్యం పొందేవారు వీరే. (తఫ్‌సీర్ ఇబ్నెకసీర్)

20 స్వర్గంలో తరగతులు ఉంటాయి. అంతస్తులు ఉంటాయి. బాల్కనీలు ఉంటాయి. వీటిలో స్వర్గవాసులు తమ ఇష్ట ప్రకారం పాలు, తేనె, నీరు, చల్లని పానీయాల కాలువల ద్వారా స్వర్గసుఖాలు అనుభవిస్తూ ఉంటారు. (అహ్‌సనుల్ బయాన్)

## 21 - 31 వాక్యాల అనువాదం:

21 మీరు గమనించరా- అల్లాహ్ ఆకాశం నుండి వర్షాన్ని కురిపించాడు. తరువాత దానిని ఊటలు, చలమలు, నదుల రూపాలలో భూమిలో ప్రవేశింపజేశాడు. తరువాత ఈ నీటి ద్వారా ఆయన వివిధ పంటలు పండిస్తున్నాడు. వాటి రంగు కూడ భిన్నంగా ఉంటాయి. ఆ తరువాత ఆ పంటలు పండి ఎండిపోతాయి. మళ్లీ, అవి పసుపు రంగుగా మారిపోవటాన్ని మీరు చూస్తారు. చివరకు అల్లాహ్ వాటిని పొట్టుగా మార్చివేస్తాడు. యదార్థానికి ఇందులో బుద్ధిమంతులకు గుణపాఠం ఉంది మీరు గమనించరా? 22 ఒక ఏ వ్యక్తి హృదయాన్ని అల్లాహ్ ఇస్లామ్‌కై తెరిచాడో, ఏ వ్యక్తి తన ప్రభువు చూపిన వెలుగులో నడుస్తున్నాడో, ఆ వ్యక్తి అల్లాహ్ హితోపదేశం వల్ల ఎవరి హృదయాలు మరింత కఠినమైపోతాయో, వారికి వినాశం ఉన్నది. వారు స్పష్టమైన మార్గభ్రష్టత్వంలో పడి ఉన్నారు. 23 అల్లాహ్ ఎంతో శ్రేష్ఠమైన వచనాన్ని అవతరింపజేశాడు. ఇది ఒకే పోలిక కలిగివున్న భాగాలు కల గ్రంథం. ఇందులో, విషయాలు మాటిమాటికీ గుర్తు చేయబడుతున్నాయి. దానిని విన్నప్పుడు, తమ ప్రభువునకు భయపడేవారి రోమాలు నిక్కబోడుచుకుంటాయి. తరువాత వారి శరీరాలూ, వారి హృదయాలూ మెత్తబడి అల్లాహ్ ధ్యానం వైపునకు మొగ్గుతాయి. ఇది అల్లాహ్ మార్గదర్శకత్వం, దాని ద్వారా ఆయన తాను కోరిన వారిని సత్య మార్గంపైకి తీసుకువస్తాడు. స్వయంగా అల్లాహ్ మార్గం చూపనివాడికి, మరొక మార్గదర్శకుడు ఎవ్వడూ లేడు, 24 ఒక ప్రళయం నాడు శిక్ష తీవ్రమైన దెబ్బను తన ముఖం మీద తినేవాడి దుస్థితిని గురించి నీవేమి అంచనా వేయగలవు? అటువంటి దుర్మార్గులతో, "ఇక మీరు సంపాదించిన దానిని రుచి చూడండి" అని అనబడుతుంది. 25 వారికి పూర్వం కూడచాలా మంది ప్రజలు ఇదే విధంగా తిరస్కరించారు. చివరికి వారిపై శిక్ష, వారు ఊహించలేనటువంటి దిశ నుండి వచ్చిపడింది. 26 తరువాత అల్లాహ్ వారికి ఇహలోక జీవితంలోనే అవమానాన్ని రుచి చూపించాడు. పరలోక శిక్ష అయితే దానికంటే కూడ ఎంతో తీవ్రమైనదిగా ఉంటుంది. అయ్యో వారు గ్రహిస్తే ఎంత బాగుంటుంది? 27 మేము ఈ ఖుర్‌ఆన్‌లో ప్రజల కొరకు రకరకాల ఉదాహరణలు ఇచ్చాము, వారు స్పృహలోనికి వస్తారేమో అని. 28 అరబ్బీ భాషలో ఉన్న ఈ ఖుర్‌ఆన్‌లో

أَنْزَلَ مِنَ السَّمَاءِ مَاءً فَسَلَكَهُ يَنَابِيعَ فِي الْأَرْضِ ثُمَّ
يُخْرِجُ بِهِ زَرْعًا مُخْتَلِفًا أَلْوَانُهُ ثُمَّ يَهِيجُ فَتَرَاهُ مُصْفَرًّا
ثُمَّ يَجْعَلُهُ حُطَامًا ۚ إِنَّ فِي ذَٰلِكَ لَذِكْرَىٰ لِأُولِي
الْأَلْبَابِ ﴿٢١﴾ أَفَمَنْ شَرَحَ اللَّهُ صَدْرَهُ لِلْإِسْلَامِ
فَهُوَ عَلَىٰ نُورٍ مِنْ رَبِّهِ ۚ فَوَيْلٌ لِلْقَاسِيَةِ قُلُوبُهُمْ
مِنْ ذِكْرِ اللَّهِ ۚ أُولَٰئِكَ فِي ضَلَالٍ مُبِينٍ ﴿٢٢﴾ اللَّهُ
نَزَّلَ أَحْسَنَ الْحَدِيثِ كِتَابًا مُتَشَابِهًا مَثَانِيَ تَقْشَعِرُّ
مِنْهُ جُلُودُ الَّذِينَ يَخْشَوْنَ رَبَّهُمْ ثُمَّ تَلِينُ جُلُودُهُمْ
وَقُلُوبُهُمْ إِلَىٰ ذِكْرِ اللَّهِ ۚ ذَٰلِكَ هُدَى اللَّهِ يَهْدِي بِهِ
مَنْ يَشَاءُ ۚ وَمَنْ يُضْلِلِ اللَّهُ فَمَا لَهُ مِنْ هَادٍ ﴿٢٣﴾
أَفَمَنْ يَتَّقِي بِوَجْهِهِ سُوءَ الْعَذَابِ يَوْمَ الْقِيَامَةِ ۚ
وَقِيلَ لِلظَّالِمِينَ ذُوقُوا مَا كُنْتُمْ تَكْسِبُونَ ﴿٢٤﴾ كَذَّبَ
الَّذِينَ مِنْ قَبْلِهِمْ فَأَتَاهُمُ الْعَذَابُ مِنْ حَيْثُ لَا
يَشْعُرُونَ ﴿٢٥﴾ فَأَذَاقَهُمُ اللَّهُ الْخِزْيَ فِي الْحَيَاةِ الدُّنْيَا ۖ
وَلَعَذَابُ الْآخِرَةِ أَكْبَرُ ۚ لَوْ كَانُوا يَعْلَمُونَ ﴿٢٦﴾ وَلَقَدْ
ضَرَبْنَا لِلنَّاسِ فِي هَٰذَا الْقُرْآنِ مِنْ كُلِّ مَثَلٍ
لَعَلَّهُمْ يَتَذَكَّرُونَ ﴿٢٧﴾ قُرْآنًا عَرَبِيًّا غَيْرَ ذِي
عِوَجٍ لَعَلَّهُمْ يَتَّقُونَ ﴿٢٨﴾ ضَرَبَ اللَّهُ مَثَلًا رَجُلًا

فِيْهِ شُرَكَاۤءُ مُتَشٰكِسُوْنَ وَرَجُلًا سَلَمًا لِّرَجُلٍ ؕ
هَلْ يَسْتَوِيٰنِ مَثَلًا ؕ اَلْحَمْدُ لِلّٰهِ ۚ بَلْ اَكْثَرُهُمْ
لَا يَعْلَمُوْنَ ۝٢٩ اِنَّكَ مَيِّتٌ وَّاِنَّهُمْ مَّيِّتُوْنَ ۝٣٠ ثُمَّ
اِنَّكُمْ يَوْمَ الْقِيٰمَةِ عِنْدَ رَبِّكُمْ تَخْتَصِمُوْنَ ۝٣١

ఎలాంటి వక్రతా లేదు; వారు తమను చెడు పర్యవసానం నుండి కాపాడుకుంటారేమో అని. 29 అల్లాహ్ ఒక దృష్టాంతం ఇస్తున్నాడు - ఒక వ్యక్తి ఉన్నాడు; అతనిని తమ తమ వైపునకు లాగే సంస్కార హీనులైన యజమానులు అనేకమంది ఉన్నారు. మరొక వ్యక్తి ఉన్నాడు; అతను పూర్తిగా ఒకే యజమానికి బానిసగా ఉన్నాడు. ఆ ఇద్దరు వ్యక్తుల పరిస్థితి ఒకటే అవుతుందా? "అల్ హమ్దులిల్లాహ్", కాని చాలా మంది దీన్ని గ్రహించరు. ఓ ప్రవక్తా నీవూ మరణిస్తావు, వారూ మరణిస్తారు. చివరకు ప్రళయం నాడు మీరంతా మీ ప్రభువు సమక్షంలో మీమీ వ్యాజ్యాలను వినిపిస్తారు.

## వాక్యాల సంబంధం:

వెనుకటి వాక్యాల్లో ఏకదైవారాధనను అవలంభించినందుకు హింసా దౌర్జన్యాలకు, అల్లర్లకు గురయ్యేవారికి గొప్ప సాఫల్య శుభవార్తలు ఉన్నాయి. ఇప్పుడు ఈ వాక్యాల్లో మక్కా ప్రాంతం విశ్వాసుల కొరకు సత్యధర్మాచరణకు ఇరుకు అయిపోందని, అయితే అల్లాహ్ భూమి విశాలమైనదని, ఇక్కడి నుండి వలస పొమ్మని ఆదేశించడం జరిగింది. ప్రవక్త (స) అనుచరులు హబ్షా మరియు మదీనా వైపు వలసపోయారు. వీరు సహనం పాటించినందుకు అల్లాహ్ (త) వారికి గొప్ప సాఫల్యం, గొప్ప ప్రతిఫలం తప్పకుండా ప్రసాదిస్తాడు.

## 21-31 వాక్యాల వ్యాఖ్యానం:

21 అంటే వర్షం ద్వారా ఆకాశం నుండి నీళ్ళు కురుస్తాయి. భూమిపై పడిన ఆ నీరు భూమిలో ఇంకిపోతుంది. ఆ నీరు కాలువల రూపంలో, చెరువుల రూపంలో, నదుల రూపంలో భూమిపై నిలుస్తుంది. అల్లాహ్ (త) దీని ద్వారా రకరకాల వివిధ రుచుల పంటలు, ఫలాలు పండిస్తాడు. చూస్తూ చూస్తూ పంటలు, ఫలాలు ఎండిపోతాయి. పసుపు పచ్చగా మారిపోతాయి. ఇహలోకం కూడా ఇటువంటిదే. ఇహలోకం కూడా అతి త్వరగా నాశనం అయ్యేదే. (అహ్సనుల్ బయాన్)

22, 23 అల్లాహ్ (త) సన్మార్గ భాగ్యం ప్రసాదించినవాడే ఏకదైవారాధనను అనుసరిస్తాడు. వాడే అల్లాహ్ వెలుగులో ఉంటాడు. సన్మార్గ భాగ్యం ప్రసాదించబడని వారు హృదయ కాఠిన్యులై మార్గభ్రష్టత్వానికి గురవుతారు.

అహ్సనుల్ హదీస్ అంటే ఖుర్ఆన్. ఇందులో ఉపదేశాలు, హితబోధలు, హెచ్చరికలు, శుభవార్తలు, వృత్తాంతాలు, గాథలు, గుణపాఠాలు, ఉదాహరణలు, గత గ్రంథాల సూచనలు మొదలైనవి ఉన్నాయి. (అహ్సనుల్ బయాన్)

25, 26 అంటే వెనుకటి జాతులు ప్రవక్తలను, గ్రంథాలను తిరస్కరించారు. వారి అకృత్యాల ఫలితంగా వారిని నాశనం చేయడం జరిగింది. వారిని మా శిక్ష నుండి ఎవరూ రక్షించలేకపోయారు. ప్రాపంచిక జీవితంలో కూడా మేము మా శిక్షను రుచి చూపించాము. ఇంకా విశ్వాసులకు మనశ్శాంతిని ప్రసాదించాము. ఈ పాపాత్ములు

తమ్ముతాము సరిదిద్దుకోవాలి. ఎందుకంటే వీరు చివరి ప్రవక్తను, అంతిమ ప్రవక్తను తిరస్కరిస్తున్నారు. వీరిని కూడా మా దైవ శిక్షకు గురిచేయడం జరుగుతుంది. (తఫ్సీర్ ఇబ్నెకసీర్)

28 ఈ వాక్యం ఒక ఉదాహరణ వంటిది. ప్రజలు దీని గురించి ఆలోచించి, పరికించి గుణపాఠం నేర్చుకోవాలి. ఈ వాక్యం ఒక ఏకదైవారాధకునికి బహుదైవారాధకునికి మధ్య ఉన్న తేడాను విశదపరుస్తుంది. సేవకుడు ఒక్కడు, యజమానులు అనేకమంది ఉంటే, సేవకుడు ఎల్లప్పుడూ ఆందోళనకు గురవుతూ ఉంటాడు. దీనికి భిన్నంగా ఒకే ఒక్క యజమాని గల సేవకుడు తన యజమాని ఆదేశాల్నే పాలిస్తాడు. నిర్భయంగా సుఖసంతోషాలతో ఉంటాడు. (తైసీరుర్రహ్మాన్)

31 ఈ వాక్యంలో అల్లాహ్ (త) ప్రవక్తలకైనా, సామాన్య మానవులకైనా అంటే ప్రతి ఒక్కరికీ మరణం సంభవిస్తుందని తెలియపర్చబడింది. ఇందులో అవిశ్వాసులను ఖండించటం జరిగింది. మీరు మరణిస్తే, వీరు మాత్రం శాశ్వతంగా ఉండిపోతారా? అని ఆశ్చర్యం వ్యక్తం చేయబడింది. ముహమ్మద్ (స) చనిపోతే, మీరు కూడా మరణిస్తారని హెచ్చరించబడింది. చావుపట్ల సంతోషం వ్యక్తం చేయటం మంచిది కాదు. ఇందులో కొంతమంది ప్రవక్త (స) అనుచరుల అభిప్రాయాలను సరిదిద్దడం జరిగింది. ఎందుకంటే వీరు ప్రవక్త (స) మరణించరని భావించేవారు. (తైసీరుర్రహ్మాన్)

☆ ☆ ☆

Printed at : **A.S.PRINTERS,** Chatta Bazar, Hyd. Ph : 66808860